జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం


WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, విద్యార్థి వర్గ ఇంటర్న్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

కృష్ణ | ఆదివారం 8 ఫిబ్రవరి 2026 | సంపుటి : 01 | సంచిక : 17 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## వైవీ సుబ్బారెడ్డి ఒప్పుకున్నప్పుడు...

# జగన్‌కు ఏంటి బాధ?



- తిరుమల లడ్డూ నెయ్యిలో కల్తీ జరిగిందన్న శ్రీనివాసవర్మ
- కల్తీ జరిగిందని వైవీ, భూమన, చెవిరెడ్డి ఇప్పుకున్నారని వ్యాఖ్య
- స్వామివారికి హారతి ఇచ్చే నెయ్యిని కల్తీ చేశారని మండిపాటు

**అమరావతి**

తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారంపై కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్డీడీబీ నివేదిక ప్రకారం నిబంధనల ఉల్లంఘన జరిగిందని చెప్పారు. లడ్డూల తయారీకి ఉపయోగించిన నెయ్యిలో కల్తీ జరిగిందని అన్నారు. కానీ, ఈ వ్యవహారంలో వైసీపీ నేతల వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని విమర్శించారు. కల్తీ నెయ్యి విషయంలో - మిగతా3లో




## మలేసియా ప్రధాని అన్వర్, నేను ఎప్పటి నుంచో స్నేహితులం

- ప్రధాని నరేంద్ర మోదీ
- ఆయన ప్రధాని కాకముందు నుంచే తనకు పరిచయం ఉందన్న మోదీ
- భారత సంతతి కమ్యూనిటీ ఉన్న రెండో అతిపెద్ద దేశం మలేసియా అన్న మోదీ
- తమిళ సంతతికి చెందిన వారు మలేసియాలో దశాబ్దాలుగా ఉంటున్నారన్న మోదీ

## అమరావతి క్వాంటమ్ వ్యాలీ దేశానికి

# గేమ్ ఛేంజర్



- డిసెంబర్ నాటికి తొలి క్వాంటం కంప్యూటర్
- డిసెంబరు నాటికి అమరావతి కేంద్రంగా తొలి క్వాంటం కంప్యూటర్ రానుందన్న చంద్రబాబు
- వచ్చే రెండేళ్లలో క్వాంటం కంప్యూటర్లు ఇక్కణ్నుంచే ప్రపంచానికి సరఫరా అవుతాయన్న సీఎం
- " రాష్ట్ర భవిష్యత్తు అంతా విద్యార్థులపైనే ఉంది
- అందుకే నా ఆశలన్నీ విద్యార్థులపైనే
- చరిత్ర రాయాలన్నా, దాన్ని తిరగరాయాలన్నా యువతకే సాధ్యం

**అమరావతి**

క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ దేశానికి గేమ్ ఛేంజర్ కానుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రపంచానికి సరికొత్త ఆవిష్కరణలు అందించే అవకాశాలు ఇక్కడే ఉన్నాయన్నారు. వచ్చే 40 ఏళ్ల అవసరాలు దృష్టిలో పెట్టుకుని ఇవన్నీ చేపట్టామని తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడారు, చరిత్ర సృష్టించాలన్నా దాన్ని తిరగరాయాలన్నా యువతకే సాధ్యమన్నారు. క్వాంటం వేగంతో రాష్ట్ర యువత సాంకేతిక రంగంలో దూసుకెళు్తున్నారన్నారు. అమరావతిలో శంకుస్థాపన చేసిన క్వాంటం కంప్యూటింగ్ దేశానికి గేమ్ ఛేంజర్ కానుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నెల 16న బిల్ గేట్స్ అమరావతికి రానున్నారని వెల్లడించారు. ప్రపంచానికి నూతన ఆవిష్కరణలు అందించే అన్ని అవకాశాలు మనవద్ద ఉన్నాయని ఉద్ఘాటించారు. క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీలు రాష్ట్రానికి గేమ్ ఛేంజర్లు - మిగతా3లో

## 'రైతే ఎప్పటికీ రారాజు'..

- అమెరికా ఒప్పందంలో స్పష్టం!
- మధ్యంతర వాణిజ్య ఒప్పందం మన దేశీయ వ్యవసాయ రంగానికి ఒక గొప్ప ఊరటను అందించింది
- ఈ ఒప్పందంలో అమెరికా.. భారతీయ ఉత్పత్తులపై విధిస్తున్న దిగుమతి సుంకాలను గతంలో ఉన్న 50 శాతం నుండి ఏకంగా 18 శాతానికి తగ్గించింది



## భారత వ్యాక్సిన్లు రాకపోవడం మా ఆర్థిక వ్యవస్థకు భారంగా మారింది

- భారత్ నుంచి అందుబాటు ధరలో లభించే వ్యాక్సిన్ల సరఫరా నిలిచిపోయిందని వెల్లడి
- వ్యాక్సిన్ల దిగుమతి కోసం వందల మిలియన్ డాలర్లు ఖర్చవుతున్నాయన్న మంత్రి
- కరోనా సమయంలో భారత్ నుంచి కొవిడ్ వ్యాక్సిన్లు వచ్చినట్లు వెల్లడి



## 'చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించాల్సిన రోజు ఇది

- రైతులకు నష్టం లేదు'- ట్రేడ్ డీల్‌పై గోయల్
- అమెరికా, భారత్ ట్రేడ్ డీల్‌పై పీయూశ్ గోయల్ కీలక వ్యాఖ్యలు
- ఇరు దేశాల బంధాల మధ్య ఇది సువర్ణాధ్యాయమన్న కేంద్రమంత్రి



## సోషల్ మీడియాలో విద్యార్థుల గోడు...

# కదిలిపోయిన పవన్ కల్యాణ్

- బురద రోడ్డుపై విద్యార్థుల ఆవేదన.. సోషల్ మీడియాలో వీడియో
- వీడియో చూసి చలించిపోయిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- గజ్జలవారిపల్లికి రూ.86 లక్షలతో తక్షణమే రోడ్డు మంజూరు
- కూటమి ప్రభుత్వంలో ఉదయగిరిలో రూ.55 కోట్ల రోడ్ల పనులు



**అమరావతి**

"పవన్ సర్.. రోజూ బురదలో నడుస్తూ స్కూలుకు వెళ్లలేకపోతున్నాం. దయచేసి మా ఊరికి రోడ్డు వేయండి" అంటూ విద్యార్థులు చేసిన విన్నపం ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కదిలించింది. సామాజిక మాధ్యమాల్లోని ఒక వీడియోలో విద్యార్థులు పడుతున్న వేదనను చూసి చలించిపోయిన ఆయన, తక్షణమే స్పందించి గంటల వ్యవధిలోనే రోడ్డు నిర్మాణానికి ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, కొండాపురం మండల పరిధిలోని గజ్జలవారిపల్లి గ్రామ విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు సరైన రోడ్డు లేక - మిగతా3లో



## రష్యా, ఉక్రెయిన్ యుద్ధంపై అమెరికా గడువు

- గడువులోగా లక్ష్యం నెరవేరకపోతే ట్రంప్ యంత్రాంగం ఇరుపక్షాలపై ఒత్తిడి తీసుకువస్తుందని వెల్లడి
- యుద్ధానికి తెరదించేందుకు అన్ని విధాలా సహకరిస్తామని అమెరికా హామీ ఇచ్చిందని వెల్లడి
- యుద్ధం ముగింపునకు కచ్చితమైన షెడ్యూల్ కావాలని అమెరికా అడిగిందన్న జెలెన్స్కీ

# రక్తమోడుతున్న రోడ్డు ప్రమాదాలు

- దేశంలోనే అత్యంత సంక్లిష్టమైన జిల్లాలు గుర్తింపు
- కేంద్ర అధ్యయనంలో వెల్లడి
- దేశవ్యాప్తంగా అత్యధిక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న హైవేలు, ఎక్స్‌ప్రెస్‌వేలు
- 2030 నాటికి ప్రమాదాలు తగ్గించాలని సూచించిన కేంద్రం
- జీరో ఫెటాలిటీ కారిడార్లుగా మార్చేందుకు ప్రత్యేక కార్యక్రమాలు
- రాష్ట్రంలోని ఉమ్మడి ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాలు



**అమరావతి**

ఆ జిల్లాల్లో రహదారులు నిత్యం రక్తమోడుతూనే ఉన్నాయి. ఓ వైపు అక్కడ పెద్ద పెద్ద రహదారులు, మరోవైపు ప్రాణాలు తోడేసే పెనుగండాలు కూడా ఉన్నాయి. ఎంతగానంటే దేశంలో అత్యంత ఎక్కువ సంఖ్యలో ప్రమాదాలు జరుగుతున్న జిల్లాల్లో ఇవి కూడా చేరాలంటే ప్రమాదాలు ఏ స్థాయిలో జరుగుతున్నాయో మీ ఊహకే వదిలేస్తున్నాను. ఈ ప్రమాదాలను గురించి అధ్యయనం ఏం చెబుతుందో ఈ కథనంలో తెలుసుకుందాం రండి. కేంద్ర రోడ్డు రవాణా, హైవేల మంత్రిత్వశాఖ (మోర్త్) సేవ్ లైఫ్ ఫౌండేషన్ సహకారంతో రోడ్డు ప్రమాదాలపై అధ్యయనం చేయగా ఈ విషయాలు వెలువడ్డాయి. ఈ నివేదికల ప్రకారం దేశంలోనే అత్యంత సంక్లిష్టమైన 100 జిల్లాలను గుర్తించింది. వాటిలో రాష్ట్రంలోని ఉమ్మడి ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాలు ఉన్నాయి. - మిగతా3లో

## రాజకీయ దురుద్దేశంతో చేసిన ఆరోపణ

- 1980లోనే ఓటరు జాబితాలోకి నా పేరు చేరలేదు
- పౌరసత్వంపై కోర్టుల విచారణ రాజ్యాంగ విరుద్ధం
- అది ఎన్నికల సంఘం పరిధిలోని అంశం
- 1980లోనే సోనియాకు ఓటు హక్కు వచ్చిందనే ఆరోపణ అబద్ధం
- ఢిల్లీ సెషన్స్ కోర్టులో సోనియా తరఫు న్యాయవాదులు



# రక్తమోడుతున్న రోడ్డు ప్రమాదాలు

-మొదటిపేజీ తరువాయి

ఈ జిల్లాలను 2023, 2024లో జరిగిన ప్రమాదాలు, మరణాల ఆధారంగా ఎంపిక చేశారు. మొత్తంగా ఈ రెండు ఏళ్లలో ప్రమాదాలు, అందులోని మరణాలను విశ్లేషించగా అత్యధిక మృతులు ఉన్న జిల్లాలకు ర్యాంకింగ్స్ కూడా ఇచ్చారు. ఇందులో అత్యధికంగా ఉత్తరప్రదేశ్‌లోని 20, తమిళనాడులోని 19 జిల్లాలు ఉండగా, ఏపీలో 6 ఉన్నాయి.

**మరణాల శాతం తగ్గించేలా:**

ఈ 6 జిల్లాల్లో 2030 నాటికి రోడ్డు ప్రమాద మరణాలు జరగకుండా వివిధ కార్యక్రమాలు చేపట్టేలా కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. మహారాష్ట్రలో జీరో ఫెటాలిటీ కారిడార్ పేరిట ముంబై-పుణే ఎక్స్‌ప్రెస్‌వేలో కార్యక్రమం అమలు చేశారు. తద్వారా సత్ఫలితాలు సాధించింది. ప్రమాదాలు గణనీయంగా తగ్గాయి. ఈ విధానాన్ని దిల్లీ, ఉత్తరప్రదేశ్‌లో సైతం ఒక్కో రహదారిలో అమలు చేశారు. అక్కడా ప్రమాదాలు, మరణాల సంఖ్య తగ్గింది. దీంతో దేశవ్యాప్తంగా అమలు చేయాలని నిర్ణయించారు.

**ఏం జాగ్రత్తలు తీసుకుంటారు అంటే?**

తొలుత నిర్ణయించిన జిల్లాల్లో ప్రమాదాలు ఎక్కువగా జరిగిన రోడ్లు, వాటిలోని కీలక ప్రాంతాలు పరిశీలించాలి. తర్వాత అధ్యయనం చేయాలి. ఏయే నెలల్లో, ఏయే సమయాల్లో ప్రమాదాలు ఎక్కువగా జరిగాయి అనేది చూడాలి. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన తీరు గమనించాలి. వాటి వల్ల ప్రమాదాలు జరిగిన తీరు పరిశీలించాలి. క్షతగాత్రులను ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు ఎంత సమయం పట్టింది? సకాలంలో అంబులెన్స్‌లు వచ్చాయా? లేదా? వంటివి అన్నీ చూడాలి.

పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలి. అతివేగంగా వాహనాలు నడిపే వారు, హెల్మెట్ ధరించని వారు, సీట్ బెల్ట్ పెట్టుకోని వారిపై కేసులు నమోదు చేయాలి. జరిమానాలు విధించాలి. మద్యం తాగి వాహనాలు నడిపే వారిని కట్టడి



చేసేందుకు నిరంతరం తనిఖీలు కొనసాగించాలి. లారీల సామర్థ్యానికి మించి అధిక బరువులతో రహదారులపై వెళ్లకుండా నియంత్రించాలి. సరకు రవాణా చేసే లారీలు, ప్రజా రవాణా చేసే బస్సులు, ఆటోలు తదితరాలు అన్నీ క్రమం తప్పకుండా ఫిట్‌నెస్ పరీక్షలు చేయించాలి. వాటికి సంబంధించిన ధ్రువపత్రం పొందాయా? లేదా? చూడాలి.

**నగదు రహిత చికిత్స అందించేలా:**

ఆ 6 జిల్లాలోని ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్, నేషనల్ హైవేలు, మున్సిపల్ ఇంజినీర్లు రహదారి భద్రత ఆడిట్ నిర్వహించాలి. యుద్ధప్రాతిపదికన బ్లాక్‌స్పాట్లను సరిచేయాలి. ప్రమాదకర ప్రాంతాల్లో సూచికలు ఏర్పాటు చేయాలి. తప్పనిసరిగా క్రాష్ బ్యారియర్లు ఏర్పాటు చేయాలి. రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స అందించేలా ఏర్పాట్లు చేయాలి. హైవేలు, రాష్ట్ర రహదారుల వెంబడి ట్రామాకేర్ సెంటర్లు, అంబులెన్సులు తప్పనిసరిగా ఉంచాలి. రాష్ట్రం నుంచి ఎంపిక చేయనున్న కారిడార్: దేశ వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు అత్యధికంగా జరుగుతున్నాయి. హైవేలు, ఎక్స్‌ప్రెస్‌వేల్లో 12 కారిడార్లను ఎంపిక చేశారు. వాటిని జీరో ఫటాలిటీ కారిడార్లుగా మార్చేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా గత కొన్ని ఏళు ్లగా ఎక్కువ ప్రమాదాలు జరిగి, వాటిలో అధిక సంఖ్యలో మరణాలు చోటు చేసుకున్న కారిడార్లను ఎంచుకున్నారు. ఇందుకుగానూ ఏపీ నుంచి ఓ కారిడార్‌ను ఎంపిక చేయనున్నారు.

# విశాఖపట్నం టు రాయ్‌పూర్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే

**విశాఖపట్టణం :** ఏపీ మీదుగా విశాఖపట్నం నుంచి రాయ్‌పూర్‌కు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం జరుగుతోంది. ఈ మేరకు విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో పులు వేగవంతం చేశారు. చిన్నయ్యపాలెం దగ్గర ఇంటర్ ఛేంజ్, సూరెడ్డి పాలెం దగ్గర డబుల్ ట్రపెంట్ కూడా నిర్మాణం చేస్తున్నారు. ఈ పనుల్ని వేగవంతం చేసి వచ్చే ఏడాది నాటికి పనులు పూర్తి చేయాలని భావిస్తున్నారు. ఈ హైవే అందుబాటులోకి వస్తే రాయ్‌పూర్ 6 గంటల్లో వెళ్లొచ్చంటున్నారు.ఆంధ్రప్రదేశ్ మీదుగా నిర్మిస్తున్న మరో గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే పనులపై కీలక అప్డేట్ వచ్చింది. విశాఖపట్నాన్ని రాయపూర్‌తో కనెక్ట్ చేసే ఈ ఆరు లైన్ల ఈ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే పనులు సబ్బవరం- షీలానగర్ మధ్య వేగవంతం అయ్యాయి. ఈ హైవే పనుల్లో భాగంగా చిన్నయ్యపాలెం దగ్గర ఇంటరఛేంజ్ నిర్మాణం జరుగుతోంది. అలాగే సూరెడ్డిపాలెం సమీపంలో డబుల్ ట్రంపెట్ కూడా నిర్మాణం చేస్తున్నారు. అక్కడ భూమిని చదును చేసి ల్యాండ్ ఫిల్లింగ్, డ్రైనేజీల నిర్మాణానికి కాలువల్ని తవ్వుతున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా పెద్ద, పెద్ద మెషిన్ల సాయంతో కార్మికులు పనుల్ని చేపట్టారు.సబ్బవరం-షీలానగర్ మధ్య చేపట్టిన హైవే పనుల్లో భాగంగా.. అమృతపురం శివారు సూరెడ్డిపాలెం నుంచి షీలానగర్ మొత్తం 12.66 కిలోమీటర్ల మేర నిర్మాణం జరుగుతోంది. అయితే 8 కిలోమీటర్లు ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తున్నారు. ఈ ఎలివేటెడ్ కారిడార్‌తో షీలానగర్ దగ్గర ఎన్‌హెచ్-16, విశాఖపట్నం పోర్టు రోడ్డుకు కనెక్ట్ చేస్తారు. గతంలోనే ఈ రోడ్డుకు నిధులు మంజూరైనా భూసేకరణ ఆలస్యం కావడంతో పనుల్లో కూడా జాప్యం జరిగింది. ఇప్పుడు అన్ని సమస్యలు పరిష్కారం కావడంతో పనులు మరింత ఊపందుకున్నాయి. విశాఖపట్నం-రాయ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ హైవేను నాలుగు ప్యాకేజీలుగా పనులు చేపట్టారు. విజయనగరం జిల్లా కంటకాపల్లి నుంచి అనకాపల్లి జిల్లా సబ్బవరం వరకు నాలుగో ప్యాకేజీ కింద పనులు పూర్తి చేశారు. ఈ హైవే చిన్నయ్యపాలెం దగ్గర అనకాపల్లి-ఆనందపురం హైవేలో కలిసేలా ప్లాన్ చేశారు.రాయ్‌పూర్ వైపు నుంచి వచ్చే వాహనాలు కిలోమీటరు దూరంలో ఉండే సూరెడ్డిపాలెం వరకు అనకాపల్లి-ఆనందపురం హైవేలోనే ప్రయాణించాల్సి ఉంటుంది. అక్కడ డబుల్ ట్రంపెట్ నిర్మాణం జరుగుతోంది.. షీలానగర్ వైపు నుంచి వచ్చే వాహనాలు అనకాపల్లి, ఆనందపురం, రాయపూర్ వైపు వెళ్లేలా ఈ డబుల్ ట్రంపెట్ నిర్మాణం చేపట్టారు. 2027 చివరికి సబ్బవరం-షీలానగర్ మధ్య ఈ హైవే అందుబాటులోకి వస్తుందని భావిస్తున్నారు. ఈ హైవే అందుబాటులోకి వస్తే విశాఖలోని నేషనల్ హైవేపై భారీ వాహనాల రద్దీ తగ్గుతుందని అంచనా వేస్తున్నారు.




అంతేకాదు ఈ హైవే మొత్తం అందుబాటులోకి వస్తే విశాఖ పట్నం నుంచి రాయ్‌పూర్ 6 గంటల్లో వెళ్లొచ్చంటున్నారు.

**ఫ్రీ సిగ్నల్ జర్నీ**

విశాఖపట్నంలో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టే దిశగా మరో ముందడుగు పడింది. నగరంలో కీలకమైన ఎన్‌ఏడీ కూడలి దగ్గర కాకానినగర్ దగ్గర ఆర్వోబీ ప్రారంభానికి సిద్ధమైంది. ఎయిర్‌పోర్టుకు వెళ్లేందుకు ఇబ్బందులు తొలగిపోతాయని చెబుతున్నారు. ఈ పనునలు ముగింపు దశలో ఉండగా.. ఈ ఆర్వోబీని ఈ నెలలోనే ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కాకానినగర్ కూడలికి సమీపంలో అండర్ గ్రౌండ్ బ్రిడ్జి కూడా నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రం సాయంతో హైవేలు, రైల్వే ప్రాజెక్టుల్ని వేగవంతం చేసింది. విశాఖపట్నంలో కీలకమైన ఆర్వోబీ (రైల్ ఓవర్ బ్రిడ్జి) అందుబాటులోకి రాబోతోంది. నగరంలో కీలకమైన ఎన్‌ఏడీ కూడలికి వెళ్లేందుకు.. అక్కడి నుంచి ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లేందుకు ఈజీగా ఉంటుంది. ఎన్‌ఏడీ ఫ్లై ఓవర్ నుంచి కాకానినగర్ కూడలికి వెళ్లేందుకు ఈ ఆర్వోబీ పనులు ముగింపు దశకు వచ్చాయి.. త్వరలో అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు. నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు కూడా తొలగిపోతాయంటున్నారు.వాస్తవానికి ఎన్‌ఏడీ ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టిన సమయంలోనే ఆ ఆర్వోబీ కూడా రెండేళ్ల క్రితమే పూర్తి చేయాల్సింది. అయితే కోల్‌కతా-చెన్నై మెయిన్ లైన్‌లో నిర్మాణం చేయాల్సి ఉండటంతో అనుమతుల రాకపోవడంతో ఆలస్యం అయ్యింది. ఈ ఆర్వోబీని 18 మీటర్ల ఎత్తులో 210 మీటర్ల పొడవుతో రైలు పట్టాలపై నిర్మాణం చేశారు. ఆ ఆర్వోబీకి రెండు పక్కల అప్రోచ్ రోడ్లు కూడా ఉన్నాయి. ఎన్‌ఏడీ కూడలి నుంచి 200 మీటర్లు.. అటు ఎయిర్‌పోర్టు నుంచి రోడ్డులో 300 మీటర్ల పొడవుతో లింక్ చేస్తున్నారు. ఈ పనులు చివరి దశలో ఉన్నాయి.. ప్రస్తుతం ఎన్‌ఏడీ వైపు నుంచి మట్టి తవ్వి రోడ్డు నిర్మాణం, రెయిలింగ్ పనులు నిర్వహిస్తున్నారు. ఎయిర్‌పోర్ట్ వైపు తారు రోడ్డు పనుల చేస్తున్నారు. ఇక్కడ మొత్తం ఆరు రోడ్లు అందుబాటులోకి వస్తాయి. ఎన్‌ఏడీ ఫ్లై ఓవర్ కింద, పై నుంచి రాకపోకలకు అవకాశం ఉంటుంది.ఈ నెల 15 నుంచి ఆర్వోబీ అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నారు. దీని కోసం 24 గంటలూ పనులు కొనసాగుతున్నాయి.. అయితే కాకాని నగర్ కూడలి దగ్గర విప్ గణబాబు సూచనలతో అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మిస్తున్నారు. కాకానినగర్ కూడలికి 100 మీటర్ల ముందు ఏర్పాటు చేస్తున్నారు. ఈ పనులు కూడా త్వరలోనే మొదలవుతాయని అధికారులు చెబుతున్నారు. ఈ బ్రిడ్జి కూడా పూర్తి చేస్తే సిగ్నల్ లేకుండానే రాకపోకలు సులభంగా ఉంటాయి అంటున్నారు. మొత్తం మీద నగరంలో ట్రాఫిక్ ఫ్రీ జర్నీకి ఈ ఆర్వోబీ కీలకంగా మారనునంది.

## శ్రీనివాసుడితో గేమ్స్..

**తిరుమల :** తిరుమల లడ్డూ తయారీలో కల్తీ జరిగిందా? అన్నది పక్కన పెడితే భక్తుల మనోభావాలతో మాత్రం రాజకీయ నేతలు ఆటాడుకుంటున్నాయి. ఏడు కొండల వాడితో గేమ్స్ ఇప్పటి నుంచి కాదు దాదాపు ఏడాదిన్నర క్రితమే ప్రారంభమయింది. పాలకులయినా.. ప్రతిపక్షమయినా భక్తుల మనోభావాల పట్ల జాగ్రత్తగా ఉండాల్సి ఉంటుంది. రాజకీయ ప్రయోజనాలు నేడు వస్తాయి. లేకుంటే రావు. అంతే తప్ప కొన్ని వందల దశాబ్దాల నాటి చరిత్ర ఉన్న తిరుమల లడ్డూ ప్రసాదం



విషయంలో మాత్రం పాలక, ప్రతిపక్షాలు భక్తులను పట్టించుకోకుండా రాజకీయ పరమావధిగానే ప్రయాణం చేస్తున్నాయి. ఒక రకంగా ఏడుకొండల వాడిని ఓట్లు తెచ్చి పెట్టే ఒక సాధనంగా భావిస్తున్నాయనుకోవచ్చు.నిజానికి సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పింది. తిరుమల లడ్డూ కల్తీ విషయంలో ఎలాంటి వివాదాలు చేయవద్దని, ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అయినా సరే ఒకిరిని మించి మరొకరు ఈ లడ్డూ ప్రసాదం విషయంలో తప్పటడుగులు వేస్తున్నారు. ఈ వివాదాన్ని సిట్ ఛార్జిషీట్ తర్వాత వదిలేస్తే సరిపోయేది. కానీ దానిని పట్టుకుని లాగినంత మాత్రాన దక్కే ప్రయోజనం మాత్రం ఎవరికీ ఉండకపోవచ్చు. తిరుమల లడ్డూ తయారీ 350 ఏళ్లకు పైగానే సాగుతుంది. ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ లడ్డూ తయారీలో మాత్రం కల్తీ చేయడానికి సాహసించవు. కావాలంటే వేరే మార్గంలో డబ్బులు దండుకునే మార్గం చూసి ఉండవచ్చు కానీ, భక్తులకు అందించే ప్రసాదంలో మాత్రం అటువంటి నీచ చర్యలకు ఎవరూ పాల్పడరు. చివరకు సరఫరా చేసే కంపెనీలు సయితం లాభాపేక్షతో పాటు ఆధ్యాత్మికతతో ఉంటాయన్నది వాస్తవం.?సుప్రీంకోర్టు స్వయంగా జోక్యం చేసుకుని, సీబీఐ పర్యవేక్షణలో సిట్ విచారణ జరుపుతుంటే, దానికి సమాంతరంగా రాష్ట్ర ప్రభుత్వం మరో విచారణ కమిటీని వేయడం అంటే దీనిని లాగేందుకే పాలక పక్షం సిద్ధమయింది. ?కల్తీ జరిగింది అనేది వాస్తవమే అని సిట్ చార్జిషీట్ లో పేర్కొంది. అది సింథటిక్ నెయ్యి అని, అందులో చుక్క పాలు గానీ మీగడ గానీ లేవని తేలింది. అదొక ఘోరమైన నేరం అనడంలో సందేహం లేదు. అయితే ఆ నేరస్తులను శిక్షించడానికి సిట్ నివేదిక సరిపోతుంది. మళ్లీ కమిటీ వేసి సుదీర్ఘంగా సాగదీయడమే పనిగా పాలకపక్షం పెట్టుకున్నట్లు కనిపిస్తుంది. తిరుమలలో భక్తుల రద్దీ తగ్గలేదు. అంటే ప్రజలు నమ్మడం లేదనే అనుకోవాల్సిందని గుర్తుంచుకోవాలి. సిట్ నివేదిక ప్రకారం బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని, అంతే తప్ప ఇక సాగదీయడం శ్రేయస్కరం కాదన్నది గుర్తుంచుకోవాలి.

## సోషల్ మీడియాలో విద్యార్థుల గోడు...
## కదిలిపోయిన పవన్ కల్యాణ్

-మొదటిపేజీ తరువాయి

తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడితే ఆ దారి బురదమయంగా మారి నరకాన్ని తలపిస్తోంది. తమ గోడును ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలనే ఉద్దేశంతో, వారు తమ కష్టాలను వివరిస్తూ ఒక వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. శుక్రవారం ఈ వీడియో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టికి వచ్చింది. విద్యార్థుల ఆవేదనను చూసిన ఆయన వెంటనే నెల్లూరు జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. రోడ్డు నిర్మాణానికి అవసరమైన అంచనాలను వెంటనే రూపొందించి, పనులు ప్రారంభించాలని ఆదేశించారు. పవన్ కల్యాణ్ ఆదేశాలతో అధికారులు వెంటనే స్పందించి 1.6 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ. 86 లక్షలతో అంచనాలు సిద్ధం చేసి, పరిపాలనా అనుమతులు మంజూరు చేశారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే గజ్జలవారిపల్లి విద్యార్థులకే కాకుండా, పొలాలకు వెళ్లే రైతులకు కూడా ఏళ్లనాటి కష్టాలు తీరనున్నాయి. ఇదిలా ఉండగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉదయగిరి నియోజకవర్గంలో ఇప్పటికే 'పల్లెపండగ 1.0, 2.0', సాస్కీ నిధులతో కలిపి సుమారు రూ. 55 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ ప్రాజెక్టుల కింద మొత్తం 641 రోడ్ల నిర్మాణం జరుగుతోంది. వీటికి అదనంగా, తాజాగా విద్యార్థుల అభ్యర్థన మేరకు గజ్జలవారిపల్లి రోడ్డును ప్రత్యేకంగా మంజూరు చేయడం గమనార్హం.

## వైవీ సుబ్బారెడ్డి ఒప్పుకున్నప్పుడు...
## జగన్‌కు ఏంటి బాధ?

-మొదటిపేజీ తరువాయి

పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని ఆరోపించారు. వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ముగ్గురూ కల్తీ జరిగిందని ఒప్పుకున్నారని శ్రీనివాసవర్మ అన్నారు. కల్తీ జరిగిందని వైవీ సుబ్బారెడ్డి ఒప్పుకున్నప్పుడు... జగన్ కు ఏంటి బాధ అని ప్రశ్నించారు. బోలేబాబాకు పాల ఉత్పత్తి, డెయిరీ లేకపోయినా నెయ్యి తయారు చేశారని వివరించారు. టెండర్ల నిబంధనల్లో పెద్ద ఎత్తున మార్పులు చేశారని... అవినీతి కోసం అలా చేశారని అన్నారు. ఆ నెయ్యితోనే స్వామివారికి హారతి ఇస్తామని... అలాంటి నెయ్యిని కల్తీ చేశారని మండిపడ్డారు. అర్హత లేని వారికి నెయ్యి కాంట్రాక్టు ఎలా ఇస్తారని ప్రశ్నించారుశ.

## అమరావతి క్వాంటమ్ వ్యాలీ దేశానికి గేమ్ ఛేంజర్

-మొదటిపేజీ తరువాయి

కానున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. రైతుల భూ త్యాగంతో నిర్మితమవుతున్న రాజధాని అమరావతి ప్రపంచానికి ఓ నమూనా అన్నారు. ప్రజలు మరో 30-4టఏళ్లు అదనంగా బతికేలా గ్రీన్ ఫీల్డ్ రాజధానిగా అమరావతి రూపుదిద్దుకుశీటోశీదని వెల్లడించారు. సాంకేతికత గొప్పతనాన్ని అందిపుచ్చుకునే ప్రధాని మనకు ఉండటం అదృష్టమని తెలిపారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి అమరావతి కేంద్రంగా తొలి క్వాంటం కంప్యూటర్ అందుబాటులోకి రానుందని స్పష్టం చేశారు. వచ్చే రెండేళ్లలో క్వాంటం కంప్యూటర్‌లు అమరావతి కేంద్రంగా తయారయి ప్రపంచానికి పంపిణీ అవుతాయన్నారు.

**ప్రజలు మరో 30 ఏళ్లు అదనంగా బతికేలా**

"2030లోగా 2.5 లక్షలమంది క్వాంటం నిపుణులు కావాలి. దేశంలోని వంద మంది ఐటీ నిపుణుల్లో 35 శాతం మంది తెలుగువాళ్లే. క్వాంటం కంప్యూటింగ్, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీలు ఏపీకి గేమ్ ఛేంజర్లు. ప్రజలు మరో 30 ఏళ్లు అదనంగా బతికేలా గ్రీన్‌ఫీల్డ్ రాజధాని. సాంకేతికత గొప్పతనం తెలిసిన ప్రధాని ఉండటం మన అదృష్టం. డిసెంబరు నాటికి అమరావతి కేంద్రంగా తొలి క్వాంటం కంప్యూటర్ రానుంది. వచ్చే రెండేళ్లలో క్వాంటం కంప్యూటర్లు ఇక్కణ్నుంచే ప్రపంచానికి సరఫరా అవుతాయి. స్పేస్, డ్రోన్, ఎయిరోస్పేస్, మెట్‌డెక్, సెమీకండక్టర్, రోబోటిక్స్ సిటీలు వస్తున్నాయి. క్వాంటం వ్యాలీకి శంకుస్థాపన చేసిన ఈరోజు చరిత్రలో నిలిచిపోతుంది. మన యువత సాంకేతిక రంగంలో క్వాంటం వేగంతో దూసుకెళ్తోంది. ఈ క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ దేశానికి గేమ్ ఛేంజర్ కానుంది. ప్రపంచానికి సరికొత్త ఆవిష్కరణలు అందించే అవకాశాలు ఇక్కడే ఉన్నాయి. దేశానికి సరైన సమయంలో సరైన వ్యక్తి ప్రధానిగా ఉన్నారు. క్వాంటం మిషన్ కార్యకలాపాలు ఏపీ నుంచే ప్రారంభం కావాలని కోరా. టీసీఎస్, ఐబీఎం, ఎల్ అండ్ టీ ప్రతినిధులతో మాట్లాడా. ఒకట్రెండు నెలల్లోనే ఒప్పందాలు పూర్తి కావాలని కంపెనీలను కోరా. ఈ ఏడాది చివరినాటికి మొదటి క్వాంటం కంప్యూటర్ రావాలని చెప్పా. ఏప్రిల్ 14న ఇక్కడ మరో రెండు క్వాంటం సెంటర్లు ఏర్పాటు చేస్తాం" అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. " రాష్ట్ర భవిష్యత్తు అంతా విద్యార్థులపైనే ఉంది. అందుకే నా ఆశలన్నీ విద్యార్థులపైనే. చరిత్ర రాయాలన్నా, దాన్ని తిరగరాయాలన్నా యువతకే సాధ్యం. పని పట్ల నిబద్ధతకు పెట్టింది పేరు ప్రొఫెసర్ కామకోటి. క్వాంటం ప్రాజెక్టుకు ఇప్పుడే శంకుస్థాపన చేసుకున్నాం. హైటెక్ సిటీ హైదరాబాద్‌కు గేమ్ ఛేంజర్‌గా మారింది. అమరావతిలో క్వాంటం వ్యాలీకి జితేంద్రసింగ్ శంకుస్థాపన చేశారు. అమరావతి కూడా జితేంద్రసింగ్‌ను ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది. భవిష్యత్తులో ఇక్కడినుంచే ఉత్పత్తి, సరఫరా చేస్తాం. ఐటీ శాఖను మంత్రి లోకేశఅ సమర్థంగా నిర్వహిస్తున్నారు."

**ఏఐని అందిపుచ్చుకుని అద్భుతాలు**

కుప్పంలో ఏడో తరగతి విద్యార్థి ఏఐని అందిపుచ్చుకుని అద్భుతాలు సృష్టించారని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలోని 50లక్షల మంది యువత ఏఐ నేర్చుకుని అద్భుతాలు సృష్టించాలన్నారు. డ్రోన్ సిటీ, ఏరో స్పేస్, మెడ్ టెక్, స్పేస్ సిటీలు లాంటివి రాష్ట్రంలో అందుబాటులో తెస్తున్నామని వెల్లడించారు. అవకాశాలను అందిపుచ్చుకునేలా రాష్ట్రంలో అన్ని మౌలిక సదుపాయాలు ఉన్నాయని స్పష్టం చేశారు. భారతదేశపు క్వాంటం భవిష్యత్తు కేంద్రంగా అమరావతి నిలవనుండటం చారిత్రాత్మకమని సీఎం చంద్రబాబు అన్నారు.

## జగన్ మారినట్టేనా
## సామాన్యులకు దొరకని అపాయింట్ మెంట్

**గుంటూరు :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారిని గుర్తించాలి. తాడేపల్లి కేంద్ర కార్యాలయానికి వచ్చి కలసి ఫొటోలు దిగి స్టేటస్ గా పెట్టుకున్న వారికే పదవులు ఇవ్వకుండా గ్రామాల్లో ఎవరు నిజంగా కష్టపడుతున్నారు? ఎవరికి జనంలో బలం ఉందన్నది చూడాలి. అది తెలుసుకోవాలంటే కేవలం కోటరీమీదనో.. స్థానిక నాయకుల మీదనో ఆధారపడితే మళ్లీ చరిత్ర పునరావృతమవుతుంది. ఎందుకంటే నాడు జరిగిన తప్పులే మళ్లీ జరగకుండా ఉండాలంటే పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం పెరగాలని కోరుకుంటున్నారు. సుదూర ప్రాంతాల నుంచి జగన్ ను తాడేపల్లి కార్యాలయానికి కలవడానికి వచ్చిన వాళ్లకు ఇప్పటికీ జగన్ అపాయింట్ మెంట్ దొరకడం లేదు.జగన్ బయటకు వెళితే కార్యకర్తలు బాగానే వస్తున్నారు. వారు వస్తున్నది కూడా యాభై శాతం జగన్ మీద అభిమానం అయితే..మిగిలిన యాభై శాతం స్థానిక నాయకుల మీదన్న విషయం గుర్తుంచుకోవాలంటున్నారు. వైసీపీలో లో ఎప్పుడు నిజంగా కష్టపడే వాడికి ఫలితం దక్కేది ఎప్పుడంటూ సోషల్ మీడియా వేదికగా కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి నియోజకవర్గంలోనూ రెండు మూడు వర్గాలున్నాయి. మాజీ ఎంపీ వర్గం, మాజీ ఎమ్మెల్యే వర్గం, జగన్ కి వ్యక్తిగత పరిచయం అని చెప్పుకునే మరొక వర్గం ఇలా మూడు గ్రూపులుగా అన్ని గ్రామాల్లో విడిపోయి తమ వర్గాల వారికి పదవులు ఇప్పించుకోవడానికి తీవ్రంగానే ప్రయత్నిస్తున్నారుపార్టీ పదవుల నుంచి అన్నీ వారు చెప్పిన వారికే నాయకత్వం కూడా ఇస్తుండటంతో అసలైన, సిసలైన కార్యకర్త మాత్రం డీలా పడిపోయాడు. నియోజకవర్గ పదవులు వేసే క్రమంలో మూడు వర్గాల మధ్య విభేదాలు నెలకొన్నాయి. దీంతో మూడు గ్రూపులుగా విడిపోయి నియోజకవర్గాల్లో వైసీపీ కార్యకర్తలు క్రాస్ రోడ్స్ లో ఉన్నారు. జగన్ వచ్చినప్పుడు అందరూ కలసి కట్టుగా కనిపిస్తున్నా ఆ తర్వాత మాత్రం ఎవరికి వారే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఎవరికి ఏ పదవి ఇవ్వాలని అనుకున్న దానికి ఇద్దరు ముగ్గురు పోటీ పడుతున్నారు. కార్యకర్తల అభీష్టాన్ని తెలుసుకొని ఇస్తే ప్రజాస్వామ్య బద్ధంగా ఎంపిక చేస్తే ఫలితం ఉంటుంది. అంతే తప్ప ఎవరో సిఫార్సుతో పదవులు ఇస్తే పార్టీ అధికారంలోకి రావడం కష్టమే. ఇప్పటికైనా జగన్ తెలుసుకోవాలి.

## ప్రాంతీయంగా ఆదరణ పొందుతున్న ప్రాధమిక ఆరోగ్య కేంద్రం



**ఫిబ్రవరి 7 మైలవరం (ప్రజా జ్యోతి):** కడప జిల్లా మైలవరం మండల పరిధిలో ఉన్న ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ విశేష ఆదరణ పొందుతోంది. ఈ హాస్పిటల్కు కేవలం జిల్లా ప్రజలే కాకుండా పక్క జిల్లాల నుంచి కూడా రోగులు వచ్చి చికిత్స పొందుతున్నారు.ఇక్కడ జ్వరాలు, వైరల్ వ్యాధులు, సాధారణ ఆరోగ్య సమస్యలు, గర్భిణీ స్త్రీల పరీక్షలు, చిన్నపిల్లల టీకాలు వంటి ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి. వైద్యులు, సిబ్బంది సమయానికి స్పందిస్తూ సేవలు అందించడం వల్ల ప్రజల్లో విశ్వాసం పెరిగింది.గ్రామీణ ప్రాంత ప్రజలకు దగ్గరలోనే నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కీలక పాత్ర పోషిస్తోంది.

## కనిగిరి సబ్ డివిజన్ పిరిధిలో నేర సమీక్ష సమావేశం



**కనిగిరి ఫిబ్రవరి 7 ప్రజాజ్యోతి :** కనిగిరి సబ్ డివిజన్‌లో నేర సమీక్ష సమావేశం నిర్వహించినట్లు డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ తెలిపారు. ఈ సమావేశం కనిగిరి సబ్ డివిజన్ కార్యాలయంలో నిర్వహించబడగా, కనిగిరి సర్కిల్ మరియు పామూరు సర్కిల్ పరిధిలోని సీఐలు, ఎస్ఐలు హాజరయ్యారు.ఈ సందర్భంగా డీఎస్పీ పలు అంశాలపై అధికారులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. ముఖ్యంగా -యూఐ' కేసులను తగ్గించే దిశగా ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి కేసును సమగ్రంగా విచారించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే పోలీస్ స్టేషన్ రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని సూచించారు.ట్రాఫిక్ నియమాల అమలులో కఠినంగా వ్యవహరించాలని, రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రమాదాలను నివారించేందుకు హెల్మెట్ వినియోగం, సీట్‌బెల్ట్ ధరించడం వంటి అంశాలపై ప్రత్యేక ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు.మహిళల భద్రత కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన శక్తి యాప్స్ పై విస్తృత ప్రచారం చేపట్టి, ఎక్కువ సంఖ్యలో రిజిస్ట్రేషన్లు చేయించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.అదేవిధంగా ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ ప్రజా అనుకూల పోలీసింగ్ ను మరింత బలోపేతం చేయాలని, ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించి పోలీసులపై నమ్మకం పెంచాలని డీఎస్పీ తెలిపారు.

## సందర్శన!..గిరిజనఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల సోములగూడెంలో!..

### చింతూరు ఐ.టి.డి.ఏ, ఏ.పీ.వో!..




**వి.ఆర్.పురం,ఫిబ్రవరి7(ప్రజాజ్యోతి)**10వ తరగతి,పబ్లిక్ పరీక్షలు దగ్గర పడుతున్న సమయంలో!వి.ఆర్.పురం,మండలపరిధిలో ఉన్న గిరిజనఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను అకస్మాత్తుగా చింతూరు ఐ.టి.డి.ఏ, ఏ.పీ.వో,శనివారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పదో తరగతి పబ్లిక్ పరీక్షలుదగ్గర పడుతున్న సమయంలో ఎలా చదువుతున్నారని,విద్యార్థులతో మాట్లాడి వాళ్లకి ఆత్మస్థైర్యాన్ని నింపారు.పదవ తరగతి పబ్లిక్ పరీక్షలుఅనేది మీజీవితంలో చాలా ముఖ్యమని విద్యార్థులకు సూచించారు.మీజీవితాలను మార్చే ఏకైకఆయుధం చదువు ఒకటేనని అలాంటి చదువును మీరునిర్లక్ష్యంచేస్తే మీకుఅభివృద్ధి దూరమౌతుందని చెప్పారు. చదువుతోనేమిమ్మల్ని, సమాజాన్ని మార్చవచ్చునని వివరించారు.చదువుయొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు క్షుణ్ణంగా తెలియపరిచారు.. వందకు వందశాతం అందరూ పాస్ అవ్వాలని విద్యార్థులకు సూచించారు.అలాగే మెనూ ప్రకారంగా భోజనం ఇస్తున్నారా! లేదా అనేది ఇన్చార్జిగా ఉన్న ఎల్.ఎఫ్.ఎల్, హెచ్.ఎం, వెంకటరెడ్డిని,అడిగితెలుసుకున్నారు.హెచ్,ఎం,మెనూ ప్రకారంగా భోజనంవసతులు కల్పిస్తున్నామని చెప్పారు. విద్యార్థుల యొక్కఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈసందర్శన కార్యక్రమంలో ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీరు సమస్య పరిష్కారం!..



**వి.ఆర్.పురం,ఫిబ్రవరి7(ప్రజాజ్యోతి)**వరరామచంద్రాపురం,మండలంలోని,వడ్డీగూడెం పంచాయతీలోని దుర్గమ్మవీధి,త్రాగునీరు సమస్య తలెత్తింది,విషయాన్ని,ప్రజలు సర్పంచ్,దుష్టికి తీసుకురావడం జరిగింది.వెంటనే స్పందించిన 3 హెచ్.పి,కొత్త మోటార్ ను బిగించడం జరిగిందని ప్రజలు ఎవరికైనా త్రాగునీరు ఇబ్బంది తలెత్తితే!చెప్పాలని సర్పంచ్ సోడే నరసమ్మ,పంచాయతీ కార్యదర్శి సూచించారు.వెంటనే స్పందిన సెక్రెటరీ,సర్పంచ్ కి,ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు.

# “అటవీ సంపదపై దళారుల కన్ను.. గుట్టుచప్పుడు కాకుండా తెల్లరాయి తవ్వకాలు!”






### “జిన్నెలగూడెం అటవీ ప్రాంతంలో అక్రమ తవ్వకాలు: ప్రొక్లెయినర్ సీజ్”

### అధికారుల వివరణ:

### తూతూమంత్రం చర్యలేనా?

**ఎటపాక, ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి):**ఎటపాక మండల పరిదిలో అక్రమ క్వారీ మాఫియా రెచ్చిపోతోంది. గొమ్ముకొత్తగూడెం పంచాయతీ పరిధిలోని జిన్నెలగూడెం అటవీ ప్రాంతంలో ఎటువంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా సాగుతున్న తెల్లరాయి (క్వార్ట్జ్) తవ్వకాలను రెవెన్యూ మరియు పోలీస్ అధికారులు అడ్డుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా భూములను తవ్వుతున్న ఒక ప్రొక్లెయినర్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గుట్టుచప్పుడు కాకుండా తవ్వకాలు స్థానిక ఆదివాసీలకు చెందిన భూముల్లో కొందరు దళారులు స్వార్థ ప్రయోజనాల కోసం అటవీ సంపదను కొల్లగొడుతున్నారు.అధికారుల కళ్లుగప్పి యంత్రాల సహాయంతో భారీగా తెల్లరాయిని తవ్వి, తరలించేందుకు సిద్ధం చేశారు.ఈ అక్రమ తవ్వకాలపై సమాచారం అందుకున్న రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సందీప్, ఏఎస్ఐ బ్రహ్మాజీ తమ సిబ్బందితో కలిసి రంగంలోకి దిగారు. క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి, తవ్వకాల్లో ఉన్న వాహనాన్ని సీజ్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. మండలంలో అనేక చోట్ల ఇదే తరహాలో తెల్లరాయి తవ్వకాలు జరుగుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.అయితే,ఈ ఘటనపై ఆర్ఐ సందీప్‌ను వివరణ కోరగా.. సదరు వ్యక్తి క్వారీ అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్నారని, కేవలం శాంపిల్స్ (నమూనాలు) సేకరించడం కోసమే తవ్వకాలు జరిపినట్లు పేర్కొనడం గమనార్హం. అనుమతులు రాకముందే యంత్రాలతో తవ్వకాలు జరపడంపై స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. అనుమతులు లేకుండా భూగర్భ సంపదను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అక్రమ మైనింగ్‌పై నిఘా ఉంచుతామని అధికారులు హెచ్చరించారు.

# నెల్లిపాక వద్ద భారీగా గంజాయి పట్టివేత

### ఒడిశా నుంచి తెలంగాణకు అక్రమ రవాణా భగ్నం

### 15 కేజీల మాదకద్రవ్యం స్వాధీనం ..ఇద్దరు నిందితుల అరెస్ట్

### రవాణాకు ఉపయోగించిన ఆటో సీజ్..నిఘా మరింత పెంచుతున్నాం

### ఎటపాక ఎస్సై అప్పలరాజు హెచ్చరిక






**ఎటపాక, ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి):**రాష్ట్ర సరిహద్దుల్లో మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఎటపాక మండలం నెల్లిపాక గ్రామ శివార్లలో శనివారం ఉదయం నిర్వహించిన వాహన తనిఖీల్లో పోలీసులు భారీగా గంజాయిని పట్టుకున్నారు.ఒడిశా నుంచి తెలంగాణకు అక్రమంగా తరలిస్తున్న నిషిద్ధ మాదకద్రవ్యాన్ని స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు.పోలీసుల కథనం ప్రకారం... ఎటపాక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. కన్నపరాజు పర్యవేక్షణలో ఎస్సై జి.అప్పలరాజు సిబ్బందితో కలిసి శనివారం ఉదయం 7 గంటల సమయంలో జాతీయ రహదారి ఎన్‌హెచ్--30 పై ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఒడిశా నుంచి తెలంగాణ వైపు వెళ్తున్న అనుమానాస్పద ఆటోను ఆపి తనిఖీ చేయగా, అందులో గుట్టుచప్పుడు కాకుండా తరలిస్తున్న గంజాయి బయటపడింది.ఆటోలో అక్రమంగా రవాణా చేస్తున్న సుమారు 15 కేజీల నిషిద్ధ గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీని అంచనా విలువ సుమారు రూ.2 లక్షలు వరకు ఉండవచ్చునని తెలిపారు. గంజాయి రవాణాకు ఉపయోగించిన ఆటోను సీజ్ చేసి, నిందితులపై కేసు నమోదు చేశారు.నిందితుల వివరాలు:అడపా రాకేష్ కోదాడ మండలం, సూర్యాపేట జిల్లా,కణితి సాయిరాం నేరేడుచర్ల మండలం, సూర్యాపేట జిల్లా నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై నిఘా మరింత పెంచుతున్నామని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎటపాక ఎస్సై అప్పలరాజు హెచ్చరించారు.

# మంత్రి కందుల దుర్గేశ్‌ను కలిసిన ఎటపాక జనసేన నాయకులు

### మండల సమస్యల పరిష్కారానికి వినతిపత్రం అందజేత



**ఎటపాక, ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి):**ఎటపాక మండలం లోని పలు ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల జనసేన నాయకులు శనివారం రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. రాజమహేంద్రవరంలోని మంత్రి నివాసంలో జరిగిన ఈ భేటీలో ఏజెన్సీ ప్రాంత సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు.గత ప్రభుత్వ హయాంలో ఎటపాక మండలం తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని నాయకులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా మండలంలోని రహదారులు గుంతలమయంగా మారి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.పోలవరం ప్రాజెక్ట్ 41.5 కాంటూరు పరిధిలోని ఎటపాక మండలాన్ని ప్రత్యేకంగా కాకుండా, ఒకే యూనిట్‌గా పరిగణించి బాధితులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.మండల కేంద్రంలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు తక్షణమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు.గుండాల గ్రామ ఇసుక ర్యాంప్‌లో సాగుతున్న అక్రమ ఇసుక దందాను అరికట్టాలని, దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు.జనసేన నాయకుల విజ్ఞప్తిపై మంత్రి కందుల దుర్గేశ్ సానుకూలంగా స్పందించారు. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, త్వరలోనే ఎటపాక మండలంలో పర్యటించి క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు మారాసు గంగాధర్,ఉపాధ్యక్షుడు గోవింద్ వెంకట్, యూత్ అధ్యక్షుడు కొమ్ము వెంకటేష్, పెనుబల్లి తిరుపతయ్య, సుధిపాక రామకృష్ణ, కొట్టే కృష్ణ, వి.ఆర్.పురం మండల అధ్యక్షుడు సాయి కృష్ణ, కార్యదర్శి బాగుల అంజనరావు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ ను రెగ్యులరైజ్ చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

### డైలీ వేజెస్ పారిశుద్ధ్య కార్మికులను ఆప్కాస్ లో చేర్చాలి

### ఫిబ్రవరి 12న సార్వత్రిక సమ్మెలో పాల్గొంటాం

### మున్సిపల్ మేనేజర్ కు సమ్మె నోటీసు అందజేసిన ఏఐటీయూసీ నాయకులు




**అన్నమయ్య జిల్లా ఫిబ్రవరి 07 ప్రజా జ్యోతి :** రాష్ట్రంలో మున్సిపల్/కార్పొరేషన్లలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్, ఆప్కాస్ పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేసి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, డైలీ వేజెస్ పారిశుద్ధ్య కార్మికులను ఆప్కాస్ లో చేర్చాలని, కనీస వేతనం 26వేలు అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ ముభారక్ తెలిపారు.ఫిబ్రవరి 12న సార్వత్రిక సమ్మె నోటీసు శనివారం పుంగనూరు మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ కు ఏఐటీయూసీ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయ కులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను ఉపసంహరించాలని కోరుతూ ఫిబ్రవరి 12న దేశ వ్యాప్తంగా సమ్మెలో మున్సిపల్ వర్కర్స్ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయొద్దని కోరారు.10 గంటల పని విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.పర్మినెంట్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న సరెండర్ లీవుల ఎంక్మెంట్, డియేలు, గ్రాట్యుటీలు సత్వరం : విడుదల చేయాలని మరణించిన రిటైర్డ్ అయిన పారిశుద్ధ్య కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను తిరిగి విధుల్లోకి తీసుకునే ప్రక్రియను కూటమి ప్రభుత్వం తిరిగి అమలు చేయాలని కోరారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగ కార్మికులకు సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని,మున్సిపల్ ఔట్ సోర్సింగ్ సిబ్బందిని 60 నుంచి 62 సంవత్సరాలకు రిటైర్మెంట్ వయస్సును పెంచాలని,డైలీ వేజ్ కార్మికులను స్కూల్ స్వీపర్లను ఔట్ సోర్సింగ్ విధానంలోకి మార్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పుంగనూరు నియోజకవర్గ నాయకులు వెంకటరమణ రెడ్డి, సీపీఐ పుంగనూరు పట్టణ కార్యదర్శి రాంమూర్తి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు మున్నా, రెడ్డి శేఖర్, బాబు, వెంకటరమణ,చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# చింతలేని ఫ్యామిలీ!..చిన్న ఫ్యామిలీ!

## విధి వక్రీకరించింది!..
## కాలచక్రం కాలయముడైంది!..
## కష్టాలకడలిలోకొట్టుమిట్టాడుతోంది!..



**వి.ఆర్.పురం,ఫిబ్రవరి7(ప్రజాజ్యోతి)**చిన్న కుటుంబం,చింతలేని కుటుంబం,ఆనందాన్ని మించిన ఆస్తి లేకున్నా!సంతోషాలకు లోటులేనికుటుంబం,విధివక్రీకరించింది కాలచక్రం కాలయ ముడైంది,కాటు వేసింది.ఒక్కప్రమాదం ఆచిన్నకుటుంబాన్ని! చిన్నాభిన్నంచేసింది.సంతోషంగా జీవించే కుటుంబం చివరికి కష్టాల కడలిలో కొట్టుమిట్టాడుతోంది. అయినా!విది ఆడినజీవితనాటకంలో కష్టాలుతప్పని పరిస్థితి ఏర్పడింది.పాత్రలుఅలానే ఉన్నాయి.ప్రయత్నం మాత్రం వీడలేదు.నిజజీవిత వివరాలు ఇలాఉన్నాయి.పోలవరం జిల్లా,చింతూరు డివిజన్,రంప చోడవరం నియోజకవర్గం,వరరామచంద్రాపురం,మండలం రేఖపల్లి పంచాయతీ లోని,ఆకుటుంబ' 'గాధ"ఈవిధం గాపేరు :వేటకాని మల్లయ్య,నిరుపేద గిరిజనకుటుంబం, "రెక్కాడితేకానీ"డొక్కనిండనిపరిస్థితి.ఇద్దరు ఆడపిల్లలు కష్టాన్నినమ్ముకొని ఇష్టంగాజీవిస్తున్న నిరుపేదచిన్న కుటుంబం.రాత్రి,పగలు,అనే తేడాలేకుండా!కష్టపడి పనిచేయడం ,వేటకాని మల్లయ్య నైజం,చిన్న కుటుంబాన్ని చింతలేకుండా సాగుతున్న సమయంలోఎన్నోఒడిదుడుకులు ఎన్నోఇబ్బందులు,వెంటాడాయి.అయినా నమ్ముకున్న దైవం,ఇష్టమైన దేవుడిమీద భారం వేసిముందుకు వెళ్ళా సాగాడు.అయినా దేవుడిరాసినరాతను మార్చలేఖ పోయాడు.సంత్సరం క్రితం బైక్ ప్రమాదంలో కాలువిరిగింది.పని చేయలేని పరిస్థితి? కుటుంబాన్ని పోషించేతనూ మంచానికి పరిమిత్తమైనాడు .అయినా భయ పడలే పట్టువీడని విక్రమార్కుడిగా కర్రసాయంతో నడిచేందుకు ప్రయత్నం చేశాడు.విధి ఆడిన,వింత నాటకంలో తలవంచలేదు.ఆర్థిక పరిస్థితులు నెలకొన్నాయి. ఇబ్బందులు పడుతూనే ఉన్నాడు.అయినాపనిచేసేందుకు ప్రయత్నంచేస్తూనేఉన్నాడు. హేళనచేసినవారిని ఎదురించి నిలిచాడు.పట్టుదలే ఆయన ఆయుదం,తాఫీపనిలో మంచి మెళుకువలుతెలుసు!కానీకాలు విరుగడంతోపరిస్థితి "తారుమార్" అయింది.అయినా భయంలేదు.బాధలేదు.ఉన్నా శ్వశక్తితోముందుకువెళ్తున్నాడు.ఉన్న కొద్దిపాటిస్థలంలో కూరకాయలుసాగుచేస్తున్నారు.చిన్నచిరు"దుకాణం" ఏర్పాటుచేసుకొని వచ్చినదాంట్లోనే తృప్తిచెందుతూ!జీవితాన్ని లాగేస్తున్నాడు .ప్రస్తుతం కూటమిప్రభుత్వం ఆదుకోవాలని,వికలాంగుడి పరిస్థితినిఅర్థంచేసుకోవాలని,ఐ. టి.డి.ఏ,సహాకారంతో చిరు వ్యాపారాన్ని ప్రోత్సహించి రుణసదుపాయం,ఏర్పాటు చేయాలని,బ్యాంకువడ్డీతో వాయిదాల రూపంలో ఋణాన్ని జమచేస్తానని,వివరించారు.మా అమ్మాయిచదువుకోసం, ఏ.ఎస్.డి. ఎస్,సంస్థ ముందుకువచ్చి ఖర్చు మొత్తం సంస్థేచూస్తుందని చెప్పారు.కూటమి ప్రభుత్వం, సహాయసహకారాలు అందించాలని,ఈనిరుపేద వికలాంగుడిపరిస్థితి అర్థం చేసుకోవాలనివిజ్ఞప్తి చేస్తున్నారు. కూటమి ప్రభుత్వంపేరుచెప్పుకొని జీవిస్తానని,"ప్రజాజ్యోతి" మీడియాకు చెప్పుకొచ్చారు.చెట్టు ఎంత బలంగా ఉన్నా!రోజులు గడిసేకొద్ది!పచ్చనిఆకులు,పండిన పండ్లు,నేలరాలుతాయి,అంత మాత్రాన ఆవృక్షం పనైపోయిందని కాదు కధా?మళ్లీ వసంతంవస్తుంది పూత పూస్తుంది.గత వైభవం తెస్తుంది. ఇప్పుడు నాపరిస్థితి అంతే జీవితంలో కష్టాలు కన్నీళ్లు వచ్చాయంటే పనైపోయిందని,కాదు,కొంచెం ఓపికతోఉంటే మళ్ళీమంచి రోజులువస్తాయని పూర్తివిశ్వాసం వ్యక్తంచేస్తున్నారు.(మరికొన్ని విశేషాలు త్వరలో!...)

# భక్తిశ్రద్ధలతో వెంకటేశ్వర స్వామి సన్నిధికి పాదయాత్ర

## గన్నవరం నుంచి వెంకటరెడ్డిపేట వరకు హనుమాన్ చాలీసా
## భక్తుల కాలి నడక గోవింద నామస్మరణతో పులకించిన ఆలయ ప్రాంగణం





**ఎటపాక, ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి):**ఎటపాక మండలం గన్నవరం గ్రామానికి చెందిన హనుమాన్ చాలీసా భక్త బృందం శనివారం భక్తిశ్రద్ధలతో తమ మొక్కును తీర్చుకుంది. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనార్థం గన్నవరం గ్రామం నుంచి 15 మంది సభ్యులతో కూడిన భక్త బృందం కాలి నడకన మండల పరిధిలోని వెంకటరెడ్డిపేటలో కొలువై ఉన్న స్వామి సన్నిధికి చేరుకుంది.ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఉత్సవ వాతావరణంలో స్వామివారి దర్శనం అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులు ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు.సుమారు గంటపాటు గోవింద నామస్మరణతో ఆలయం మార్మోగింది.సామూహికంగా హనుమాన్ చాలీసా పారాయణం చేసి భక్తి పారవశ్యంలో మునిగిపోయారు.దర్శనం అనంతరం భక్తులందరూ స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు."ఓం నమో వెంకటేశాయ" నామస్మరణలతో గన్నవరం నుంచి వెంకటరెడ్డిపేట వరకు ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ పాదయాత్రలో గ్రామానికి చెందిన హనుమాన్ చాలీసా భక్త బృందం సమరసత ఫౌండేషన్ ధర్మ ప్రచారకులు కరి చిన్న శ్రీనివాస్ ఆధ్వర్యంలో సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం పై వికసిత్ దాడి...

## సిపిఐ బనగానపల్లె



**కోవెలకుంట్ల (బనగానపల్లె)భాస్కర్ విలేకరి ప్రజా జ్యోతి పిబ్రవరి = 7 :** సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా సంఘాల ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధా విధంగా కొనసాగించాలని వి బి జి రామ్ కొత్త పథకాన్ని రద్దు చేయాలని బనగానపల్లె మండలం ఖజూశీ కార్యాలయం వద్ద జరిగే నిరసన కార్యక్రమం జయప్రదం చేయాలని ఫతేనగర్ గ్రామం ఉపాధి కూలీలతో కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది ఈ నెల 9.వ తారీకున జరుగు ధర్నాను బనగానపల్లె మండలం పరిధిలో ఉన్న వివిధ గ్రామాలలోని సిపిఐ పార్టీ నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మహిళా సంఘం నాయకులు కార్యకర్తలు ఉపాధి కూలీలు పాల్గొని ధర్నాలు జయప్రదం చేయాలని అన్నారు మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని వి బి జి రాంజీ పథకాన్ని రద్దు చేయాలని రెండు పూటల పని విధానాన్ని రద్దు చేస్తూ పాత పని విధానాన్ని కొనసాగించాలని 200 రోజులు పని దినాలు కల్పంచాలని 600 రూపాయలు రోజు కూలి పని ప్రదేశంలో తాగ డానికి నికి మంచినీరు మజ్జిగ టెంటు గడ్డపార పదునుకు ఆటో చార్జీలు 5 కిలోమీటర్ల దూరం ఉంటే పని అడిగిన 15 రోజుల లోపల పని కల్పించాలని లేనిపక్షంలో నిరుద్యోగ భృతి కింద కూలి వేసి ఇవ్వాలని తదితర డిమాండ్లతో ఉపాధి కూలీలు వలసలు పోకోకుండా మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పని ప్రారంభించి పేద వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని అన్నారు

# ఆంధ్రాలో ఎత్తటం..తెలంగాణ లో మూయటం

## అనుమతుల పేరుతో అడ్డదారులు
## ఆంధ్రా నుంచి తెలంగాణకు అక్రమ ఇసుక రవాణా
## అనుమతులు నిల్,అడ్డదారులు ఫుల్
## ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్న ఇసుక దందా








**కుక్కునూరు,ప్రజా జ్యోతి,ఫిబ్రవరి 7 :**మండలంలోని ఇసుక దందా కన్ను కప్పి సాగుతుంది.ఎవరు చూడరులే అనుకుంటే చూసేలా సాగుతుంది.ఆంధ్రా మొత్తం ఉచిత ఇసుక పథకం వర్తిస్తుంది.కానీ కుక్కునూరు మండలంలో మాత్రం అక్రమ ఇసుక దందా సాగుతుంది.దాచారం ర్యాంపు నుంచి తెలంగాణకు అక్రమ ఇసుక రవాణా జరగటంతో అశ్వరావుపేట పోలీసులు రెండు లారీలను పట్టుకుని సీజ్ చేశారు.చెప్పేవి అనుమతులు చేసేవి దందా. అనుమతుల పేరుతో అడ్డదారులు తొక్కుతున్నారు.గిరిజన సొసైటీని అడ్డుపెట్టుకొని కొందరు వ్యక్తులు ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా అక్రమ ఇసుక వ్యాపారం సాగిస్తున్నారు.ఇటీవల ఓ ఖాళీ లారీ పోలీసులు స్టేషన్ కు తీసుకువచ్చి వదిలేశారు.దీనిపై వివరణ కోరగా,మైనింగ్ శాఖ కు అప్పగించాం అని చెప్పారు. ఎటువంటి పూర్తి అనుమతులు రాకముందే అక్రమానికి తెర లేపిన దాచారం ర్యాంపును రద్దు చేయాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు.వర్క్ ఆర్డర్ పేరుతో అందులోనే మకాం వేసిన జెసిబి లతో రాత్రిపూట లోడ్ చేసి తెలంగాణకు తరలించడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.దాచారం నుంచి అక్రమంగా ఇసుక తరలిపోతుంటే ఇక్కడ అధికారులు నిఘా కొరవడిందా అనే సందేహం ప్రజల్లో వ్యక్తం అవుతుంది.ఆంధ్రాలో ఎత్తటం తెలంగాణలో మూయటం.ఇదో పరిపాటిగా మారిందని ప్రజలు నుంచి వినిపిస్తున్న మాట.అధికారులు వెంటనే స్పందించి అక్రమ ఇసుక రవాణాపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన వసతుల కొరకే విద్యాంజలి 2.0

## -మండల విద్యాధికారులు సుధారాణి,ఎంఈఓ - 2 కబీర్ సాబ్
## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాంజలి 2.0





**హోళగుంద,ఫిబ్రవరి 07,ప్రజా జ్యోతి న్యూస్ –** పాఠశాలల్లో మెరుగైన మౌలికవసతుల కల్పనతో పాటు విద్యా ప్రమాణాల పెంపునకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యాంజలి 2.0 కార్యక్రమాన్ని చేపడుతుందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు,ఎంఈఓ – 2 కబీర్ సాబ్ తెలిపారు.హోళగుంద మండలంలో విద్యాంజలి 2.0 కార్యక్రమ అమలుకు శనివారం శనివారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. హోళగుంద మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలలలో విద్యాంజలి 2.0 కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయుటకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మండలంలోని ప్రధానోపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు కబీర్ సాబ్, సుధారాణి విద్యాంజలి 2.0 కార్యక్రమ ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధి కోసం విద్యావంతులు, నిపుణులు, ఎన్జీవోలు, మరియు కార్పొరేట్ సంస్థలను పాఠశాలలతో అనుసంధానించడం. దీని ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య మరియు మెరుగైన వసతులు అందుతాయని అన్నారు.ఉషోదయ సొసైటీ అధ్యక్షులు నాగరాజు పాల్గొని, విద్యాంజలి 2.0 కార్యక్రమం ద్వారా పాఠశాల అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. రిసోర్స్ పర్సన్లు పరమేశ్,చిన్నపరెడ్డి ప్రధానోపాధ్యాయులకు విద్యాంజలి 2.0 పై సమగ్రంగా ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించి శిక్షణ అందించారు.ఈ కార్యక్రమంలో సిఆర్పిలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్, డీటీపీ ఆపరేటర్, మెసెంజర్ తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలి... నారా లోకేష్

## వైసిపి దుష్ప్రచారాలన్నీ కూడా ప్రతి ఒక్కరు గట్టిగా సమాధానం ఇవ్వాలి
## మైనార్టీలకు అన్ని విధాలుగా తెలుగుదేశం ప్రభుత్వం ద్వారా చేయూత ఇస్తాం నారా లోకేష్ హామీ
## గాజుల ఖాదర్ బాషా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుప్పం పరిశీలకులు



**విజయవాడ ఫిబ్రవరి 07 ప్రజా జ్యోతి :** మైనార్టీల సమస్యలు తప్పకుండా పరిష్కరిస్తామని వారికి ఎల్లప్పుడూ తెలుగుదేశం ప్రభుత్వం అండగా ఉంటుందని ఐటీ విద్యాశాఖ మాత్యులు శ్రీ నారా లోకేష్ బాబు గారు చెప్పారని గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు.ఆయన పార్టీ కార్యాలయంలో నారా లోకేష్ బాబు గారితో కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో మైనార్టీలకు హామీలిచ్చి జగన్మోహన్ రెడ్డి వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అమలు చేయక మైనారిటీలకు కేవలం ఓటు బ్యాంకుగా వాడారని తెలుగుదేశం ప్రభుత్వంలో మైనార్టీలకు ఇమామ్ మౌజన్ వేతనాలు ఇమామ్ కు 10000 రూపాయలు మౌజన్ 5000 రూపాయలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఒక్కరే అని హజ్ యాత్రికులకు సులభతరంగా విజయవాడ ఎంబార్క్ మెంట్ నుండి వెళ్లేందుకు అన్ని రకాలుగా ప్రోత్సాహం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమని 2025 సంవత్సరంలో హజ్ యాత్రకు వెళ్లి వచ్చిన వారికి కూడా లక్ష రూపాయలు వారికి ఇచ్చిన ఘనత కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి దక్కుతుందని లోకేష్ బాబు గారు చెప్పారని తెలిపారు.రాయచోటిలో షాది ఖానా నిర్మాణానికి సంబంధించిన పత్రాలు కూడా మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు మైనార్టీ శాఖకు పంపించారని తొందరలో షాది ఖానా నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేస్తారని లోకేష్ బాబు గారు చెప్పడం జరిగిందని తెలిపారు.ప్రతి ఒక్కరూ వైసిపి చేస్తున్న దుష్ప్రచారాలు .వైసిపి విషపూరిత మాటలు అప్పటికప్పుడే తిప్పి కొట్టి వారు చేస్తున్న మోసాన్ని ప్రజలకు తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు కేవలం కల్పిత బూటకపు మాటలతో ప్రజలను మభ్యపెడుతున్నారని కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు నానా కష్టాలు పడుతున్నారని ఇక వచ్చే ఎన్నికల్లో 11 సీట్లు కూడా మాకు రావు అనే భయం వారిలో ఏర్పడిందని తెలిపారు.

# 12న ఉయ్యాలవాడ సైరా నరసింహారెడ్డి నాటక ప్రదర్శన : బిసి రాజారెడ్డి

## పాండురంగ స్వామి ఆలయ ఆవరణలో బిసి రాజారెడ్డి సొంత నిధులతో నాటక ప్రదర్శన ఏర్పాటు
## = సైరా నరసింహారెడ్డి నాటక ప్రదర్శన కరపత్రాలను విడుదల చేసిన బిసి రాజారెడ్డి



**కోవెలకుంట్ల విలేకరి (యస్.భాస్కర్) ప్రజా జ్యోతి పిబ్రవరి =7 :** కోవెలకుంట్ల పట్టణంలో ఈనెల 12వ తేదీ ఉయ్యాలవాడ సైరా నరసింహారెడ్డి నాటక ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్, అరుణ భారతి సాహితి సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు బిసి రాజారెడ్డి తెలిపారు. రేనాటి వీరుడు, స్వాతంత్ర సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గారి వర్ధంతిని పురస్కరించుకొని కోవెలకుంట్ల పట్టణంలోని పాండురంగ స్వామి ఆలయ ఆవరణలో ఈనెల 12వ తేదీ గురువారం సాయంత్రం 6 గంటలకు నాటక ప్రదర్శన ప్రారంభమవుతుందన్నారు. ఈ మేరకు శనివారం కోవెలకుంట్ల పాండురంగ స్వామి ఆలయం వద్ద ఉయ్యాలవాడ సైరా నరసింహారెడ్డి నాటక ప్రదర్శన కరపత్రాలను బిసి రాజారెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా బిసి రాజారెడ్డి మాట్లాడుతూ... భారతదేశ స్వాతంత్రం కోసం తొలి అడుగు వేసిన రేనాటి ముద్దుబిడ్డ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అన్నారు. ఆంగ్లేయులతో వీరోచితంగా పోరాడి వారి వెన్నులో వణుకు పుట్టించి రేనాటి పౌరుషాన్ని చాటిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డిని ఎప్పటికీ ప్రజలు మరువలేరన్నారు. అటువంటి మహనీయుడిని మరోసారి స్మరించుకునేందుకు కోవెలకుంట్ల గడ్డపై ఈ నాటక ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రఖ్యాత దర్శకుడు పత్తి ఓబులయ్య గారి దర్శకత్వ పర్యవేక్షణలో సురభి కంపెనీ వారి సెట్టింగ్స్ తో వివిధ జిల్లాలకు చెందిన ప్రఖ్యాత కళాకారులతో నాటక ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. సైరా నరసింహారెడ్డి అనే నాటక ప్రదర్శన కోయిలకుంట్ల చరిత్రలో నిలిచిపోయేలా ఉంటుందన్నారు. రేనాటి గడ్డ ప్రజలందరూ ఈ నాటక ప్రదర్శనకు హాజరై తిలకించాలని కోరారు. ముఖ్యంగా స్త్రీలకు ప్రత్యేక స్థలం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో... మంచాల మద్దిలేటి రెడ్డి, టీచర్ సుధాకర్ రెడ్డి కాశీపురం మనోహర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, గుద్దేటి వెంకటసుబ్బారెడ్డి, సి.వి.సుబ్బారెడ్డి, మోహన్ రెడ్డి, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాతా రమాబాయి జయంతి వేడుకలు



**హోళగుంద, ఫిబ్రవరి 07, ప్రజా జ్యోతి న్యూస్ –** తన కడుపున పుట్టిన బిడ్డల క్షేమం కంటే దేశంలోని కోట్లాది మంది పీడిత ప్రజల విముక్తి ముఖ్యమని భావించిన త్యాగమూర్తి రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేడ్కర్ సతీమణి రమాబాయి అని తెలుగు యువత మాజీ రాష్ట్ర కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి,తెదేపా మండల కన్వీనర్ తిప్పయ్య,ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సిహెచ్ నాగరాజు గుర్తుచేశారు.శనివారం 128వ జయంతిని పురస్కరించుకొని వారు మాట్లాడుతూ మాతా రమాబాయిని చరిత్ర 'సింబల్ ఆఫ్ శాక్రిఫైస్'గా గుర్తు పెట్టుకుంటుందని, ఆమె చేసిన త్యాగాల కారణంగా డా.బి.ఆర్.అంబేడ్కర్ ప్రపంచం గర్వించదగ్గ మేధావిగా అవతరించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో దళిత యువ నాయకులు సిహెచ్ అశోక్, మల్లికార్జున, హనుమంతు (జార్జ్), మహాదేవ, వరాల వీరేష్, భాస్కర్, అరుణ్ కోగిలతోట వీరేష్, హనుమంతు, మృత్యుంజయ, దేవేంద్ర, డ్రైవర్ మల్లికార్జున,కన్నుమూచ్చు వీరేష్, లల్సాబ్, అరుణ్, శివ,మరియు తదితర దళిత సంఘ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పి.లక్ష్మివాడ ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి సస్పెన్షన్



**కాట్రేనికోన ప్రజాజ్యోతి :** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం అమలాపురంలో హెచ్ఎం గా పనిచేసిన సమయంలో నిధులు పక్క దారి

డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, కాట్రేనికోన మండలం పి.లక్ష్మివాడలోని జిల్లా పరిషత్ హైస్కూలులో ప్రధానోపాధ్యా యురాలిగా పనిచేస్తున్న యస్.రాజేశ్వరీదేవిని విద్యా శాఖ అధికారులు విధుల నుంచి సస్పెండ్ చేశారు. ఈ చర్యకు సంబంధించి అధికారికంగా వెల్లడించిన వివరాల ప్రకారం, ఆమె గతంలో అమలాపురం బాలుర హైస్కూలులో విధులు నిర్వహిస్తున్న సమయంలో పాఠశాలకు సంబంధించిన నిధులను దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు ఎదురయ్యాయి. ఈ ఆరోపణలపై విద్యాశాఖ అధికారులు ప్రాథమికంగా విచారణ చేపట్టగా, పలు ఆర్థిక లావాదేవీల్లో జరిగిన అవకతవకలను గుర్తించినట్లు సమాచారం. తదనంతరం పూర్తి స్థాయి శాఖాపరమైన విచారణ నిర్వహించగా, నిధుల వినియోగంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు నిర్ధారణకు వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో శాఖా నియమావళి ప్రకారం క్రమశిక్షణాత్మక చర్యగా రాజేశ్వరీదేవిని విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్లడించారు. సంబంధిత అధికారులు తెలిపారు. పాఠశాల నిధులు విద్యార్థుల అభివృద్ధి, పాఠశాల అవసరాల కోసం మాత్రమే వినియోగించాల్సి ఉండగా, వాటి వినియోగంపై వచ్చిన ఫిర్యాదులను అత్యంత ప్రాముఖ్యతతో తీసుకొని విచారణ జరిపినట్లు చెప్పారు. విచారణలో బయటపడిన అంశాల ఆధారంగా ఆమెపై నమోదైన ఆరోపణలు నిజమని తేలడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. సస్పెన్షన్ అనంతరం ఆమెపై మరిన్ని శాఖాపరమైన చర్యలు కొనసాగనున్నాయని, అవసరమైతే తదుపరి చట్టపరమైన చర్యలు కూడా తీసుకునే అవకాశముందని అధికారులు సూచించారు. ఈ ఘటన జిల్లా వ్యాప్తంగా విద్యాశాఖలో చర్చనీయాంశంగా మారింది.

# అ గ్రామంలో టెంకాయల చోరీ



**డోన్ ప్రజా జ్యోతి :** మండలంలోని గుమ్మకొండ గ్రామంలో రైతు మోహన్ రెడ్డి పొలంలో రాత్రి సమయంలో టెంకాయల చోరీ ఘటన కలకలం రేపింది. గుర్తు తెలియని వ్యక్తులు టెంకాయ చెట్లను ఎక్కి సుమారు 200 టెంకాయలు కొట్టుకెళ్లినట్లు బాధిత రైతు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు అందిన వెంటనేస్పందించిన ఎస్సై గ్రామా రైతు పొలాలను సందర్శించి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం గ్రామంలో స్థానికుల నుంచి వివరాలు సేకరించి విచారణ చేపట్టారు. ఈ క్రమంలో చోరీకి పాల్పడినట్లుఅనుమానిస్తున్న ముగ్గురు వ్యక్తులను గుర్తించినట్లు ఎస్సై తెలిపారు.రైతుల ఆస్తుల భద్రతకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, ఇలాంటి ఘటనలు పునరావృతం నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.

# స్వదించిన అవుకు మండల రెవెన్యూ అధికారి

ప్రజాజ్యోతి లో పత్రవరి 7 తేదీన వచ్చిన సీర్శికకు



**కోవెలకుంట్ల విలేఖరి భాస్కర్ప్రజా జ్యోతి పత్రవరి = 7 :** అవుకు మండల రెవెన్యూ అధికారితో శనివారం సంప్రదించి. మండలం పరిధిలో ఉన్న సింగన పల్లె ఎస్సీ మాల కులస్తులకు పొలం విషయంలో అదే గ్రామానికి చెందిన రెడ్డి కులస్తులు అన్యాయంగా, దౌర్జన్యంగా నకిలీ డాక్యుమెంట్లు పుట్టించి ఎస్సీ మాల కులస్తుల పొలం రెడ్డి గారిదే అంటూ ఆరోపిస్తున్నారని దీన్ని బట్టి, నిన్న బనగానపల్లె డివిజన్ అధికారి అయిన నరసింహులు గారి కంప్లైంట్ . నిన్నాశుక్రవారం నాడు ఎమ్మార్వో గారికి ఇవ్వడం జరిజరిగింద్ది ఈ రోజూ ప్రజా జ్యోతిలో వచ్చిన వార్తకు స్పందించి అవుకు మండల రెవెన్యూ అధికారి ఇరువురిని పిలి పించ్చి మాట్లాడి యస్ సీ దళితులకు తగిన న్యాయంచెస్తానంన్నారు న్యాయం జరగకుంటే వాళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు ఈ కార్యక్రంలో నంద్యాల జిల్లా ఎస్సీ .ఎస్టి విజి లె న్స్ అండ్ మాని టింగ్ కమిటీ సభ్యులు బోధనం .బాల నాగన్న ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి ఓబులేసు, మరియు సింగన పల్లె గ్రామ ఎస్సీ ప్రజలు పాల్గొన్నారు

# నవ్యాంధ్ర ఆర్థిక వెన్నెముకగా 'క్వాంటం వ్యాలీ'.. ఐటీ రంగానికి సరికొత్త దిశానిర్దేశం.

నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో దేశంలోనే మొట్టమొదటి 'క్వాంటం వ్యాలీ' ఏర్పాటుతో సరికొత్త సాంకేతిక విప్లవానికి శ్రీకారం చుట్టారు.

రాబోయే దశాబ్దాల్లో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థకు ఈ క్వాంటం వ్యాలీ ఒక బలమైన వెన్నెముకగా నిలవనుంది.

ఈ ప్రాజెక్టు ద్వారా ప్రపంచ ఐటీ మ్యాప్‌లో అమరావతి పేరు చిరస్థాయిగా నిలిచిపోనుంది.

**ఫిబ్రవరి.. 7..( ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి మరో అంతర్జాతీయ మైలురాయిని చేరుకోబోతోంది. భవిష్యత్తు సాంకేతిక పరిజ్ఞానానికి చిరునామాగా పిలువబడే 'క్వాంటం వ్యాలీ' ఏర్పాటుతో నవ్యాంధ్ర చరిత్రలో సరికొత్త అధ్యాయం మొదలైందని శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి కొనియాడారు.గ్లోబల్ టెక్ మ్యాప్‌పై అమరావతిఒకప్పుడు హైటెక్ సిటీతో ఐటీ విప్లవానికి




నాంది పలికిన విజనరీ నాయకత్వం నేడు అమరావతిని ప్రపంచ టెక్నాలజీ హబ్‌గా మారుస్తోందని ఆమె పేర్కొన్నారు. అమెరికాలోని సిలికాన్ వ్యాలీ తరహాలో, ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఈ క్వాంటం వ్యాలీ రూపుదిద్దుకోనుంది. భారతదేశంలోనే మొట్టమొదటి క్వాంటం వ్యాలీ ఆంధ్రప్రదేశ్‌లో ఏ



ర్పాటు కావడం రాష్ట్రానికే గర్వ కారణం.ఆర్థిక వెన్నెముక రాబోయే రోజుల్లో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఈ ప్రాజెక్టు ఒక బలమైన వెన్నెముకలా నిలవనుంది.

**యువతకు ఉపాధి:**స్థానిక యువతకు అంతర్జాతీయ స్థాయి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడంలో ఈ టెక్నాలజీ 'గేమ్ ఛేంజర్' కాబోతోంది. లోకేష్ కృషి అభినందనీయం గ్లోబల్ ఐటీ దిగ్గజాలను ఒప్పించి, అమరావతికి రప్పించడం లో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చేసిన కృషిని జగదీశ్వరి ప్రత్యేకంగా ప్రశం సిం చారు." అమరావతిని గ్లోబల్ టెక్నాలజీ మ్యాప్‌పై నిలబెట్టాలనే లక్ష్యం తో లోకేష్ తీసుకున్న చొరవ మరువలేనిది" అని ఆమె స్పష్టం చేశారు.

# నరేంద్ర మోడీ బిజెపి పాలనలో గిరిజన ప్రాంతాల అభివృద్ధి

## అధ్యక్షులు పాంగి. రాజారావు

**చింతూరు ఫిబ్రవరి 7 ప్రజా జ్యోతి :** ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి ద్వారా గిరిజన గ్రామాల అభివృద్ధి దూసుకుపోతుందని దేశంలో ప్రథమ పౌరురాలిగా రాష్ట్ర పతి శ్రీ మతి ద్రౌపతి ముర్ముని నియమించటం ఒరిస్సా ఛత్తీస్గ డ్ రాష్ట్రాలకు ఎస్టీలను ముఖ్యమంత్రిగా నియమించటం ద్వారా గిరిజన ప్రజలకు బిజెపి చేరువ అవుతుందని బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర ఏపీ అధ్యక్షులు పాంగి .రాజారావు అన్నారు. శనివారం చింతూరులో జరిగిన బిజెపి నాలుగు మండలాల కార్యకర్తల సమావేశంలో పేర్కొన్నారు గతంలో ఎన్నడు లేని విధంగా గిరిజన ప్రాంతాల్లో విద్య వైద్యం రోడ్ల సమాచార ఆరోగ్య రంగాలను కేంద్ర బిజెపి ప్రభుత్వం కృషిని గ్రామాలలో ప్రజలకు వివరించాలని కార్యకర్తల కు పిలుపునిచ్చారు ఈ సదస్సు కి ఉమ్మడి పాడేరు



జిల్లా అధ్యక్షురాలు మటం .శాంతకుమారి మాట్లాడుతూ పార్టీ నిర్మాణం ద్వారా ప్రతీ కార్యకర్త బిజెపి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు కొంతమంది ఉపాధి హామీ పథకం పై కేంద్ర బడ్జెట్ పై అపోహలు సృష్టిస్తున్నారని అపోహాలు కలిగించే వారి కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు రాబోయే కాలంలో టిడిపి జనసేన తో పాటు బిజెపి కూటమి ద్వారా స్థానిక సంస్థల్లో అభ్యర్థుల గెలుపు కోసం బిజెపి కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.ఈ సమావేశమునకు మాజీ ఎమ్మెల్యే బీజేపీ ఎస్టీ మోర్చా జాతీయ ఉపాధ్యక్షులు కెవివి .సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర పార్టీ కార్యదర్శి .స్వప్న కుమారి ఎస్టి మోర్చా రాష్ట్ర కమిటీ సభ్యులు .ప్రదీప్ .మహిళ మోర్చా జిల్లా అధ్యక్షురాలు .జి జి య రాణి. పార్టీ సీనియర్ నాయకులు ఊయిక .బుల్లి కొండలుదొర. బిజెపి ఎస్టి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు .పాయం. వెంకయ్య పార్టీ సీనియర్ నాయకులు .కారం. ధారయ్య..డివిఎస్ .రమణారెడ్డి (చిట్టిబాబు). బోళ్ళ. ప్రసాద్ నాలుగు మండలాల .అధ్యక్షులు కరక .పవన్ కుమార్ .బట్ట .లక్ష్మయ్య రాజు. ముత్యాల .రాంబాబు .మోడం. సతీష్ కుమార్ నాయక్. ఊయిక.రత్తయ్య కట్టం.మత్తయ్య.. సోంది .నాగేశ్వరావు తుర్ర వెంకటనారాయణ .ఊయిక శంకరయ్య. తుర్రం అశోక్. గొంది కృష్ణ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

## సిఐటియు

**డోన్ ప్రజా జ్యోతి:** పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు బి.మాణిక్యం శెట్టి,టి.శివరాం, సీనియర్ నాయకులు పి.రామాంజనేయులు, మండల కో కన్వీనర్ బి.నాగమద్దయ్య మున్సిపల్ కార్మికులకు పిలుపునిచ్చారు.శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు సమ్మె కరపత్రాలు పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ 100 సంవత్సరాల క్రిందట ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం పోరాడి ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని తుంగలో తొక్కుతూ కార్మిక హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం ఫ్యాక్టరీ యాజమాన్యాలకు అనుకూలంగా ఉండేలా కార్మికుల శ్రమను దోచుకోవడానికి వీలుగా నాలుగు లేబర్ కోడ్లను నరేంద్ర మోడీ నాయకత్వం లోని బిజెపి ప్రభుత్వం తెచ్చిందన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు కోసం స్కీం వర్కర్లను నియమిస్తే రాష్ట్రంలో వారిని అనేక కార్యక్రమాలకు ఇష్టం వచ్చినట్లు ఉపయోగించుకుంటూ వెట్టి చాకిరీ చేయిస్తుందని ఆరోపించారు.కనీస వేతనాలు అమలు చేయడం లేదని,ధరల పెరుగుదలకు అనుగుణంగా వేతనాలు చెల్లించే విధానానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తిలోదకాలుఇస్తున్నాయన్నారు.కేంద్ర ప్రభుత్వం కార్మిక సంస్కరణల పేరుతో తెచ్చిన లేబర్ కోడ్స్ 21-11-2025 నుండి అమలులోకి వచ్చేటట్లు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని దీంతో కార్మికుల ప్రయోజనాలకు విఘాతం కలిగి పెట్టుబడిదారులకు కాంట్రాక్టర్లకే ప్రయోజనాలు కలుగుతాయి తప్ప కార్మికులు వేతనాలపై కనీసం బీరసారాలు ఆడే హక్కు,



యూనియన్లు పెట్టుకునే హక్కును,సమ్మె చేసే హక్కులను సైతం కోల్పోతారని అదీకాక పని గంటల పెంపు మహిళలు రాత్రి షిఫ్టుల నందు పనులు చేయాలన్న విధానాలు కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టబద్ధమైన హక్కులను నిరాకరించడమేనని వారుఅన్నారు.కోట్లాదిమంది కార్మికులను కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ కు మన రాష్ట్రంలోని తెలుగు దేశం కూటమి ప్రభుత్వం బలపరచడం కార్మిక వర్గానికి ద్రోహం చేయడమే అన్నారు. ఇప్పటికైనా కార్మిక హక్కులను కాలరాసే లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ స్కీమ్ వర్కర్లకు సమాన పనికి సమాన వేతనం 26,000 ఇవ్వాలని రిటైర్ అయిన కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చట్టం అమలు చేయాలని వారి బిడ్డలకు ఉద్యోగాలు ఇచ్చి ఆ కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.కార్మికుల హక్కులను హరించివేసే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక కర్షక ఉద్యోగ ప్రజా వ్యతిరేక నిరంకుశ విధానాలపై ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పెద్ద ఎల్లయ్య,కుల్లాయప్ప, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# విద్యాంజలి కార్యక్రమం పై శిక్షణ



**కుక్కునూరు,ప్రజా జ్యోతి, ఫిబ్రవరి 7 :**కుకునూరు మండల పరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గల పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు విద్యాంజలి కార్యక్రమం పై మండల విద్య శాఖ అధికారి గిరి భగవాన్ దాస్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ప్రభుత్వ పాఠశాలల బలోపేతం చేయటానికే ప్రభుత్వం విద్యాంజలి కార్యక్రమం ప్రవేశపెట్టిందని ఆయన అన్నారు.కుక్కునూరు ఉన్నత పాఠశాలలో శనివారం మండలంలో ఉన్న ప్రాథమికొన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు 65 మంది విద్యాంజలి శిక్షణ కార్యక్రమంకు హాజరయ్యారు.ఈ శిక్షణ కార్యక్రమం లో మండల విద్యాశాఖ అధికారి 1 కె ధనలక్ష్మి మాట్లాడుతూ, సమాజాన్ని పాఠశాలను సమన్వయశీ చేయటమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.విద్యాంజలి యాప్ లో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు,సమాజం లోని వ్యక్తులు వాలంటీర్లు గా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చున్నారు. విద్యాంజలి కార్యక్రమం ద్వారా ఆసక్తి కలిగిన వాలంటీర్లు అవసరం కల్గిన పాఠశాలలో వారి ఆసక్తి మేరకు విద్యా బోధన చేయవచ్చని వివరించారు.పాఠశాల లో అవసరమైన కనీసం సౌకర్యాలు దాతలు ఏర్పాటు చేయవచ్చాన్నారు.విద్యాంజలిలో రిజిస్ట్రేషన్ చేసుకుంటే దేశ విదేశాలలో వున్న పాఠశాల పూర్వ విద్యార్థులు వారి పాఠశాలలో అవసరమైన ఉపకారణాలు అందించటం తో పాటు పాఠశాల అభివృద్ధి కి తన వంతు సహాయం చేయవచ్చని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు సంఖ్య పెంచటానికి ఇప్పటికే ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని అన్నారు.ఈ శిక్షణ కార్యక్రమం లో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం. శ్రీనివాస్ రిసోర్స్ పర్సన్ గా వి.నాగేశ్వర రావు,చీరవల్లి విద్యా కమిటీ చైర్మన్ లావణ్య క్లస్టర్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బి సూర్యారావు,కే సాంబశివ రావు 65 పాఠశాలలో ఉపాధ్యాయులు ఈ శిక్షణలో పాల్గొన్నారు.

# ఘనంగా రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుకలు




**డోన్ ప్రజా జ్యోతి :** రమాబాయి అంబేద్కర్ జయంతి సందర్భంగా డోన్ ఎంఈఓ ప్రభాకర్ ఎంఈఓ, కృష్ణా నాయక్ ల చేతుల మీదుగా చిత్రపటంలకు పూలమాలవేసి ఆమె జీవిత చరిత్రను విద్యార్థులకు తెలియజేశారు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి ఈ నాగరాజు సంకల్ప రూరల్ అండ్ అర్బన్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు ఏం మధుశేఖర్ బాబు సంయుక్త ఆధ్వర్యంలో రమాబాయి జయంతి కార్యక్రమమును ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఏఈ నాగరాజు మధు శేఖర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బ్రిటిష్ కోర్టులో 40 మంది దళితుల కు ఉరిశిక్ష అమలవుతున్న తరుణంలో వారికోసం కోర్టులో వాదోపవాదాలు జరుగుతున్న తరుణంలో రమాదేవి చనిపోయిన వార్తను అంబేద్కర్ కి తెలియజేశారు. అయితే చివరి చారి కడచూపుకు కూడా నోచుకోకుండా 40 మంది కొరకు ఉరిశిక్ష రద్దు చేయించారు. రమాదేవి పిటికలు అమ్మి అంబేద్కర్ ని చదివించారు. ప్రపంచానికి ఆదర్శమైన రమాదేవి అమ్మ జన్మదినాన్ని జరుపుకోవడం మరియు విద్యార్థులకు ఆయన జీవిత చరిత్రను తెలియజేయడము మా అదృష్టంగా భావిస్తున్నామని భారత ప్రభుత్వము రమాదేవి అమ్మ జన్మదినాన్ని అధికారికంగా నిర్వహించాలని పాఠ్యపుస్తకాలలో రమాదేవి జీవిత చరిత్రను పొందపరచాలని విద్యాలయాలలో రమాదేవి అమ్మగారి యొక్క కాశ విగ్రహాలు ఏర్పాటు చేయాలని ఏఈ నాగరాజు మధు శేఖరు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి వేణుగోపాల్ గోసానిపల్లి తెలుగు రాంబాబు కాల్వ ఓం నారాయణ బీసీ సంక్షేమ సంఘం నంద్యాల జిల్లా ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ వనం లక్ష్మీదేవి మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ రద్దు చేయాలి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**సిఐటియు మండల కార్యదర్శి చిట్టి బొమ్మ కొండలరావు.**

**2026 ఫిబ్రవరి 12వ తేదీ జరగబోయే దేశవ్యాప్త సమ్మెలో మధ్యాహ్న భోజన కార్మికులు స్కూల్ శానిటేషన్ ఆయాలు అందరూ పాల్గొనాలి పిలుపునిచ్చారు.**

**ఫిబ్రవరి 7( ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి ) :** కార్మిక వర్గం బ్రిటిష్ కాలంలో పోరాడి సాధించుకున్నటువంటి 42 కార్మిక చట్టాలలో 29 కార్మిక చట్టాలు రద్దు చేస్తూ నాలుగు లే33బర్ కోడ్స్ గా కేంద్ర ప్రభుత్వం మారుస్తుంది లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాలు స్వాతంత్ర ఫెడరేషన్ సమ్మె చేయాలని మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ సమ్మెలో పాల్గొనాలని ఆంధ్రప్రదేశ్ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మధ్యాహ్న భోజన కార్మికులు స్కూలు శానిటేషన్ ఆయాలు ఫిబ్రవరి 12వ తారీకు జరగబోయే దేశవ్యాప్త సమ్మెలో అందరూ పాల్గొనాలని మధ్యాహ్న భోజన కార్మికులు స్కూలు శానిటేషన్ ఆయాలు సమ్మె పోస్టర్ రిలీజ్ చేసి అనంతరం ఎంఈఓ లకు సమ్మె నోటీసు అందజేశారు సిఐటి మండల కార్యదర్శి చిట్టి బొమ్మ కొండలరావు మాట్లాడుతూ 45వ కార్మిక సదస్సు నిర్ణయం ప్రకారం మధ్యాహ్న భోజన కార్మికులను శానిటేషన్ ఆయాలను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారుడిమాండ్స్ ఒకటి లేబర్ కోడ్స్ రద్దు చేయాలి రెండు మెనూ చార్జీలు ఒక్కొక్క విద్యార్థికి 20 రూపాయలు ఇవ్వాలి మూడు జాతీయ విద్యా విధానం 2020ని రద్దు చేయాలి కార్మికులను ఉద్యోగాల నుంచి తొలగించకూడదు



తొలగింపబడిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలి నాలుగు ఆర్టీసీ విద్యుత్ జాతీయ బ్యాంకులు రైల్వే వంటి ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరించరాదు ఐదు స్కూల్లో ఫస్ట్ ఎయిట్ కిట్లు ఏర్పాటు చేయాలి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి వంట చేసేటప్పుడు అగ్ని ప్రమాదానికి గురైన వారికి నష్టపరిహారం 20 లక్షలు చెల్లించాలి ఆరు మధ్యాహ్న భోజన పథకంలో కార్పొరేట్ స్వచ్ఛంద సంస్థలు మరియు కేంద్రకృత వంటశాలపై నిషేదించాలి ప్రైవేటీకరణ ఆపాలి ఏడు గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలి 12 నెలలకు వేతనాలు ఇవ్వాలి రాజకీయ వేధింపులతో వర్కర్లో తొలగింపు ఆపాలి 8 మధ్యాహ్న భోజన కార్మికులకు స్కూలు శానిటేషన్ ఆయాలకు ప్రతినెల ఐదో తారీకు లోపల జీతాలు బిల్లులు ఇవ్వాలి గుర్తింపు కార్డులు ఇవ్వాలి 9 మధ్యాహ్న భోజన శానిటేషన్ ఆయాలకు బ్లౌజులు మాస్కులు సంవత్సరానికి రెండు జతలు యూనిఫామ్ లు ఇవ్వాలి అని చిట్టి బొమ్మ కొండలరావు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మిడ్ డే మిల్ యూనియన్ అధ్యక్షురాలు కాగితాల మురళి శ్రీ కార్యదర్శి రాయని అనసూయ వెంకటలక్ష్మి అని శెట్టి మణెమ్మ గంగారత్నం వెంకటేశ్వరమ్మ శిరోమణి పాల్గొన్నారు.

## విలేఖరుల సమావేషం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**ప్రజా జ్యోతి పిబ్రవరి =7కోవెలకుంట్ల విలేఖరి (భాస్కర్) :** రేపు అనగా 08-02-26 వ తేదీ ఆదివారం ఉదయం 9-00 గంటలకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారి స్వగృహం నందు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారు పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుంది.కావున బనగానపల్లె ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు అందరూ తప్పక హాజరు కావాలని కోరుతున్నారు

ఇట్లు
మీ సిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి
జిల్లా వైఎస్సార్సీపీ ప్రచార కార్యదర్శి
బనగానపల్లె.


## పిన్నెల్లిసోదరులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి





**కోవెలకుంట్ల (బనగాపల్లె)ప్రజా జ్యోతి .పిబ్రవరి =7 (యస్.భాస్కర్ విలేఖరి) :** మాచర్ల మాజీ శాసన సభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అతని సోదరుణ్ణి నెల్లూరు జైలు కు వెళ్ళి పరామర్శించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారు,చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గారు,చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గారు,గుండం సూర్య ప్రకాశ్ రెడ్డి గారు,కాటసాని తిరుపాల్ రెడ్డి గారు,సిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి గారునందిపాడు మండలం గొల్లపల్లి గ్రామ జంట హత్యలకు కారణం టీడీపీ నాయకులే.....జంట హత్యలకు పాల్పడ్డ టీడీపీ నాయకులను విడిచిపెట్టి....మాచర్ల నియోజకవర్గంలో బలంగా ఉన్న పిన్నెల్లి సోదరులను అక్రమ కేసులు పెట్టి జైళ్లకు తరలించిన అధికారులకు హెచ్చరిస్తున్న జైల్లోనే తుద ముట్టించడానికి చూస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులు మీ బాధ్యతలు సక్రమంగా నిర్వహించండికూటమి ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్న ఏ ఒక్క అధికారిని,నాయకుణ్ణి విడిచిపెట్టే ప్రసక్తే ఉండదు వడ్డీతో సహా అందరికీ తిరిగి చెల్లిస్తాం.అని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారు వెచ్చరించారు

## పోరుమామిళ్ల నత్తనడకన రోడ్డు పనులు.. వ్యాపారుల కన్నీళ్లు!



**పోరుమామిళ్ల, అర్బన్ ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** పోరుమామిళ్ల పట్టణంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు స్థానిక వ్యాపారస్థుల పాలిట శాపంగా మారాయి. అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల పనులు నత్తనడకన సాగుతుండడంతో తాము తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రణాళిక లేని పనులు రోడ్డు విస్తరణ మరియు డ్రైనేజీ పనులను ప్రారంభించే సమయంలో 'అతి త్వరగా పూర్తి చేస్తాం' అని చెప్పిన అధికారులు, ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదని పలువురు వ్యాపారస్థులు పేర్కొన్నారు. సరైన ప్రణాళిక లేకుండా పనులు చేపట్టడం వల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని వారు మండిపడుతున్నారు.వ్యాపారాలపై ప్రభావం ముఖ్యంగా పండుగ సీజన్ను నమ్ముకున్న వ్యాపారులకు ఈ ఆలస్యం కోలుకోలేని దెబ్బ తీసింది. సంక్రాంతి సందడి దూరం డ్రైనేజీ పనుల కోసం రోడ్లను తవ్వి వదిలేయడంతో కస్టమర్లు షాపులకు రావడానికి భయపడుతున్నారు. దీనివల్ల సంక్రాంతి సీజన్లో వ్యాపారాలు పూర్తిగా పడిపోయాయని వారు వాపోతున్నారు.దుమ్ము, ధూళి సమస్య రోడ్డు పనుల వల్ల రేగుతున్న దుమ్ముతో దుకాణాల్లోని సరుకు పాడవుతోందని, ఆరోగ్యం కూడా దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, పనుల్లో వేగం పెంచాలని స్థానిక ప్రజలు మరియు వ్యాపార సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## ఘనంగా శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు.



**రుద్రవరం ఫిబ్రవరి 07 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరం మండల కేంద్రం రుద్రవరం సమీపంలో వెలసిన శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఘనంగా పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి గోపి శర్మ ఆధ్వర్యంలో కుంకుమార్చన, రూప దీప నైవేద్యాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కర్నూలు, నంద్యాల, ప్రకాశం ,కడప జిల్లాల నుంచి వచ్చినభక్తులు స్వామిని దర్శించుకున్నారు. పూజా కార్యక్రమానికి హాజరైన భక్తులకు ఆలయ నిర్వహకులు ఉదయం అల్పాహారము మధ్యాహ్న భోజన వసతి కల్పించారు.

## మట్టిలో మాణిక్యం అలీఘర్ యూనివర్సిటీలో ఎమ్ డి సీట్ సాధించిన శిరివెళ్ళ యువతి



**శిరివెళ్ళ ఫిబ్రవరి 07 ప్రజా జ్యోతి న్యూస్ :** శిరివెళ్ళకు చెందిన సాధారణ పేద కుటుంబానికి చెందిన షేక్ హకీం బాషా కూతురు షేక్ అమ్తుల్ ముయీన్ ఎంబిబిఎస్ పూర్తి చేసుకుని ఎమ్ డి చేయుటకు ఉత్తర ప్రదేశ్ జవహర్ లాల్ నెహ్రూ మెడికల్ కాలేజీ అలీఘర్ ముస్లిం యూనివర్సిటీలో సీటు సాధించింది.దీంతో శిరివెళ్ళలో తమ స్వగృహంలో డాక్టర్ అమ్తుల్ ముయీన్ ను ఘనంగా ఉపాధ్యాయులు బంధుమిత్రులు కేక్ కట్ చేసి శాలువ కప్పి ఘనంగా సత్కరించారు.డాక్టర్ అమ్తుల్ ముయీన్ విద్యాభ్యాసం ఒకటో తంగతి నుంచి ఐదో తరగతి వరకు శిరివెళ్ళలోని శ్రీలక్ష్మి ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఆరు ఏడో తరగతి శిరివెళ్ళ కస్తూర్బా గాంధీ బాలికల స్కూల్ లో, ఎనిమిది నుంచి పదో తరగతి వరకు శిరివెళ్ళలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తి చేశారు.ఇంటర్మీడియట్ హైదరాబాద్ లో పూర్తి చేశారు .ఆ తర్వాత కడప ఫాతిమా మెడికల్ కాలేజీ ఎంబిబిఎస్ పూర్తి చేశారు.ఇప్పుడు ఎమ్ డి పూర్తి చేయుటకు అలిఘర్ యూనివర్సిటీ లో సీట్ వచ్చింది.ఉర్దూ మీడియంలో పదోతరగతి లో స్టేట్ ఫోర్త్ ర్యాంక్, ఇంటర్మీడియట్ లో స్టేట్ సిక్స్త్ ర్యాంక్ సాధించింది. ఎంబిబిఎస్ ఫస్ట్ క్లాస్ లో పాస్ అయింది.

## శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ అభినవ శంకరానంద స్వాముల వారిచే ప్రవచనాలు.



**చాగలమర్రి ఫిబ్రవరి 07 ప్రజా జ్యోతి న్యూస్ :** చాగలమర్రిలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయ చైర్మన్ వీరంరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యములో శ్రీ అభినవ శంకరానంద స్వాముల వారిచే ప్రవ చనాలు వినిపిం చారు. ఈదుల ఎల్లారెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ అభినవ శంకరానంద స్వాముల వారికి పూలమాల వేసి , శాలువ కప్పి సత్కరించారు. ఈదుల ఎల్లారెడ్డి ఆధ్వర్యములో శివ స్వాములకు , నరసింహ స్వాములకు , భక్తులకు దాదాపుగా 200మందికి శివాలయములో బిక్ష ఏర్పాటు చేయించారు.ఈ కార్యక్రమంలో బిక్ష దాతలు ఈదుల ఎల్లారెడ్డి ధర్మపత్ని సుమలత ,కుమార్తె అక్షయ , కుమారుడు హితేశ్వర్ రెడ్డి , పినాకినిరెడ్డి , రామసుబ్బమ్మ , వినీత , శివ కార్తికేయరెడ్డి , ఆలయ అధ్యక్షుడు వీరంరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, శివ స్వాములు , నరసింహ స్వాములు , భక్తులు , తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సర్వే పారదర్శకంగా జరగాలి

**అప్పికట్లలో సర్వే ప్రక్రియను పరిశీలించిన**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**

**బాపట్ల ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే (యు ఎస్ ఎఫ్) కార్యక్రమాన్ని జిల్లాలో అత్యంత కచ్చితత్వంతో, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ స్పష్టం చేశారు.శనివారం బాపట్ల మండలం అప్పికట్ల గ్రామ పంచాయతీలో జరుగుతున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ప్రతి కుటుంబానికి సంబంధించిన ఆర్థిక, సామాజిక, విద్యా, ఉద్యోగ తదితర వివరాలను ఏ విధంగా నమోదు చేస్తున్నారో స్వయంగా పరిశీలించి సూచనలు అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు 2025 డిసెంబర్ నుంచి జిల్లాలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే కొనసాగుతోందని తెలిపారు. ఈ సర్వే ద్వారా ప్రతి కుటుంబానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని ప్రత్యేక యాప్లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా చేరేందుకు, యువతకు విద్యా--ఉద్యోగ అవకాశాలు మెరుగుపరచేందుకు ఈ సర్వే కీలకమని పేర్కొన్నారు.సర్వేలో భాగంగా అప్పికట్ల గ్రామానికి చెందిన కె.పూర్ణచంద్రరావు కుటుంబాన్ని కలెక్టర్ ప్రత్యక్షంగా సందర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి -- మీకు ఉన్న భూమి వివరాలు, వార్షిక ఆదాయం, రేషన్ కార్డు, పిల్లల



విద్యార్హతలు, డ్వాక్రా సంఘ సభ్యత్వం, ప్రభుత్వ పథకాల లబ్ధి వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకా ప్రభుత్వ పరంగా అవసరమైన సహాయం ఏమైనా ఉందా అని కుటుంబ మహిళను ప్రశ్నించి, వారి అభిప్రాయాలు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు.సర్వే నిర్వహణలో పారదర్శకత, ఖచ్చితత్వం అత్యంత ముఖ్యమని, ప్రతి ఇంటి వివరాలు పూర్తిస్థాయిలో సేకరించాలన్నారు. నిర్ణీత గడువులోగా జిల్లావ్యాప్తంగా సర్వే ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి.గ్లోరియా, తహశీల్దార్ షేక్ సలీమా, ఎంపీడీవో బాబురావు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో నిందితుడు అరెస్ట్



**కనిగిరి ఫిబ్రవరి 7 ప్రజాజ్యోతి :** పెద్ద చెర్లోపల్లి మండలంలోని బండ పాలెం గ్రామంలో ఫిబ్రవరి 2 వ తేదీన ఏనుగంటి వెంగమ్మ ఇంట్లో జరిగిన దొంగతనానికి సంబంధించి మరుసటి రోజు పోలీస్ స్టేషన్లో రిపోర్ట్ ఇవ్వగా, మార్కాపురం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు, కనిగిరి డిఎస్పి శ్రీ సాయి ఈశ్వర్ యశ్వంత్ సూచనలతో, కనిగిరి సిఐ యు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, దర్యాప్తులో భాగంగా ఆ ఇంట్లో దొంగతనానికి పాల్పడిన అనుమానితులైన వారి గురించి వెతుకుతుండగా శనివారం కాళహస్తి శివ శంకర అనే వ్యక్తి కనిగిరి పట్టణంలోని బోడ్డుచావిడి వద్ద బంగారపు వస్తువులు అమ్మడానికి వచ్చాడని సమాచారం మేరకు అతనిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి ఒక బంగారు నల్లపూసల తాడు, రెండు బంగారపు ఉంగరాలు, ఒక బంగారు చెవి కమ్మ, రెండు జతల వెండి పట్టీలను సీజ్ చేసి అతన్ని అదుపులోకి తీసుకోవడమైనది. పై ముద్దాయిని కనిగిరి జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ గారి ముందు హాజరు పరచగా అతనికి 14 రోజుల రిమాండ్ విధించడం జరిగింది. అదేవిధంగా పరారీలో ఉన్న ముగ్గురిని మరియు మిగతా ఆభరణాలను అతి త్వరలో పట్టుకుంటామని రికవరీ చేసి బాధితులకు న్యాయం చేస్తామని, ఈ కేసులో ముద్దాయిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన పి సి పల్లి ఎస్ఐ జి, కోటయ్య , వారి సిబ్బంది అయినా కానిస్టేబుల్ భాస్కర్ మరియు హోంగార్డు శ్రీను ని కనిగిరి డిఎస్పి సాయి ఈశ్వర్ యశ్వంత్ అభినందించారు.

## ఘనంగా కడప జిల్లా టీడీపీ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం..



**ఫిబ్రవరి 7 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** కడప జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూతన కమిటీ ప్రమాణస్వీకారోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు జిల్లా ఇన్-చార్జ్ మంత్రి సవిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వేడుకలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షునిగా 12 ఏళ్ల పాటు పార్టీని అప్రతిహతంగా నడిపిన రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి సేవలను నేతలు కొనియాడారు. జిల్లా అధ్యక్షునిగా తన సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులను తట్టుకుని, కార్యకర్తలకు కొండంత అండగా నిలిచి పార్టీని కాపాడుకుంటూ వచ్చిన శ్రీనివాసరెడ్డి, నేడు నూతన అధ్యక్షులుగా ఎన్నికైన భూపేష్ రెడ్డి చేత ప్రమాణస్వీకారం చేయించి బాధ్యతలను అప్పగించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, మాధవి మాట్లాడుతూ.. జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా నూతన కమిటీ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలే పార్టీకి బలమని, అందరం కలిసికట్టుగా ప్రజా సమస్యలపై పోరాడుతూ కూటమి ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకులు, నూతన కార్యవర్గ సభ్యులు మరియు భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలలో కాంస్య పథకాలు



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 07 ప్రజా జ్యోతి న్యూస్ :** చిత్తూరు జిల్లా డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ స్టేడియం లో జరుగుతున్నటువంటి రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలలో నంద్యాల జిల్లాకు చెందిన అండర్ 20 భాగంలో ఫ్రీ స్టైల్ 86 కేజీలలో సి వెంకటేశ్వర్లు ఫ్రీ స్టైల్ లో , డి, హుస్సేనయ్య 57 కేజీలలో ఫ్రీ స్టైల్ విభాగాలలో కాంస్య పథకాలు సాధించారు. వీరికి బత్తుల రవికుమార్( నంద్యాల జిల్లా పి ఈ టి పీడీ అసోసియేషన్ సెక్రటరీ ) ఆర్ నాగశేషులు ( నంద్యాల జిల్లా పిఈ టి పీడీ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ) మెడల్స్ సర్టిఫికేట్ అందజేశారు. ఈ కార్యక్రమం లో కోచ్ సుబ్బారాయుడు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే పుట్టా ఆధ్వర్యంలో టీడీపీ లో చేరిన ఎంపీపీ వీరనారాయణరెడ్డి



**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి ఫిబ్రవరి 7 :** మైదుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు లోని ఆయన నివాసం నందు శనివారం బ్రహ్మంగారిమఠం మండల ఎంపీపీ వీర నారాయణ రెడ్డి టీడీపీ పార్టీ లోకి చేరారు. ఆయనతో పాటు వారి తమ్ముడు మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు నాగేశ్వర్ రెడ్డి, మూడవ తమ్ముడు మల్లెపల్లె ఉపసర్పంచ్ కొండారెడ్డి మరియు కుటుంబసభ్యులను టీడీపీ కండువ కప్పి పార్టీ లోకి ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎంపీపీ వీర నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్ చేస్తున్నటువంటి అభివృద్ధిని చూసి పార్టీ లో చేరడం జరిగిందని తెలిపారు. మరి ముఖ్యంగా తమ సొంత మండలం అయినటువంటి బ్రహ్మంగారిమఠం మండలం గతంలో ఎన్నడూ లేనంత వేగంగా ఎమ్మెల్యే నేతృత్వలో అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బా రెడ్డి , సొసైటీ చైర్మన్ సాంబ శివారెడ్డి మరియు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# పాలకొల్లు నియోజకవర్గంలో సురక్షిత మంచినీటి సరఫరాకు 110.23 కోట్లు నిధులు మంజూరు.

### వేడంగి లో అభివృద్ధి పనుల శంకుస్థాపన సభలో మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడి.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. ఫిబ్రవరి 7.** పాలకొల్లు నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు సురక్షిత మంచినీటి సరఫరాకు జలజీవన్ మిషన్ నిధుల నుండి రూ. 110. 23 కోట్ల రూపాయలు నిధులు మంజూరైనట్లు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. పోడూరు మండలం వేడంగి లో మంచినీటి చెరువు వద్ద సురక్షిత మంచినీటి సరఫరా పథకంలో నిర్మించనున్న ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి మంత్రి నిమ్మల రామానాయుడు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ గత ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాలలో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఇంటింటికి తిరుగుతున్నప్పుడు ఆయా గ్రామాలలో మహిళా సోదరీమణులు సురక్షిత మంచి నీటి సరఫరా లేక పడుతున్న ఇబ్బందులను తమ దృష్టికి తెచ్చారన్నారు. గ్రామాలలో జరుగుతున్న మంచినీటి సరఫరా బట్టలు ఉతుక్కోవటానికి, మొక్కలకి నీళ్ల వేసుకోవడానికి పనిచేస్తుంది తప్ప తాగడానికి పనికి రావని చెప్పేవారన్నారు. ఆఖరికి ఆ నీటితో అన్నం వండుకున్నా అన్నం రంగు మారిపోతున్నదని మహిళలు వాపోయారని మంత్రి నిమ్మల తెలిపారు. పాలకొల్లు మన నియోజకవర్గంలో 67 గ్రామాలు ఉంటే అందులో 50 గ్రామాల నుంచి ఇదే మాట వినిపించిన పరిస్థితి ఉందన్నారు. గ్రామాలలో ఇటువంటి స్థితిలో మీ అందరి ఆశీర్వాదంతో రాష్ట్రంలో, కేంద్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత చేపడుతున్న అభివృద్ధి పనులలో భాగంగా జలజీవన్ మిషన్ నిధులతో సురక్షిత మంచినీరు సరపరా చేయడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నదన్నారు. ఇందులో భాగంగా పాలకొల్లు నియోజకవర్గంలోని 50 గ్రామాలకి ఇంటింటికి సురక్షిత త్రాగునీరు సరఫరా చెయ్యడానికి రూ.110 23 కోట్ల నిధులు మంజూరయ్యాయని నమంత్రి నిమ్మల తెలిపారు. పాలకొల్లు నియోజకవర్గానికి ఈ నిధులు మంజూరు కి సహకరించిన టువంటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వీరిద్దరికీ అండగా ఉండి నిధులు అందించేటువంటి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి నియోజకవర్గం ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు ఈ నిధులతో విజ్జే శ్వరం నుండి నేరుగా పైప్ లైన్ ల ద్వారా పాలకొల్లు నియోజకవర్గంలోని 50 గ్రామాలకు ఇంటింటికి సురక్షిత మంచినీరు అందజేయబడుతుందన్నారు సురక్షితమైన తాగునీరు లేకనే ప్రజలు అనారోగ్యానికి గుర వడం జరుగుతున్నదని ప్రియతమ ప్రధాని మోదీ దేశ ప్రజలందరికీ సురక్షిత మంచి నీరు అందించాలన్న తపనతో జలజీవన్ మిషన్ పథకంలో ఈ నిధులు అందజేస్తున్నా రన్నారు. గతంలో వైసిపి ప్రభుత్వంకు మంచినీరు అందించాలన్న ఆలోచన లేదని కేంద్రం 60 కేతం నిధులు మంజూరుకు ముందు కొచ్చినా మిగిలిన 40శాతం భరించలేని స్థితిలో పట్టించుకోలేదన్నారు. లిక్కర్లో ఎంత వస్తుంది ఇసుకలో ఎంత వస్తుంది అంటూ ఇటువంటి లెక్కలు వేసుకుంటూ తాడేపల్లిలో గడపడం తప్ప అభివృద్ధి కోసం ఆలోచించలేదన్నారు. వైసీపీ ప్రభుత్వం 14 లక్షల కోట్ల అప్పులు మిగిల్చి వైసీపీ ప్రభుత్వం అధికారం కోల్పోయిందన్నారు వారు చేసినప్పుడు ప్రభుత్వం ఆ పులను తీరుస్తున్నది అన్నారు అన్నారు ఈ పవిత్రులను చేపట్టే పనులకు అమరజీవి మహోన్నతమైన వ్యక్తి శ్రీరాములు పేరు పెట్టాలని అనుకుంటున్నామన్నామని మంత్రి నిమ్మల తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దివ్యాంగులకు వృద్ధులకు పింఛన్ పెంచడం జరిగిందన్నారు ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో పింఛన్ అందజేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం వస్తే లబ్ధిదారులు పింఛన్ల కోసం ఆఫీస్ చుట్టూ తిరగాలని అని వైసిపి నాయకులు ఆరోపించారని అటువంటిది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకటవ తేదీన నేరుగా పింఛన్లను ఇండకు వెళ్లి ఇవ్వటం జరుగుతున్నదని అన్నారు ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం అన్న క్యాంటీన్ల నిర్వహణ ఆటో డ్రైవర్లకు 15000 అందజేయడం, 16300 మంది టీచర్ పోస్టులు భర్తీ చేయడం వంటి అభివృద్ధి పనులనుకూటమి ప్రభుత్వంచేసిందన్నారు. 2019లో 50% ఓట్లతో 150 సీట్లు గెలుచుకున్న వైసిపి 2024 లో 11 సీట్లకు పడిపోయిందన్నారు. ప్రతిపక్ష హోదా తెచ్చుకోలేని వైసిపి ఆ తప్పులు సరిదిద్దుకోవడానికి ప్రయత్నించకుండా మరల మరల తప్పుడు చేస్తున్నదన్నారు తప్పులు చేస్తున్న వైసిపి నాయకులు కార్యకర్తలు నిలువరించ వల్సింది పోయి జగన్ వారి తప్పేమిటి అని వెనకే సుకుని వస్తున్నారన్నారు. 2029 లో మేమే అధికారంలోకి వస్తామని రప్పా రప్పా అంటూ నరుకుతామని వైసీపీ నాయకులు అంటున్నారని అటువంటివారు అధికారంలోకొస్తే చాలా ప్రమాదకరమని అది గమనించి రాబోయే ఎన్నికలలో రాబోయే 15, 20 సంవత్సరాలు పాటు కూటమి ప్రభుత్వాన్ని ప్రజలంతా గెలిపించాలని ఆయన కోరారు. రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని అన్నారు. కృష్ణా జిల్లా బిజెపి ఇంచార్జ్ ఉన్నమట్ల కపర్ది గ్రామ సర్పంచ్ చెల్లబోయిన పద్మ పార్వతి శారద మండల పరిషత్ అధ్యక్షురాలు సబ్బితి సుమంగళి ఎంపీటీసీలు యర్రంశెట్టి వెంకట నరసింహారావు దూసనపూడి దొరబాబు ఉపసర్పంచ్ వీరగొమ్ముల బుజ్జి నియోజకవర్గ బిజెపి ఇన్ చార్జ్ యర్రంశెట్టి పద్మారావు మండల టిడిపి అధ్యక్షులు రుద్రరాజు రమేష్ రాజు కార్యదర్శి శీలం వాసు క్లస్టర్ ఇన్చార్జి గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు వేడంగి కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు ఇనుకొండ రంగారావు సొసైటీ అధ్యక్షులు మేడిశెట్టి బుజ్జి మండల టిడిపి నాయకులు పి రామబద్ర రాజు దేవళ్ల ప్రసాద్ దాసరి రత్నరాజు కడలి ఆంజనేయులు వై వెంకటరావు కుక్కల మునీంద్ర రావు గుడాల ప్రసాద్ కొండేటి ప్రసాద్ బొలిశెట్టి మంగయ్య నాయుడు స్థానిక కూటమి నాయకులు కొర్రకూటి హరి బాలం పురుషోత్తం కొట్టి రామం యర్రంశెట్టి చంద్రశేఖర్ మల్లాడి విష్ణు బొలిశెట్టి రమేష్ తహసిల్దార్ సయ్యద్ మౌలానా పాజిటివ్ ఎంపీడీవో బి మంగా కుమారి కూటమి నాయకులు వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కూల్చిన వారాహి ఆలయ శిథిలాలను పరిశీలించిన వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు



**ఫిబ్రవరి 7 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి శనివారం ఆయన గురువారం రాత్రి స్థానిక యర్రగుంట్ల రోడ్డు లో ఫారెస్ట్ అధికారులు తొలగించిన వారాహి అమ్మవారి ఆలయాన్ని ఆయన వైసీపీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ పట్టణంలో కూల్చాల్సింది ఆలయాలు కాదని, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మార్చి ధనార్జన చేస్తున్న టిడిపి నాయకుల విలాస గృహాలనని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి హిందువుల మనోభావాలు అప్రతిష్టపాలు చేసేలా ఆలయాలను కూల్చివేస్తూ, నిత్యం సనాతన ధర్మం అని చెప్పుకొని తిరిగే కూటమి ప్రభుత్వం ఇలా వారాహి అమ్మవారి ఆలయం కూల్చివేయడం చాలా బాధాకరం అన్నారు. కూటమి ప్రభుత్వం లో తిరుమల, సింహాచలం లో తొక్కిసలాట జరిగి భక్తుల మరణాలు, దుర్గ గుడి కి కరెంట్ కట్ చేయడం వంటి దుర్మార్గాలు చోటు చేసుకున్నాయని విమర్శించారు. గత 17 సంవత్సరాలుగా ఫారెస్ట్ అధికారులకు అడ్డురాని ఈ గుడి త్వరలో వారాహి అమ్మవారి ఆలయం, విగ్రహ ప్రతిష్ఠ నేపథ్యంలోనే తొలగించే ప్రయత్నం చేయడం దారుణమన్నారు. ఫారెస్ట్ అధికారులు కూల్చివేసిన ఈ ఆలయాన్ని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున తమ సొంత ఖర్చు సుమారు 5 లక్షల రూపాయలతో పునర్నిర్మిస్తామని అన్నారు. అలాగే అసాంఘిక కార్యకలాపాలు జరిపే తెలుగుదేశం కౌన్సిలర్ లకు సంబంధించిన విలాస మందిరాలను తొలగింపచేసి, అక్కడి నివాసితులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులకు విజ్ఞప్తి చేసారు. తిరుమల విషయంలో ఏడు కొండలు వెంకటేశ్వర స్వామి కే చెందేలా 2007లో జీవో చేసింది వైఎస్ఆర్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్ కడప జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి, ప్రొద్దుటూరు మండల అధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్, పట్టణ వైసీపీ అధ్యక్షులు భూమిరెడ్డి వంశిధర్ రెడ్డి, మండల వైసీపీ అధ్యక్షులు మార్తల ఓబుళరెడ్డి, కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీదేవి, నాయకులు భీమునిపల్లె నాగరాజు, మహిళా నాయకురాలు పార్వతీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు



**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 07(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** ఉత్తరకంచి గ్రామంలో ప్రసిద్ధి గాంచిన శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు తెల్లవారుజామునుండే స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాఘ మాసంలో శనివారం పవిత్ర దినం కావడంతో భక్తులు చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాల నుండి వేల సంఖ్యలో స్వామివారికి గోవింద నామాలతో పూజలు నిర్వహించారు. దాతలు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## రైతులకు పెట్రోల్ బంక్ సేవలు అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో బంక్ పునః ప్రారంభం ఎమ్మెల్యే ముప్పిడి



**తాళ్లపూడి, ఫిబ్రవరి 7, ప్రజాజ్యోతి న్యూస్ :** తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకును పునః ప్రారంభించిన కొవ్వూరు నియోజవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 80 లక్షల రూపాయల ప్రభుత్వ సహకార సంఘ నిధులతో ఏర్పాటు చేసిన బంక్ ను గత వైసిపి ప్రభుత్వం నడపలేక మధ్యలోనే వదిలేసారని దీనివల్ల ప్రజాధనం వృధా కాకూడదని గ్రహించి మరల పునః ప్రారంభించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ సహకారంతో సహకార సంఘాల వల్ల ప్రజలకు రైతులకు ఎంతో ఉపయోగ ఉంటుందని వ్యవసాయ అవసరాలకు నిధులు అందజేస్తారని సొసైటీల ద్వారా వ్యవసాయ కావాల్సిన ఎరువులు కూడా అందిస్తున్నారని ఆయన తెలియజేశారు. సొసైటీ అధ్యక్షులు జీవీ ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యంగా ఈ ప్రాంతమంతా వ్యవసాయం మీద ఆధారపడి ఉన్న ప్రాంతమని వ్యవసాయానికి సంబంధించి డీజిల్ మరియు పెట్రోల్ కొరకు రైతులు దూరప్రాంతాలకు వెళ్లి ఇబ్బంది పడకుండా ఉండాలనే ఉద్దేశంతో మరలా బంకును పున ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు అల్లూరి విక్రమాదిత్య , కొటారు వెంకట్రావు ,సొసైటీ డైరెక్టర్లు చెవ్వూరుబంగార్రాజు, ,వెలుగుబంటి బాలకృష్ణ, పైడిమెట్ట ఎత్తిపోతల పథకం అధ్యక్షులు ముళ్ళపూడి శ్రీ రామచంద్రమూర్తి,కాకర్ల సత్యేంద్ర ,తాడిపూడి సొసైటీ అధ్యక్షులు నామా కొండబాబు, రాగోలపల్లి సొసైటీ అధ్యక్షులు అనపర్తి ప్రసాద్, కైగాల శ్రీనివాస్, కూచిపూడి గణపతి, దండమూడి శేషు,కూచిపూడి లక్ష్మణరావు,బిజెపి మండల అధ్యక్షుడు ఇందుగుల రామకృష్ణ, మాజీ ఎంపీపీ కొప్పాక కోట్నీస్, నామన బుజ్జి, పెదపాటి కృష్ణమోహన్ జనసేన యువ నాయకులుచెవ్వూరిరాము ,ఎంపిటిసి హరిబాబు, పుప్పాల సత్యనారాయణ, పూలపల్లి బాలకృష్ణ ,అయితంమణికంఠ ,సంగటిరాము,కందుల నాగు,ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కడప ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**ఫిబ్రవరి 7 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** కడప నియోజకవర్గలో రూ. 53 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పపిణీ చేసిన టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి అలాగే ఎమ్మెల్యే మాధవి రెడ్డి.కడప నగరంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రోజు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి అలాగే ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి రెడ్డి సంయుక్తంగా ఈ కార్యక్రమంలో పాల్గొని చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనారోగ్యం మరియు ఇతర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద ప్రజలకు అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ అనారోగ్య కారణాలతో వైద్యం చేయించుకున్న పలువురు లబ్ధిదారులకు సంబంధించి దాదాపు రూ. 53 లక్షల విలువైన చెక్కులను నేడు పంపిణీ చేసినట్లు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా చూస్తామని, ప్రజా సేవలో తాము ఎల్లప్పుడూ ముందుంటామని నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఆదాయ వనరుగా 'చెత్త'!

**జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత**
**స్వచ్ఛాంధ్రే కూటమి ప్రభుత్వ లక్ష్యం**
**ఇళ్ల ముంగిటకే స్వచ్ఛ రథాలు**
**పొడి చెత్తకు విలువ కట్టి 20 రకాల నిత్యావసర వస్తువులు ఇస్తున్నాం**
**తడి చెత్తతో సేంద్రీయ ఎరువుల తయారీ**
**చెత్త కేంద్రాలతో పంచాయతీలకు ఆదాయం**
**చెత్తపై పన్ను వేసిన ఘనుడు జగన్**
**చెత్తతో సంపద సృష్టించిన ఘనత సీఎం చంద్రబాబుదే : మంత్రి సవిత**
**స్వచ్ఛ రథాన్ని జెండా ప్రారంభించిన జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత**

**ఫిబ్రవరి 7 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** చెత్తపై జగన్ పన్ను వేసి వేధిస్తే, తమ ప్రభుత్వం చెత్త ద్వారా సంపద సృష్టించి ప్రజలకు ఆదాయం మార్గం చూపించామని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. చెన్నూరు మండల కేంద్రంలో స్వచ్ఛ రథాన్ని ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డితో కలిసి మంత్రి సవిత శనివారం ప్రారంభించారు. అనంతరం చెన్నూరులోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర లక్ష్యంతో ఏపీని పరిశుభ్రంగా ఉంచాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. దేశంలోనే ఏపీని అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దాలనేది ఆయన సంకల్పమన్నారు. 2014–19లోనే ఏపీలో ప్రతి గ్రామంలోనూ చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను సీఎం చంద్రబాబు ఏర్పాటు చేశారన్నారు. తరవాత వచ్చిన జగన్ ఆ కేంద్రాలను మూలన పడేశారన్నారు. చెత్తపై పన్ను వేసిన ఘనత జగన్ దేనన్నారు. చెత్త పన్ను పేరుతో ప్రజల నుంచి ముక్కు పిండి వసూలు చేశారన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన సీఎం చంద్రబాబు చెత్త నుంచి సంపద సృష్టించేలా చర్యలు తీసుకున్నారన్నారు. మూలనపడిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను వినియోగంలోకి తీసుకొచ్చారన్నారు. గ్రీన్ అంబాసిడర్ల చేత ఇంటింటి నుంచి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరిస్తున్నారు. తడి చెత్తతో సేంద్రీయ ఎరువులు సేకరించి, రైతులకు విక్రయిస్తూ పంచాయతీలకు ఆదాయం మార్గం చూపారు. పొడి చెత్తను సైతం రీ సైక్లింగ్ చేస్తూ ఆదాయ వనరుగా మార్చారు.




**పొడి చెత్తకు నిత్యావసర వస్తువులు:** గ్రామాల్లో ఇంటింటి నుంచి ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లు, ప్యాకెట్లు, గాజు సీసాలు, పాత పేపర్లు, పుస్తకాలు, అట్టపెట్టెలు, నూనె డబ్బాలు, ఎలక్ట్రానిక్ వ్యర్థాలు, ఇనుము, స్టీల్, అల్యూమినియం వంటి పొడి చెత్త సేకరణకు స్వచ్ఛ రథాలను కూటమి ప్రభుత్వం ప్రారంభించిందని ఇన్చార్జి మంత్రి సవిత వెల్లడించారు. ఈ రథాల ద్వారా పొడి చెత్తను కేజీల రూపంలో తీసుకుని, వాటికి విలువ కట్టి, 20 రకాల నిత్యావసర వస్తువులను ప్రజలకు అందజేస్తున్నామన్నారు. కేజీ ప్లాస్టిక్ విలువను రూ.20లుగా నిర్ణయించామన్నారు. ఇళ్లలో పనికిరాని పొడి చెత్తకు విలువకట్టి నిత్యావసర వస్తువులు అందజేస్తున్నామన్నారు. చెత్తకు కూడా విలువ కట్టి, ఆదాయ వనరుగా మార్చిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. అంతకుముందు స్వచ్ఛ రథాన్ని ఎమ్మెల్యే పుత్తా కృష్ణా చైతన్యరెడ్డి నడపగా, మంత్రి సవిత పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. సేకరించిన చెత్తకు మంత్రి సవిత నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

## రైతులకు పెట్రోల్ బంక్ సేవలు అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో బంక్ పునః ప్రారంభం ఎమ్మెల్యే ముప్పిడి




**తాళ్లపూడి, ఫిబ్రవరి 7, ప్రజాజ్యోతి న్యూస్ :** తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకును పునః ప్రారంభించిన కొవ్వూరు నియోజవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 80 లక్షల రూపాయల ప్రభుత్వ సహకార సంఘ నిధులతో ఏర్పాటు చేసిన బంక్ ను గత వైసిపి ప్రభుత్వం నడపలేక మధ్యలోనే వదిలేసారని దీనివల్ల ప్రజాధనం వృధా కాకూడదని గ్రహించి మరల పునః ప్రారంభించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ సహకారంతో సహకార సంఘాల వల్ల ప్రజలకు రైతులకు ఎంతో ఉపయోగ ఉంటుందని వ్యవసాయ అవసరాలకు నిధులు అందజేస్తారని సొసైటీల ద్వారా వ్యవసాయ కావాల్సిన ఎరువులు కూడా అందిస్తున్నారని ఆయన తెలియజేశారు. సొసైటీ అధ్యక్షులు జీవీ ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యంగా ఈ ప్రాంతమంతా వ్యవసాయం మీద ఆధారపడి ఉన్న ప్రాంతమని వ్యవసాయానికి సంబంధించి డీజిల్ మరియు పెట్రోల్ కొరకు రైతులు దూరప్రాంతాలకు వెళ్లి ఇబ్బంది పడకుండా ఉండాలనే ఉద్దేశంతో మరలా బంకును పునప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు అల్లూరి విక్రమాదిత్య , కొటారు వెంకట్రావు ,సొసైటీ డైరెక్టర్లు చెవ్వూరుబంగార్రాజు, ,వెలుగుబంటి బాలకృష్ణ, పైడిమెట్ట ఎత్తిపోతల పథకం అధ్యక్షులు ముళ్ళపూడి శ్రీ రామచంద్రమూర్తి,కాకర్ల సత్యేంద్ర ,తాడిపూడి సొసైటీ అధ్యక్షులు నామా కొండబాబు, రాగోలపల్లి సొసైటీ అధ్యక్షులు అనపర్తి ప్రసాద్, కైగాల శ్రీనివాస్, కూచిపూడి గణపతి, దండమూడి శేషు,కూచిపూడి లక్ష్మణరావు,బిజెపి మండల అధ్యక్షుడు ఇందుగుల రామకృష్ణ, మాజీ ఎంపీపీ కొప్పాక కోట్నీస్, నామన బుజ్జి, పెదపాటి కృష్ణమోహన్ జనసేన యువ నాయకులుచెవ్వూరిరాము ,ఎంపిటిసి హరిబాబు, పుప్పాల సత్యనారాయణ, పూలపల్లి బాలకృష్ణ ,అయితంమణికంఠ ,సంగటిరాము,కందుల నాగు,ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కామ్రేడ్ యస్ ఏ రవూఫ్ 12వ వర్ధంతి సభను విజయవంతం చేద్దాం




**గుంతకల్లు ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి):** అనంతపురం నగరంలో ఈనెల 12వ తేదీన భారత విప్లవ ఉద్యమంలో పీడిత ప్రజల విముక్తికై పోరాడి న విప్లవ యోధుడు కామ్రేడ్ ఎస్ ఏ రవూఫ్ వర్ధంతి సభను ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వి కే భవన్ లో ఉదయం 10:౩0 గంటలకు నిర్వహించడం జరుగుతుందని కార్యక్రమానికి ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు ప్రజలు హాజరుకా వాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) జిల్లా ప్రధాన కార్యదర్శి బి సురేష్ పిలుపుని చ్చారు. సురేష్ మాట్లాడుతూ కామ్రేడ్ యస్ ఏ రవూఫ్ 2014, ఫిబ్రవరి 9వ తారీఖున మరణించడం జరిగినది. ఆయ న అడ్వకేట్ గా ఉంటూ కమ్యూనిస్టు రాజకీ యాలకు ఆకర్షితులై సిపిఐ లో చేరారు. తర్వాత 1964 సీపీఎం లలో చేరి చంద్ర రాజే శ్వరరావు, సుందరయ్య, కొండపల్లి సీతా రామయ్య, సత్యమూర్తి,పుల్లారెడ్డి తో కలిసి పని చేయడం జరిగినది. తర్వాత 1967 నక్సలబరి పోరాటం తర్వాత భారత విప్లవ ఉద్యమంలోచారు మజుందార్ నాయకత్వంలో కలిసి పనిచేయడం జరిగినది. చారుముజుందార్ రచించిన సెవన్ డాక్యుమెంట్స్ ను కమ్యూనిస్టు రాజ్యాన్ని స్థాపిం చాలంటే కచ్చితంగా అమలు పరచాలని విస్తృతంగా ప్రచా రం చేసినారు. కామ్రేడ్ ఎస్ ఏ రవూఫ్ తన జీవితాన్ని అంతటినీ అవివాహితుడు గానే ఉంటూ విప్లవ ఉద్యమా నికే ధార పోసిన గొప్ప విప్లవ మేధావి ఆయన 12వ వర్ధంతి సభకు విప్లవ అభిమానులు ప్రజలు కార్మికులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.

## అభివృద్ధి పనులకు నరేంద్ర వర్మ శ్రీకారం



**బాపట్ల, ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) :** ప్రజల కష్టాలను తీర్చడమే లక్ష్యంగా, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ బాపట్ల నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు.శనివారం బాపట్ల మండలం కొండుబొట్లవారిపాలెం (కేబీ పాలెం) గ్రామంలో మూడు నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఎస్సీ కాలనీ రహదారి మార్గానికి ప్రార్థన గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామంలో మిగిలిన రహదారులను కూడా త్వరలోనే పూర్తి చేస్తామని, జంగిల్ క్లియరెన్స్ పనులకు తనవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గృహ నిర్మాణానికి సంబంధించి అవసరమైన సహకారం అందిస్తామని గ్రామస్థులకు భరోసా ఇచ్చారు.బాపట్ల నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దే క్రమంలో మౌలిక వసతుల అభివృద్ధే ప్రధాన ధ్యేయమని, ప్రతి గ్రామంలో రహదారులు, డ్రైనేజీలు, తాగునీరు వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారాలు తీసుకొస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, పట్టణ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండలు, టీడీపీ నాయకులు పల్లం సరోజిని, జీవన్, ఆంధ్రయ్య, ఉమ్మారెడ్డి వెంకట రామారావు, అల్లం గోపి, పసుమర్తి పెద్ద సుబ్బారావు, మార్పు ఆనంద్, ఉమ్మారెడ్డి వెంకటేష్, మార్పు ప్రతాప్, మార్పు పవన్, పసుమర్తి యోనా, హైమావతి, నజ్మా, లుదియా, జయ, ఇందు తదితరులు పాల్గొన్నారు.గ్రామ పెద్దలు, యువత, మహిళలు, కూటమి నాయకులు భారీగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కడప నగరంలో పలు వార్డుల్లో కమిషనర్ పర్యటన



**కడప ప్రజాజ్యోతి ఫిబ్రవరి 7 :** కడప నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి నిన్న ఉదయం నగరంలోని పలు వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ముందుగా సాయి బాబా థియేటర్ ఎదుట ఉన్న పాతబడిన భవనాన్ని మునిసిపల్ సిబ్బంది, =ఠదీ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. భవనం పరిస్థితిని పరిశీలించి అవసరమైన భద్ర తా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.అనంతరం బెల్లరీ రోడ్ పరిధిలోని అంతర్గత రహదారులను పరిశీలించి, రహదారుల స్థితిగతులు, డ్రైనేజీ సమస్యలు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.ఈ పర్యటనలో ఆర్ డబి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మునిసిపల్ సిబ్బంది అయిన ఇ ఇ ఆర్ , ఎ ఇ టీ పీ బి ఓ ఎస్ ఐ , అలాగే సంబంధిత సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు

## మొడియం గంగరాజు మృతి విద్యారంగానికి తీరనిలోటు



**బుట్టాయగూడెం ఫిబ్రవరి 07(ప్రజాజ్యోతి):–** మొడియం గంగరాజు మృతి విద్యారంగానికి తీరని లోటని పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు అన్నారు.మండలంలోని దొరమామిడి ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న మొడియం గంగరాజు శనివారం ఉదయం గుండె పోటుతో హఠాత్తుగా మృతి చెందారు.ఈ విషయంతెలిసిన వెంటనే ఎమ్మెల్యే బాలరాజు మొడియం గంగరాజు స్వగ్రామమైన మెట్టగూడెం వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆయన ప్రగాఢ సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ దివంగత ఉపాధ్యాయులు గంగరాజు ఉపాధ్యాయ వృత్తిలో చేసిన సేవలను గుర్తు చేశారు.ఆయన అకాల మరణం విద్యారంగానికి తీరని లోటని అన్నారు.కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.అనేక మంది ఉపాధ్యాయులు,రాజకీయ నాయకులు,ఉపాధ్యాయ సంఘాల నాయకులు గంగరాజు కు మృతికి సంతాపం తెలిపి నివాళులు అర్పించారు.

## కడప ఇల్లు కూల్చివేత ఘటనలో బాధితులకు అండగా ప్రజాసంఘాలు



**ఫిబ్రవరి 7 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** మాలమహానాడు జి చెన్నయ్య వర్గం, కడప జిల్లా అధ్యక్షులు జేష్ఠది భాస్కర్, ఈరోజు కడప పట్టణంలో, గత నెల 26న రాత్రి, సైనిక భాస్కర్ కుటుంబానికి జరిగిన అన్యాయం, ఇల్లు కూల్చడంపై న్యాయం, కోసం న్యాయ పోరాటము శాంతి యుతంగా నిరాహార దీక్ష చేస్తున్న కుటుంబ సభ్యులకు మద్దతుగా చెన్నయ్య వర్గం మాల మహానాడు కడప జిల్లా వ్యాప్తంగా, మద్దతు ఇవ్వడం జరిగింది. వారికి న్యాయం చేసే వరకు మా మాల మహానాడు కడప జిల్లా కమిటీ అండగా ఉంటామని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి, బద్వేల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ సుధా, ఆ కుటుంబాన్ని పరామర్శించి మీకు న్యాయం జరిగేలా చేస్తానని మీకు మీ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే సిపిఐ వెంకట శివ, మహాజన రాజ్యం పార్టీ వ్యవస్థాపకులు సంగటి మనోహర్, మానవ హక్కుల సంఘం జేవి రమణ, పాస్టర్స్ అసోసియేషన్ ఇల్లూరి సురేష్, మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు, బేరీ అహరోన్, బీఎస్పీ పార్టీ కడప జిల్లా అధ్యక్షులు సగిలి గుర్రప్ప, మరియాపురం జోజప్ప, యోగి వేమన యూనివర్సిటీ మధు, అలాగే ప్రజా సంఘాలు, అఖిలపక్ష పార్టీలు మద్దతు తెలియజేయడం జరిగింది ఆ కుటుంబానికి అండగా ఉంటామని, న్యాయం జరగనిచో, రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘ నాయకులతో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు ఈ సందర్భంగా తెలియజేశారు.

## మినీ ఈ--సేవ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ




**బాపట్ల ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల పట్టణం 2వ వార్డు రామకృష్ణపురంలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డిజిటల్ లక్ష్మి (మినీ ఈ–సేవా) కేంద్రాన్ని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు శనివారం ప్రారంభించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ డిజి–లక్ష్మి కేంద్రం ద్వారా ఆధార్ సేవలు, రేషన్ కార్డు దరఖాస్తులు, విద్యుత్ బిల్లుల చెల్లింపులు, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ సహా అనేక ఆన్‌లైన్ సేవలు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సామాన్య ప్రజలకు ప్రభుత్వ సేవలను సులభంగా చేరువ చేయడమే ఈ కేంద్రాల లక్ష్యమని తెలిపారు. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ వారి ఆర్థికాభివృద్ధికి ఈ కేంద్రాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రాన్ని డిజిటల్ రంగంలో ముందంజలో నిలిపేందుకు ఇలాంటి సేవా కేంద్రాలు కీలకమని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, జనసేన సమన్వయకర్త నామన శివన్నారాయణ, వార్డు ప్రెసిడెంట్ అంకాల శ్రీనివాసరావు, మెప్మా అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలపాలిట వరం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి):** అనారోగ్య బాధపడుతూ హాస్పిటల్ లో చూసినవారికి ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలపాలిట వరం మని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. శనివారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం క్యాంపు కార్యాలయం నందు గుంతకల్లు నియోజకవర్గం కి సంబందించిన 39మందికి దాదాపుగా 19,79,120/రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో వున్న పేదవారికి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అండగా ఉండి సీఎం రిలీఫ్ ఫండ్ రూపంలో ఆదుకుంటు న్నారని,ఈ సీఎం రిలీఫ్ ఫండ్ ఆపదలో ఉన్న పేదల పాలిట వరం అని ఈసందర్బంగా తెలియజేశారు. కేవలం మన గుంతకల్లు నియోజకవర్గం లోనే మొత్తంగా 30విడతల్లో 615 మంది లబ్ధిదారులకు 3కోట్ల 78లక్షల రూపాయలు ఇప్పటివరకు అందించడం జరిగిందని కచ్చితంగా పేదల ను ఆదుకునే ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వం అని ఈ సందర్బంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు. ఈకార్యక్రమంలో గుంతకల్లు టిడిపి మండల అధ్యక్షులు రామన్న చౌదరి, టిడిపి నాయకులు ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, తలారి మస్తానప్ప, షేక్ ఫజులు, యుగంధర్, ఓ. చంద్రయ్య, ఎన్. రవికుమార్, సి. శ్రీనివాసులు, సద్దాం మరియు కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బొందలకుంట గ్రామంలో శనగ పంటలో పంట కోత ప్రయోగాలు

పంట కోత ప్రయోగాన్ని పరిశీలించిన పర్యవేక్షణ అధికారి మారెడ్డి వెంకటక్రిష్ణారెడ్డి.



**ఫిబ్రవరి 7 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్:** ముద్దనూరు మండలంలోని బొందలకుంట గ్రామంలో గాలం రమాదేవి రైతు పొలంలో శనగ పంటలో 5ఐ5 మీటర్ల దూరంలో పంట కోత ప్రయోగం ను పరిశీలించినట్లు పర్యవేక్షణాధికారి అలాగే మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనగ పంట కోత ప్రయోగాన్ని పరిశీలించి చూడగా 3.650 కిలోల దిగుబడి వచ్చింది అన్నారు.సరాసరి ఎకరానికి 6 బస్తాలు దిగుబడి వస్తుంది అన్నారు. ఈ సంవత్సరం అన్ని గ్రామాల్లో శనగ పంట దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయని తెలిపారు.రైతులు దిగుబడులు బాగున్నాయి కానీ ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర కంటే మార్కెట్ లో శనగ పంట ధర తక్కువ ఉంది అని అన్నారు.ఉన్నతాధికారులు కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్ముకునేందుకు అనుమతి ఇప్పించాలని కోరారు.ఈకార్యక్రమంలో గ్రామ రైతులు బి.గంగిరెడ్డి,జి.రమా దేవి,నాగేశ్వరరావు, ఉద్యాన సహాయకురాలు బి.కల్పన, పకృతి వ్యవసాయ సిబ్బంది నూజహాత్,ముని భూపాలుడు,రమణయ్య,శ్రీదేవి, గ్రామ నౌకర్ సుబ్బమ్మ పాల్గొన్నారు.

# త్వరలో పర్యటిస్తా!.. పర్యాటకశాఖ మంత్రి హామీ!..

జనసేనపార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ!..



**వి.ఆర్.పురం,ఫిబ్రవరి7(ప్రజాజ్యోతి)**త్వరలో పాపికొండలవిహారయాత్ర ప్రాంతాల్లో,పోలవరం త్యాగ మూర్తులు,సమస్యలు తదితర అంశాలపై చర్చించి పర్యటన చేస్తానని పర్యాటక శాఖ,సినిమా ఫొటో గ్రాఫి మంత్రి,కందుల దుర్గేష్ స్పష్టం చేశారని,జనసేన పార్టీ మండలఅధ్యక్షులు ములకాల సాయికృష్ణ,వివరించారు.శనివారంమంత్రి నివాసంలో కలిసి విలీన మండలాల సమస్యలు పరిష్కరించాలని,సూచించారు. కొన్ని విషయాలు ఇలా వివరించారు.ప్రస్తుతం18 సంవత్సరాలు నిండిన యువతి,యువకులకు పోలవరం ప్రాజెక్ట్ ఆర్డఆర్,పరిహారం వర్తింపజేయాలని,అలాగే పరిహారం వర్తింపజేసే విషయంలో జాప్యం చేయకుండా చూడాలని కోరారు.పాపికొండలు పర్యటక ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని,శ్రీరామగిరి గ్రామంలో కొలువైఉన్న శ్రీసీతారాముల దేవస్థానం అభివృద్ధికి కనెక్టివిటీ రోడ్డు నిర్మాణం చేయాలని సూచించామని వివరించామన్నారు. శ్రీరామగిరి దేవస్థానం అభివృద్ధిచేస్తే దేదివ్యమానంగా!ఆత్యధ్మీకంగా!అభివృద్ధిచెంది జీవనోపాధికి ఉపయోగకరంగా ఉంటుందని తెలిపామన్నారు.టూరిజం బోట్, పాయింట్లో పర్యాటకులకు ఇబ్బందులులేకుండా వసతి సౌకర్యాల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరామన్నారు.టూరిస్టులు భారీగా వస్తే రెస్టుతీకునే విధంగా షెల్టర్లు ఏర్పాటు చేయాలని సూచించామన్నారు.ఈ విషయాలపైమంత్రి సానుకూలంగా స్పందించారని,జనసేనపార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ,ప్రజాజ్యోతి కి వివరించారు. మంత్రిని కలిసిన వారిలో ఎటపాక మండల అధ్యక్షులు మారాసు గంగాధర్,వరరామచంద్రాపురం,మండల కార్యదర్శి బాగుల అంజన్ రావు,గోవింద్,వెంకటేష్,తిరుపతయ్య,రామకృష్ణ,కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త, నాయకులకు వైఎస్ఆర్సిపి పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుంది

–ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదు





**లక్కిరెడ్డిపల్లి, ఫిబ్రవరి 07 ప్రజా జ్యోతి :** తాడేపల్లిలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని కలిసిన వైయస్సార్సీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి , అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డివైయస్సార్సీపి పార్టీ ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడికి అండగా ఉంటుందని, ఎవరు అధైర్పడాల్సిన అవసరం లేదని, గ్రామస్థాయి నుండి మండల స్థాయి మొదలుకొని నియోజకవర్గస్థాయి వరకు పార్టీని బలోపేతం చేసే దిశగా ప్రతి కార్యకర్త అడుగులు వేయాలని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి కి, అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి కి సూచించారు. విజయవాడ తాడేపల్లిలోని తన నివాసంలో మాజీ ముఖ్యమంత్రి. వైయస్ జగన్మోహన్ రెడ్డి ని కలిసి పార్టీ కార్యకర్తలు, నాయకులు పై జరుగుతున్న దాడులు, బెదిరింపులపై వారు జగన్మోహన్ రెడ్డి కి వివరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి . సుదర్శన్ రెడ్డి కలిసి జగన్మోహన్ రెడ్డి గారిని దుశాలువాళ్ళతో సత్కరించారు. మునుముందు మంచి రోజులు వస్తాయని, ప్రతి కార్యకర్త, నాయకులు కలిసి వైయస్సార్సీపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని జగన్మోహన్ రెడ్డి సూచించినట్లు వారు తెలిపారు. అనంతరం లక్కిరెడ్డిపల్లె సాక్షి విలేకరి నరసింహ రాజు పై గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి సమయంలో దాడికి యత్నించిన సంఘటనను జగన్మోహన్ రెడ్డి కి వారు వివరించారు.

# ప్రతీ ఒక్క రైతు పెండింగ్ లో ఉన్న విద్యుత్ బిల్లులు చెల్లించాలి

– మండల విద్యుత్ శాఖ ఏ.ఈ సుధీర్



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్:**మండలంలో బోర్ ఉన్న రైతులందరూ విద్యుత్ బిల్లులను సకాలంలో చెల్లించాలని మండల విద్యుత్ శాఖ ఏ.ఈ సుధీర్ అన్నారు. ఈ నెల 15 వ తేదీ లోగా విద్యుత్ బిల్లులను చెల్లించాలని లేనియెడల విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు.. రైతులందరూ ఈ విషయాన్ని గమనించి తమకు సహకరించాలని కోరారు. ఎటువంటి విద్యుత్ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే తక్షణ పరిష్కారం కల్పిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

# కూటమి ప్రభుత్వం రెడ్ల మీద పగ సాధింపులు మానుకోవాలి - ఆర్సిడిఎస్



**ఫిబ్రవరి 7 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ప్రభుత్వం నుండి రెడ్లకు సంక్షేమ పథకాలు, మద్దతు లేకపోతే రెడ్లంతా ఒకటై ప్రభుత్వ ఉద్యమ బాటను సాగిస్తామని, రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ జాతీయ అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి పత్రిక ముఖంగా తెలియజేశారు. రాష్ట్రంలో రెడ్డి సమాజంపై కొనసాగుతున్న వ్యవస్థాత్మక వివక్షపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 55 నియోజకవర్గాల్లో ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే శక్తి ఉన్న రెడ్డి సమాజాన్ని ఈ ప్రభుత్వం పూర్తిగా విస్మరిస్తూ, సంక్షేమ పథకాలు అలాగే ప్రభుత్వ మద్దతు నుంచి దూరం చేస్తోందని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధికి గణనీయంగా పన్నులు చెల్లిస్తున్న రెడ్లకు, అదే పన్నుల ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాల్లో కనీస న్యాయం కూడా జరగడం లేదన్నారు. ముఖ్యంగా సీఎం రిలీఫ్ ఫండ్ విషయంలో రెడ్లపై వివక్ష స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు. ఒక రెడ్డి బిడ్డ ఎన్నిసార్లు దరఖాస్తు చేసినా, కేవలం "రెడ్డి" అనే కారణంతో సహాయం నిరాకరించడమే దీనికి నిదర్శనమన్నారు.ఇటీవల ఒక మంత్రి బహిరంగంగా"రెడ్లందరూ నాకు ఓటు వేయలేదు, అందుకే మీకు సంక్షేమ పథకాలు రానివ్వను"అని వ్యాఖ్యానించడం ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటు అని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ఇటువంటి వ్యాఖ్యలు రాజ్యాంగ విరుద్ధమైనవే కాకుండా, ప్రజల హక్కులపై బహిరంగ దాడిగా పేర్కొన్నారు.అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్న రెడ్లపై కూడా కక్ష సాధింపు కొనసాగుతోందన్నారు. రెడ్లకు పోస్టింగులు ఇవ్వకపోవడం, అనవసర వేధింపులు, అధికార దుర్వినియోగం ద్వారా ఒత్తిడి చేయడం సాధారణంగా మారిందన్నారు. డీఎస్పీలు, కలెక్టర్లు, ఐపీఎస్ అధికారులు, పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖల వరకు రెడ్లకు అన్యాయం జరుగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రెడ్ల ఓట్లు కావాలి, రెడ్ల పన్నులు కావాలి -- కానీ రెడ్లకు మాత్రం సంక్షేమ పథకాలు ఇవ్వకపోవడం ఏ విధమైన పాలన అని ఆయన ప్రశ్నించారు.చంద్రబాబు నాయుడు గారు, రెడ్ల ఓట్లతో మీరు ముఖ్యమంత్రి అయ్యారా లేదా అని నిలదీశారు. మీ ప్రభుత్వంలో ఉన్న రెడ్ల మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా ఈ అన్యాయాలపై స్పందించకపోవడం బాధాకరమన్నారు.అన్ని కుల కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించిన ప్రభుత్వం, రెడ్డి కార్పొరేషన్‌కు మాత్రం ఇప్పటికీ చైర్మన్‌ను నియమించకపోవడం రెడ్డి సమాజంపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి స్పష్టమైన ఉదాహరణ అని తెలిపారు. నిరుపేద రెడ్డి రైతులు, వ్యవసాయ కూలీలు, విద్యార్థులు, యువతకు భరోసా కల్పించాలంటే రెడ్డి కార్పొరేషన్‌ను తక్షణమే కార్యాచరణలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం ముందు స్పష్టమైన డిమాండ్లు ఉంచారు.రెడ్లపై జరుగుతున్న వివక్షను వెంటనే నిలిపివేయాలి. సీఎం రిలీఫ్ ఫండ్ సహా అన్ని సంక్షేమ పథకాల్లో రెడ్లకు న్యాయం చేయాలి. రెడ్డి కార్పొరేషన్‌కు తక్షణమే చైర్మన్‌ను నియమించాలి. నిరుపేద రెడ్డి రైతులు, విద్యార్థులు, యువతకు ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలి.ప్రభుత్వం నుంచి రెడ్లకు సంక్షేమ పథకాలు, మద్దతు లేకపోతే రెడ్లంతా ఒకటై ఉద్యమ బాటను చేపట్టి ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఆయన స్పష్టం చేశారు. రెడ్లపై జరుగుతున్న అన్యాయాలు, వివక్ష, కక్షితత్వానికి ఇకపై సహించేది లేదని, అవసరమైతే ప్రజాస్వామ్య పద్ధతుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

రెడ్ల ఓట్లు కావాలంటే రెడ్లకు న్యాయం చేయాల్సిందేనని, లేకపోతే కూటమి ప్రభుత్వం జరగబోయే పరిణామాలకు తానే బాధ్యత వహించాల్సి ఉంటుందని తేల్చి చెప్పారు.

# పిల్లల కేరింతల మధ్య నలంద విద్యానికేత పాఠశాల 26వ వార్షికోత్సవం

ముఖ్య అతిథులుగా ఎస్ఐ శోభ, ఎంఈఓలు చక్రి నాయక్, వెంకటసుబ్బయ్య





**లక్కిరెడ్డిపల్లి ఫిబ్రవరి 07 ప్రజా జ్యోతి :** లక్కిరెడ్డిపల్లె టౌన్ స్థానికంగా ఉన్నటువంటి నలంద విద్యానికేతన్ హై స్కూల్ నందు పాఠశాల 26 వ వార్షికోత్సవ కార్యక్రమం పిల్లల కేరింతల మధ్య అంగరంగ వైభవంగా స్కూల్ యాజమాన్యం ఏర్పాటు చేసింది స్కూల్ కరస్పాండ్ ఏఎస్ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ పాఠశాల స్థాపించి 26 సంవత్సరాల ప్రయాణంలో తనను నమ్మే స్కూల్లో పిల్లలను చేర్పించి తన ఎదుగుదలకు సహకరించిన ప్రతి ఒక్క పిల్లల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు అలాగే ఈ 26 సంవత్సరాలలో స్కూల్లో పనిచేసిన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ వార్షికోత్సవంతోపాటు ఫేర్వెల్ డే సందర్భంగా తొమ్మిదవ తరగతి వారు 10వ తరగతి వస్తున్నారని ఆనందిస్తూ పదవ తరగతి వారు స్కూలు వదిలేసి వెళ్ళిపోతున్నందుకు బాధతో వీడ్కోలు చెప్తున్న అని తెలిపారు వచ్చినటువంటి అతిథులు మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు సంస్కారాన్ని కూడా నలంద విద్యానికేతన్ లో నేర్పిస్తున్నారని కొనియాడారు చదువు అనేది విజ్ఞానాన్ని, వికాసాన్ని, పెద్దలతో ఎలా ఉండాలో తోటి వారితో ఎలా ఉండాలో నేర్పిస్తుందని తెలిపారు అజ్ఞానం అనే చీకటిని చదువు అనే వెలుగుతో ప్రతి ఒక్క విద్యార్థి తన దైనందిత జీవితాన్ని గడపాలని సూచించారు పదవ తరగతి పిల్లలు పబ్లిక్ పరీక్షలు బాగా రాసి అమ్మానాన్నలకు మంచి పేరు తీసుకురావాలని అలాగే చదువు చెప్పిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు స్కూలు యాజమాన్యానికి కృతజ్ఞతులై ఉండాలని తెలిపారు తదనంతరం స్కూల్ యాజమాన్యం ఏర్పాటు చేసినటువంటి విందు భోజనాలు ఆరగించి పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలు, డీజేతో సినిమా పాటలు నృత్యాలు చేస్తూ, జబర్దస్త్ స్కిట్లు వేస్తూ వచ్చినటువంటి తల్లిదండ్రులను అతిథులను తోటి విద్యార్థినీ విద్యార్థులను ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను అలరించారు ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, స్కూల్ యాజమాన్యం విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

జాతీయ సమ్మెను జయప్రదం చేయండి



**లక్కిరెడ్డిపల్లి ఫిబ్రవరి 07 ప్రజా జ్యోతి :** కార్మికులకు నష్టం చేకూర్చే లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా మరియు కనీస వేతనాల కోసం ఫిబ్రవరి 12న జరిగే జాతీయ సమ్మెలో అంగన్వాడీ లు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని శుక్రవారం మండల కేంద్రం లో సీఐటీయూ లక్కిరెడ్డి పల్లి మండల స్థాయి కార్మికుల సమావేశంలో ఐసీడీ యస్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐ టీ యూ )ప్రాజెక్ట్ అధ్యక్షురాలు జె. సుకుమారి యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకుడు శ్రీనివాసులరెడ్డి సీఐటీయూ నాయకులు రామాంజులు కార్మికుల సంఘం యం. సుధీర్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా 12న దేశంలోని కోట్లాదిమంది కార్మికులు ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటున్నారని అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ కార్మికులందరూ కూడా సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమ్మె. పోస్టర్లు కరపత్రాలు సమ్మె బుక్లెట్స్ విడుదల చేశారు. ఐసీడీయస్ కేంద్ర బడ్జెట్ లో నిధులు తగ్గించారని పరోక్షంగా కొత్త సెంటర్స్ ఉద్యోగాలను, పర్మినెంట్ చేయడం. వేతనాలు పెంచడం పిల్లలకు సరిపడా నాణ్యమైన పౌష్టికఆహారం అందించడం పై పెద్ద. ఎత్తున ఆందోళన చేస్తామన్నారు.పనిగంటలు ఎనిమిది నుంచి 12 కు పెంచారు. ఓవర్ టైం కు అదనపు జీతం చెల్లించకుండా చేశారు. పదిమంది కార్మికులు ఉంటే ఈఎస్ఐ వర్తించాలని ఇప్పటివరకు ఉంటే దానిని 20 మందికి పెంచారు. దీనివలన కోట్లాదిమంది కార్మికులు ఈఎస్ఐకి దూరమవుతారు. ఇలాంటి ఎన్నో రకాల కార్మిక వ్యతిరేక విధానాలను కార్మికులందరూ ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ లు రేష్మ గంగులమ్మ ఫాతిమా భాగ్యమ్మ లక్షమమ్మ నరేష్ షహీనా లు పాల్గొన్నారు

# పేద కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలోని శ్రీలంక కాలనీకి చెందిన మునిస్వామి, లక్ష్మీ నరసమ్మ దంపతులు గత 40 సంవత్సరాల నుంచి కట్టెలు కొట్టుకుంటూ జీవనం సాధిస్తుండేవారు. వీరికి సంతానం కూడా లేదు గత మూడు నెలల క్రిందట మునిస్వామికి గుర్తుతెలియని వాహనం ప్రమాదంలో కాలు విరిగిపోవడంతో జీవన ఆధారం లేకపోవడంతో శనివారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం క్యాంపు కార్యాలయానికి మునుస్వామి, లక్ష్మీ నరసమ్మ దంపతులను నాలుగో వార్డ్ టిడిపి ఇన్చార్జి ఎన్. రవి కుమార్ తీసుకువచ్చి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కి వారి పరిస్థితిని వివరించారు. వెంటనే ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మీకు పింఛను రావడం మీకు పింఛను రావడం లేదా అని అడిగారు సార్ మేము నూతన పింఛనుకు దరఖాస్తు చేసుకున్నాము ఇంకాను మాకు పించను రావట్లేదు జీవనం కష్టంగా ఉందని తెలపడంతో వెంటనే ఎమ్మెల్యే స్పందించి మీకు నూతన పింఛను వచ్చేంతవరకు నేను ప్రతినెల మీకు 4000 రూపాయలు ప్రతి నెల నా సొంత డబ్బును మీకు ఇస్తానని, ప్రతినెల మీరు మా క్యాంపు ఆఫీసుకు వచ్చి తీసుకోవాలని హామీ ఇచ్చి, ఈనెల 4000 రూపాయల ఫించను అందించి పేద కుటుంబానికి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అండగా నిలిచారు. మునిస్వామి, లక్ష్మీనరసమ్మ దంపతులు,ఎన్. రవికుమార్, సావిత్రిబాయి పూలే మహిళా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షురాలు తోక భారతి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి, ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# జనసేన పార్టీ ఆధ్వర్యంలో తిరుమల లడ్డూ అంశంపై తీవ్ర విమర్శలు -- రామ శ్రీనివాస్



**అన్నమయ్య జిల్లా ఫిబ్రవరి 07 ప్రజా జ్యోతి :** రాయచోటి జనసేన పార్టీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం జనసేన పార్టీ సీనియర్ నేత రామ శ్రీనివాస్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం ప్రజాసేవ పేరుతో అధికారాన్ని అడ్డం పెట్టుకొని తిరుమల లడ్డూ అంశంలో హిందూ భక్తుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిందని తీవ్రంగా మండిపడ్డారు.తిరుమల లడ్డూ వంటి అత్యంత పవిత్రమైన అంశాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవడం తగదని వ్యాఖ్యానించారు. ఈ ఘటనపై వైసీపీ పార్టీ నేతలు వెంటనే భక్తులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ వ్యవహారాన్ని జనసేన పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని రామ శ్రీనివాస్ తెలిపారు. అలాగే ఇటీవల రాత్రి రోజా, జోగి రమేష్ ఇద్దరూ మాట్లాడిన సంభాషణను ప్రజలు విన్నారని, ఆ సంభాషణలో వారు తప్పును ఒప్పుకున్నట్లుగా స్పష్టమైందని పేర్కొన్నారు.భక్తుల మనోభావాలను దెబ్బతీసే ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.తిరుమల లడ్డూ కల్తీ అంశం అత్యంత బాధాకరం -- పీఓసీ సమన్వయకర్త మయాన మహమ్మద్ అలీ ఖాన్ విమర్శలురాయచోటి పీఓసీ సమన్వయకర్త మయాన పటాన్ మహమ్మద్ అలీ ఖాన్ రాయచోటి ప్రెస్ క్లబ్‌లో మాట్లాడుతూ, ఎంతో పవిత్రమైన తిరుమల క్షేత్రంలో లడ్డూ కల్తీ జరిగిందని, ఇది భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే అంశమని ఆవేదన వ్యక్తం చేశారు.తిరుమల వంటి అత్యంత పవిత్ర స్థలంలో ఈ తరహా ఘటన చోటుచేసుకోవడం చాలా బాధాకరమని పేర్కొన్నారు. ఈ విషయంలో వైసీపీ ప్రభుత్వం బాధ్యత వహించాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు.అలాగే ప్రస్తుత కూటమి ప్రభుత్వ అభివృద్ధిని చూడలేకే వైసీపీ నేతలు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. భక్తుల విశ్వాసాలకు భంగం కలిగించే చర్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని మహమ్మద్ అలీ ఖాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నారి జయరాం బుడ్డా నాగభూషణ్, ప్రదీప్, జెట్టి వెంకటేష్, బుల్లెట్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కడప జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం



**ఫిబ్రవరి 7 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** శనివారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాల యంలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా జిల్లాలో జరుగుతున్న వివిధ రకాల అభివృద్ధి పనుల పురోగతిపై ఎన్ఆర్ఈజీఎస్, పంచాయతీ రాజ్ శాఖ ఇంజినీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధిలో భాగంగా ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా జిల్లాలో జరుగుతున్న వివిధ రకాల అభివృద్ధి పనులను ఈ ఆర్థిక సంవత్సరంలోగా, ముఖ్యంగా మార్చి 15 లోగా పూర్తి చేయాలన్నారు. 100 శాతం పూర్తి చేయగల పనులను గుర్తించి, వారం రోజులలోగా ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

# సావిత్రిబాయి పూలే మహిళా హక్కుల సమితి ఆధ్వర్యంలో రమాబాయి జయంతి ఉత్సవాలు

**గుంతకల్లు ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి):** పట్టణం నందు మున్సిపల్ ఆఫీస్ పక్కన ఉన్నటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సతీమణి రమాబాయి జయంతి వేడుకలను సావిత్రిబాయి పూలే మహిళా హక్కుల సమితి అధ్యక్షులు తోక భారతి ఆధ్వర్యంలో రమాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. తోక భారతి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవిత సహచరిణి, త్యాగమూర్తి, స్త్రీ సాధికారతకు ప్రతీక అయిన రమాబాయి అంబేద్కర్ జయంతిని స్మరించుకోవడా నికి. రమాబాయి అంబేద్కర్ కేవలం ఒక మహానుభావుని భార్య మాత్రమే కాదు.ఆమె ఒక ధైర్యవంతురాలు, త్యాగ శీలి, సహనశీలి మహిళ. అంబేద్కర్ సమాజ సంస్క రణల కోసం పోరాడుతున్న ప్రతి క్షణంలోఆయనకు నీడలా నిలిచిన శక్తి



రమాబాయి గారే. అత్యంత పేదరికం, అనారో గ్యం, కుటుంబ బాధ్యతలు అన్ని ఎదురైనా ఆమె తన బాధలను దాచుకుని భారత దేశ భవిష్యత్తు కోసం అంబేద్కర్ పోరాటానికి అండగా నిలిచారు.నేడు మనం అనుభవిస్తున్న సమా నత్వం, హక్కులు, గౌరవం వెనుక రమాబాయి మౌన త్యాగం ఉంది. రమాబాయి అంబేద్కర్ జీవితం మనకు చెబుతున్న సందేశం ఒక్కటే ---మహానుభావుల విజయంలో వెనుక నిలిచే మహిళల త్యాగా న్ని మరవకూడదు.ఈ సందర్భంగా ఆ మహనీయురా లికి శత శత వందనాలు అర్పిస్తూ, ఆమె చూపిన సహనం, ధైర్యం, త్యాగాన్నిమన జీవితాల్లో ఆచరిద్దామని ప్రతిజ్ఞ చేద్దాం అని తెలియజే శారు.అనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వామి దాస్ మాట్లాడుతూ రమాదేవి అంబేద్కర్ కి వెన్నం టి ఉండి ఆయనకు ముందుకు నడిచిన కృషిని తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తలారి. వెంకటేష్ , భారత రాజ్యాంగ అవగాహన వేదిక ప్రతినిధి జింకల వేణుగోపాల్ కన్వీనర్ బట్నపాడు రామాంజ నేయులు,బాంబ్స్ అప్ నాగేశ్వర్ నాయక్, మోహన్, పామయ్య, భరత్, పరుశురా ము, ధనుంజయ, అమర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయప్రతాప్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు

అంగన్వాడీ సెంటర్లు, గోడౌన్, పాఠశాలలో తనిఖీలు

**ఫిబ్రవరి 7 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** పట్టణంలో ఏపీ ఫుడ్ కమిషనర్ చిత్తా విజయప్రతాప్ రెడ్డి శనివారం విస్తృత స్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలవుతున్న ఆహార భద్రత, సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలవుతున్నాయా లేదా అన్న దానిపై ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ తనిఖీల్లో భాగంగా అంగన్వాడీ కేంద్రాలు, రేషన్ డిస్ట్రిబ్యూషన్ పాయింట్లు, ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం, అలాగే బీసీ వెల్ఫేర్ హాస్టళ్లను కమిషనర్ తనిఖీ చేశారు. ముఖ్యంగా ఎద్దుల వెంకట సుబ్బమ్మ హైస్కూల్ ను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, మెనూ అమలు, వంటశాల పరిశుభ్రత, ముడిసరుకుల నిల్వలు, తాగునీటి సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి భోజనంపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.



అలాగే బీసీ వెల్ఫేర్ హాస్టళ్లలో విద్యార్థులకు అందిస్తున్న ఆహారం, వసతి సౌకర్యాలు, స్టాక్ రిజిస్టర్లు, హాజరు వివరాలను తనిఖీ చేశారు. భోజనం నాణ్యతపై ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని అధికారులను ఆదేశి ంచారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహిం చాలని సూచించారు. ఇదే సందర్భంలో ప్రొద్దుటూరు పట్టణ ంలోని రేషన్ డిస్ట్రిబ్యూషన్ పాయింట్లను కూడా కమిషనర్ పరిశీలించారు. లబ్ధిదారులకు సరుకులు సక్రమంగా అందుతున్నాయా, బియ్యం, గోధుమలు, పంచదార తదితర నిత్యావసరాల పంపిణీ పారదర్శకంగా జరుగుతున్నదా అన్న విషయాలను తనిఖీ చేశారు. ఈ-పాస్ యంత్రాల వినియోగం, స్టాక్ లెక్కలు, లబ్ధిదారుల రికార్డుల నిర్వహణపై అధికారులతో చర్చించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా రేషన్ సరుకులు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం, గర్భిణీ మహిళలు, బాలింతలకు ఇచ్చే ఆహార పదార్థాల పంపిణీ విధానాన్ని కూడా ఆయన పరిశీలించారు. ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గంగయ్య, ఎంఈఓ లతో పాటు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. సంక్షేమ పథకాలు ప్రజలకు నాణ్యంగా, సమర్థవంతంగా చేరాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా ఏపీ ఫుడ్ కమిషనర్ చిత్తా విజయప్రతాప్ రెడ్డి తెలిపారు.

# వైన్స్ దుకాణాల్లో బార్ తరహాలో సిట్టింగ్

-లైసెన్స్ దుకాణం నుంచే బెల్ట్‌షాపులకు కేసుల మేర మద్యం సరఫరా.

-సంచుల్లో మద్యం సరఫరా యథేచ్ఛగా; బెల్ట్‌షాపుల నిర్లక్ష్యం.

-24 గంటలూ అడ్డూఅదుపు లేకుండా అమ్మకాలు జరుగుతున్నా ఎక్సైజ్ శాఖ పర్యవేక్షణ లేకపోవడం గమనార్హం.



**ప్రజాజ్యోతి కూనవరం ఫిబ్రవరి 07 :**మండలంలో ఉన్న ఏకైక వైన్స్ దుకాణంలో మద్యం అమ్మకాలు ఇష్టారాజ్యంగా సాగుతున్నాయి. ఎంఆర్పీ ధరలకంటే క్వార్టర్‌కు రూ.10 నుంచి రూ.20 వరకు అదనంగా వసూలు చేస్తున్నా సంబ ంధిత అధికారులు పట్టించుకోవడం లేదని మందుబాబులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ మద్యం పాలసీపై స్పష్ట మైన నిబంధనలు ఉన్నప్పటికీ, లైసెన్స్‌దారులు గానీ, ఎక్సైజ్ అధికారులు గానీ వాటిని అమలు చేస్తున్న దాఖలాలు లేవని స్థానికులు విమర్శిస్తున్నారు.లైసెన్స్ దుకాణం నుంచే బెల్ట్‌షా పులకు కేసుల మేర మద్యం సరఫరా అవుతుండగా, మండల కేంద్రం కూనవరంతో పాటు పరిసర గ్రామాల్లో వీధికో బెల్ట్‌షా ప్ బహిరంగంగా నడుస్తోంది. 24 గంటలూ అడ్డూఅదుపు లేకుండా అమ్మకాలు జరుగుతున్నా ఎక్సైజ్ శాఖ పర్యవేక్షణ లేకపోవడం గమనార్హం. మారుమూల గ్రామాల్లో విక్రయదారులు సంచుల్లో, అట్టపెట్టెల్లో మద్యం తీసుకెళ్తున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు."బెల్ట్‌షాపులు తొలగించాలి" అన్న ప్రభుత్వ ఆదేశాలు కాగితాలకే పరిమితమయ్యాయని మహిళలు మండిపడుతున్నారు. మరోవైపు వైన్స్ దుకాణాల్లో బార్ తరహాలో సిట్టింగ్ అమ్మకాలు జరుగుతున్నా చర్యలు లేవని మండల వాసులు అంటున్నారు. అరుదుగా చేపట్టే తనిఖీలు కూడా తూతూమంత్రంగా మారాయని వారు విమర్శిసు న్నారు.ఇప్పటికైనా మండలంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన బెల్ట్‌షాపులను కట్టడి చేసి, అధిక ధరల విక్రయాలను నియంత్రించాలని స్థానిక ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.

# పలు గ్రామాల్లో పర్యటించి పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన నరసాపురం పార్లమెంటరీ పరిశీలికులు ముదునూరి మురళి రాజు



**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 07(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** ?ప్రత్తిపాడు,శంఖవరం మండలాల్లో ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ నేత, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు, ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళి కృష్ణం రాజు శనివారం పర్యటించారు. వివిధ కారణాలతో మరణించిన వారి కుటుంబాలను,అనారోగ్యంతో బాధపడుతున్న వారిని కలిసి పరామర్శించి,వారికి ఆర్థిక సాయం అందజేసి నైతిక భరోసా కల్పించారు. ధర్మవరంలో పరామర్శ?ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో ఇటీవల మరణించిన నానిపల్లి రాము (దుర్గమ్మ) కుటుంబాన్ని మురళిరాజు పరామర్శించారు. రాము చిత్రపటానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రాము కుటుంబానికి ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

గొంది కొత్తపల్లిలో ఆర్థిక సాయం..?శంఖవరం మండలం గొంది కొత్తపల్లిలో దిగుమర్తి వరహాలు మరణం పట్ల మురళిరాజు సంతాపం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా, అనారోగ్యంతో బాధపడుతున్న ఉసిరి అప్పలరాజు కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అత్యంత పేదరికంలో ఉన్న అప్పలరాజు కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం అందించి ధైర్యం చెప్పారు.

ఒమ్మంగిలో నివాళులు..?ఒమ్మంగి గ్రామంలో ఇటీవల కన్నుమూసిన బుర్రే కాటన్న దొర పెద్దకర్మ కార్యక్రమంలో మురళిరాజు పాల్గొని నివాళులర్పించారు. అలాగే, పాస్టర్ వల్లూరి వెంకటరత్నం తల్లి మరణవార్త తెలుసుకుని వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ పర్యటనలో మాజీ జడ్పీటీసీ ఈగల అప్పారావు, సర్పంచ్ ఈగల విజయదుర్గ రవికుమార్, వైసీపీ నాయకులు కోన బాబ్జి, కోలా తాతబాబు, దాడి పుత్రయ్య, ఈగల గంగా, డాక్టర్ యడ్ల సత్యనారాయణ, గంట గంగబాబు, తోలేటి శేఖర్, నానిపల్లి రమణ, అమరపల్లి వెంకట్రావు, నానిపల్లి లోవరాజు, నానిపల్లి బాబ్జి మరియు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# సబ్ జైల్ ను, విద్యార్థులు వసతి గృహాలు ను తనిఖీ మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, మెజిస్ట్రేట్ ఎల్ గోపినాథ్




**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 07(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** ప్రత్తిపాడు మండలం న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎల్ గోపీనాథ్ స్థానిక సబ్ జైలును, ఆకస్మిక తనిఖీ చేసినారు. ఖైదీలకు అందుతున్న భోజన వసతులను గురించి అడిగి తెలుసుకున్నారు. ఖైదీలను మీకు న్యాయవాదులు ఉన్నారా అడిగారు ఆరోగ్యం ఎలాగుంది తెలుసుకున్నారు. వైద్యాధికారి వచ్చి మిమ్మల్ని చెక్ చేస్తున్నారా అనే విషయాలపై ఆరా తీసి తెలుసుకున్నారు. అనంతరం బాలుర, బాలికల వసతి గృహములను తనిఖీ చేసినారు. న్యాయ అవగాహన సదస్సు గురించి విద్యార్థులను మీకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు అందరూ క్రమశిక్షణతో మెలగాలని చిన్న వయసులో పెళ్లిళ్లు చేసుకో రాదని పెళ్లిళ్లు చేసుకుంటే వచ్చే ఇబ్బందుల గురించి తెలియపరిచినారు. విద్యార్థులందరూ మంచి ఉన్నత చదువులు చదువుకొని భవిష్యత్తులో మంచి స్థానాల్లో ఎదగాలని సూచించారు. విద్యార్థులకు కూడా 18 సంవత్సరాలు నిండినది ఎవరు బైకు డ్రైవ్ చేయరాదని హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయరాదని అనవసరంగా ఎటువంటి కేసుల్లో ఇరుక్కొని రాదని దేశాన్ని తీర్చిదిద్దే పౌరులుగా ఎదగాలని తెలియపరిచినారు. హాస్టల్ పరిసరాలన్నిటిని పరీక్షించినారు. ఈ కార్యక్రమంలో పానెల్ అడ్వకేట్ కూచి మంచి సూర్యప్రకాష్ రావు, పారా లీగల్ వాలంటీర్ చప్ప రాంబాబు, బాలికల వసతి గృహం సాంఘిక సంక్షేమ అధికారి ఎం శైలజ రాణి, రాచపల్లి పిచ్చి ప్రధాన వైద్య వైద్య అధికారిని గీతా సుధా

# కోర్టు వివాదం భూములపై దౌర్జన్యం చేయటం అన్యాయం.... టి శ్రీధర్

రాజకీయ కక్ష సాధింపులే కారణం



**ముత్తుకూరు ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి)** కోర్టు వివాదంలో ఉన్న భూములపై స్థానిక గ్రా మానికి చెందిన ఆనం దయ్య అనే వ్యక్తి తమ అనుచరులతో కలిసి తమ రొయ్యల చెరువు పనులను అడ్డుకొని వైర్లు కత్తిరి ంచి మోటార్ కనెక్షన్ తొలగి ంచారని ఈ భూమి తనదం టూ దౌర్జన్యం చేయడం ఏమిటని కృష్ణపట్నం గ్రామానికి చెందిన బాధితుడు తొండమనాటి శ్రీధర్ ప్రశ్నించారు. శనివారం ఆయన తన నివాసంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కృష్ణపట్నం బకింగ్ హామ్ కెనాల్ అవతల తమ ఆధీనంలో సాగులో ఉంటూ కోర్టు వివాదం లో ఉన్నటువంటి ఆక్వా భూములపై దౌర్జన్యం చేస్తూ అక్కడ ఉన్న వస్తువులను తీసుకెళ్లడం ఎంతవరకు న్యాయమని బాధితుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. 20 సంవత్సరాలుగా తమ ఆధీనంలో భూమి ఉన్నట్లు శ్రీధర్ తెలిపారు, గతంలో జరిగిన ఎన్నికల దృష్టిలో పెట్టుకొని తమ రొయ్యల చెరువు సాగు భూములపై రాజకీయ కక్షతోనే మోటార్ కనెక్షన్లు తొలగించి తనని భయభ్రాంతులకు గురి చేశారని బాధితుడు ఆరోపించారు. ఇదివరకు మరో వ్యక్తి విషయంలో కూడా కోర్టుకు వెళ్లి విఫలం చెంది ఉన్నట్లు పేర్కొన్నారు. తనకు జరిగిన అన్యాయంపై పోలీస్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశామని న్యాయం చేయాలని వేడుకున్నారు. కార్యక్రమంలో కె ఏడుకొండలు, టి ,వాసు, కే సుబ్రహ్మణ్యం, కే శ్రీనివాసులు, కె సురేంద్ర, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా నేడు అయ్యప్ప స్వామి సహిత పంచముఖ ఆంజనేయస్వామి ఏకాదశ వార్షికోత్సవం

– వేదమంత్రాలతో స్వామివారికి అభిషేకాలు , ప్రత్యేక పూజలు

– మేళతాళాలు , డప్పు వాయిద్యాల మధ్య ఘనంగా అయ్యప్ప స్వామి తిరువీధి ఉత్సవం

– అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు



**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :**పొందూరు మండల కేంద్రంలో వెలసియున్న శ్రీ అయ్య ప్ప స్వామి సహిత పంచముఖ ఆంజనేయస్వామి ఏకాదశ వార్షికోత్సవం కార్యక్రమం శనివారం నాడు అంగరం గ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకు లు ఆరవిల్లి గిరి శర్మ ఆధ్వర్యంలో విఘ్నేశ్వర పూజ , పుణ్యాహవాచనం ,పరిషత్ ,కృశ్చత్ర యం,రక్షా సూత్రదారణ ,వాస్తు , యోగిని , క్షేత్ర పాలక ,నవగ్రహ , మండపారాధన , అగ్ని ప్రతిష్ఠాపన , వేద స్వస్తి వంటి కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. వార్షి కోత్సవం లో భాగంగా సాయంత్రం 5 గంటలకు అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహ తిరువీధి ఉత్సవాన్ని మేళతాళాలు , డప్పు వాయిద్యాల మధ్య వైభవంగా జరిపారు. బాణా శంచా , లక్ష్మింపేట వాస్తవ్యులచే కోలాటాల నడుమ ఈ తిరువీధి మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. మహిళలు ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి దర్శనం చేసుక ున్నారు. వీటితోపాటు ఆదివారం నాడు ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ , మండల మండప దేవతలకు పునః పూజ ,ఉదయం 9 గంటలకు త్రిచ ,సౌర పూర్వక చతుర్వింశతి ,పూర్ణాహుతి ,సూర్య నమస్కారాలు జరిపించబడునని శ్రీధర్మ శాస్త్ర ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం మహా అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కావునా భక్తులందరూ వార్షికోత్సవం వేడుకల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# ప్రజా జ్యోతి లో పబ్రవరి 7 తేదీన వచ్చిన యస్సీ లక న్యాయచేయండ్డి సీర్శికకు స్వదించిన అవుకు మండల రెవెన్యూ అధికారి



**కోవెలకుంట్ల విలేఖరి భాస్కర్‌ప్రజా జ్యోతి పబ్రవరి = 7**

అవుకు మండల రెవెన్యూ అధికారితో శనివారం సంప్రదించి. మండలం పరిధిలో ఉన్న సింగన పల్లె ఎస్సీ మాల కులస్తులకు పొలం విషయంలో అదే గ్రామానికి చెందిన రెడ్డి కులస్తులు అన్యాయంగా, దౌర్జన్యంగా నకిలీ డాక్యుమెంట్లు పుట్టించి ఎస్సీ మాల కులస్తుల పొలం రెడ్డి గారిదే అంటూ ఆరోపిస్తున్నారని దీన్ని బట్టి, నిన్న బనగానపల్లె డివిజన్ అధికారి అయిన నరసింహులు గారి కంప్లైంట్ . నిన్నాశుక్రవారం నాడు ఎమ్మార్వో గారికి ఇవ్వడం జరిజరిగింద్ది ఈ రోజూ ప్రజా జ్యోతిలో వచ్చిన వార్తకు స్పందించి అవుకు మండల రెవెన్యూ అధికారి ఇరువురిని పిలి పించ్చి మాట్లాడి యస్ సీ దళితులకు తగిన న్యాయంచెస్తానంన్నారు న్యాయం జరగకుంటే వాళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు ఈ కార్యక్రంలో నంద్యాల జిల్లా ఎస్సీ .ఎస్టి విజి లె న్స్ అండ్ మాని టింగ్ కమిటీ సభ్యూలు బోధనం .బాల నాగన్న ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి ఓబులేసు, మరియు సింగన పల్లె గ్రామ ఎస్సీ ప్రజలు పాల్గోన్నారు

# బాధిత కుటుంబాలకు మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం



**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్ :** ఇటీవల మృతి చెందిన పలు కుటుం బాలను మాజీ స్పీకర్ , రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం పరామర్శించారు. ఆమదాల వలస మండలం కనుగులవలస గ్రామం లో పంచాది కృష్ణారావు ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలిసిన తమ్మినేని ఆ కుటుంబాన్ని శనివారం నాడు పరామర్శించారు. అదే విధంగా మున్సిపాలిటీ పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో తమ్మినేని సత్యం ఇటీవల మృతి చెందారు. ఆయా కుటుంబాలను పరామర్శించి ,ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఉద్యోగుల,ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యలపై గుంతకల్లు యుటిఎఫ్ ఆధ్వర్యం లో ఎమ్మెల్యేలకు వినతిపత్రం




**గుంతకల్లు ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి):** ఉద్యోగుల, ఉపాధ్యా యులు, పెన్షనర్లకు జరుగుతు న్న ఆర్థిక నష్టాన్ని నివారించా లని,వాటి పరిష్కారానికి కృషి చేయాలని అసెంబ్లీలో కింది సమస్యలు లేవనెత్తాలని కోరుతూ గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కి మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు కి గుంతకల్లు యుటిఎఫ్ ఆధ్వర్యంలో యుటిఎఫ్ జిల్లా ట్రెజరర్ రాఘవేంద్ర జిల్లా కార్యదర్శి రామాంజనేయులు మరియు జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు రాజ్ కుమార్ డిమాండ్లతో కూడిన వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పి ఆర్ సి కమీషన్ వెంటనే నియమించా లని, పెండింగ్ డి ఎ లు వెంటనే విడుదల చేయాలని,29 శాతం ఐ ఆర్ వెంటనే ప్రకటించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని,ఆర్థిక బకాయిలు చెల్లించాలని, ఈ హెచ్ ఎస్ ను సక్రమంగా అమలు చేయాలని, అదేవిధంగా ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ యుటిఎఫ్ నాయకులు శ్రీనివాసులు, పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్లన్న, రమేష్, పట్టణ గౌరవాధ్యక్షులు శంకరయ్య, అధ్యక్షులు సుధాకర్, ట్రెజరర్ పెన్నయ్య, జిల్లా కౌన్సిలర్లు శంకర్ నాయక్, రేవన సిద్దయ్య, నాయకులు తమ్మారెడ్డి, రాజు, చిన్న రంగన్న, విశ్వేశ్వర బాబు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మడకశిరలో యుటిఎఫ్ నాయకుల పోస్ట్ కార్డు ఉద్యమం




**మడకశిర, ప్రజా జ్యోతి ఫిబ్రవరి 7 సత్యసాయి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** మడకశిరలో యుటిఎఫ్ నాయకులు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు. పిఆర్సి కమిటీ నియామకం, ఐఆర్ 29% మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు.జిల్లా యుటిఎఫ్ గౌరవాధ్యక్షుడు భూతన్న మాట్లాడుతూ -- "ఉద్యోగులకు 12వ పిఆర్సి 2023 జూలై 1వ తేదీ నుండి అమలు కావాలి. 30 నెలలుగా ఎదురుచూస్తున్నా ఇప్పటివరకు ప్రయోజనాలు అందలేదు. ఈ పరిస్థితిని ముఖ్యమంత్రికి తెలియజేయడానికి పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టాం" అని తెలిపారు. ఉద్యోగుల హక్కుల సాధన కోసం యుటిఎఫ్ నాయకులు మడకశిరలో చేపట్టిన ఈ పోస్ట్ కార్డు ఉద్యమం స్థానికంగా చర్చనీయాంశమైంది. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే ప్రయత్నంగా ఈ కార్యక్రమాన్ని వారు కొనసాగిస్తున్నారు.

# నెట్టికంటి ఆంజనేయ స్వామి వెండి రథోత్సవం



**గుంతకల్లు ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి):** శనివారం పురస్కరించుకొని కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. సాయంకాలం సీతారామ లక్ష్మన్న ఆంజనేయ స్వాముల ఉత్సవ విగ్రహాలను సర్వా సుందరంగా అలంకరించి వెండి రథంపై కొలువుదీరిచ్చి ఆలయ ఈవో మేడపల్లి విజయరాజు, అధికారులు, వేద పండితులు అర్చకులు, గ్రామ ప్రజలు వెండి రథోత్సవాన్ని నిర్వహించారు.

# మానసిక ఒత్తిడితో వ్యక్తి ఆత్మహత్య



**కూనవరం ప్రజాజ్యోతి పిబ్రవరి 07 ని:**కూనవరం మండలం నాచుపల్లికి చెందిన కంటయ్య మానసిక ఒత్తిడికి గురై గురువారం మధ్యాహ్నం తన నివాసంలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు బయటకు వెళ్లిన సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.మూడు నెలల క్రితం భద్రాచలం దుమ్ముగూడెం మండలం చిన్న అరుణాచలం గుడి వద్ద జరిగిన ప్రమాదంలో కంటయ్య భార్య కృష్ణవేణి మృతి చెందింది. ఆ ఘటన తర్వాత నుంచి కంటయ్య తీవ్రంగా మనస్తాపానికి లోనై, భోజనం కూడా సరిగా చేయకుండా ఉండేవాడని గ్రామస్తులు తెలిపారు.సమాచారం అందుకున్న కూనవరం ఎస్ఐ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పంపించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

## కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో వివేకానంద ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



**దువ్వూరు,ఫిబ్రవరి 7( ప్రజా జ్యోతి )** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థిని,విద్యార్థులకు ప్రోత్సాహం అందంచటమే తమ సంస్థ ధ్యేయమని వివేకానంద ఫౌండేషన్ సంస్థ గౌరవ సలహాదారులు రాజోలి శ్రీధర్ రెడ్డి, వ్యవస్థాపకులు రామకృష్ణారెడ్డిలు పేర్కొన్నారు. శనివారం దువ్వూరు మండల పరిధిలోని కస్తుర్భా గాంధీ బాలికల విద్యాలయంలో పదో తరగతి మరియు ఇంటర్ చదువుతున్న 110 మంది విద్యార్థినులకు పబ్లిక్ పరీక్షలు వ్రాయడానికి అవసరమైన అట్టలు, పెన్నులు, స్కేల్లు, పౌచ్ లు వంటి స్టేషనరీ సామాగ్రిని వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ గౌరవ సలహాదారులు రాజోలి శ్రీధర్రెడ్డి, వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆత్మవిశ్వాసం కలిగి, ఆత్మన్యూనత, వీడాలని బాలికలకు సూచించారు, పేదరికాన్ని జయించడానికి చదువే కీలకమన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని చేరుకోవడానికి మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ విద్యాలయం ప్రిన్సిపాల్ మల్లేశ్వరి , కేజీబీవీ ఉపాధ్యాయురాలు,విద్యార్థినిలు పాల్గొన్నారు.

# గుడిబండ సర్పంచ్ జి.బి. కరుణాకర్ వైఎస్ఆర్సిపి రాజీనామా



**గుడిబండ, ప్రజా జ్యోతి ఫిబ్రవరి 7: సత్యసాయి జిల్లా స్టాఫ్ రిపోర్టర్,:** గుడిబండ మండల కేంద్ర సర్పంచ్ జి.బి. కరుణాకర్ గౌడ్ రాజకీయాలపై విరక్తి చెంది వైఎస్ఆర్సిపి పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ ప్రకటన స్థానిక రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చనీయాంశంగా మారింది .కరుణాకర్ గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ -- "దాదాపు 20 సంవత్సరాలుగా వివిధ పార్టీలలో ప్రజలకు సేవ చేసే అవకాశం నాకు లభించింది. ఆ ప్రయాణంలో నన్ను ఆదరించిన ప్రతి ఒక్కరికి నా కృతజ్ఞతలు." "ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ పరిణామాలు ప్రజలకు సేవ చేసే అవకాశం ఇవ్వడం లేదు.అందువల్ల నేను వైఎస్ఆర్సిపి సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాను." "నాపై నమ్మకం ఉంచి గెలిపించిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు." "భవిష్యత్తు కార్యాచరణపై ఆలోచించి త్వరలో తెలియజేస్తాను." విలేకరి విశ్లేషణ: ఈ రాజీనామా గుడిబండలోని స్థానిక రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. సుదీర్ఘకాలం ప్రజాసేవలో ఉన్న కరుణాకర్ గౌడ్ నిర్ణయం, గ్రామస్థాయిలో పార్టీ కార్యకర్తలలో చర్చలకు దారితీస్తోంది. ఆయనకు ఉన్న అనుభవం, ప్రజలతో ఉన్న అనుబంధం కారణంగా భవిష్యత్తులో ఆయన ఏ దిశగా అడుగులు వేస్తారన్నది ఆసక్తికరంగా మారింది.స్థానిక విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం -- కరుణాకర్ గౌడ్ వైఎస్ఆర్సిపి నుంచి వైదొలగడం, గ్రామస్థాయి రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీయవచ్చు.ఆయనకు ఉన్న ప్రజాదరణను దృష్టిలో ఉంచుకుని, ఇతర పార్టీలు ఆయనను తమవైపు ఆకర్షించే ప్రయత్నం చేసే అవకాశముంది.గుడిబండలోని ప్రజలు ఆయన నిర్ణయాన్ని గౌరవిస్తున్నప్పటికీ, భవిష్యత్తులో ఆయన ఏ మార్గాన్ని ఎంచుకుంటారన్నది ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# తిరుమల లడ్డూ కల్తీపై ఆమదాలవలస లో జనసేన ప్రాయశ్చిత్త దీక్ష

- సంఘీభావం తెలిపిన రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ , ఎమ్మెల్యే కూన రవికుమార్
- కోట్లాది మంది భక్తుల ఆత్మవిశ్వాసానికి ప్రతీక తిరుమల లడ్డూ
- హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా గత సీఎం పాలన
- సిట్ ,ల్యాబ్ రిపోర్టులు స్పష్టం చేసిన తప్పును ఒప్పుకొని జగన్ అండ్ కో
- ప్రజలు క్షమించినా ఆ కలియుగం దైవం క్షమించదు
- ఎమ్మెల్యే కూన రవికుమార్
- పవిత్రమైన తిరుమల లడ్డూ ను కల్తీ చేయడం మహా పాపం
- సనాతన ధర్మాన్ని నాశనం చేయాలన్నదే వైసిపి కుట్ర
- సనాతన ధర్మాన్ని పరిరక్షించే దిశగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- ఆమదాలవలస నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి పేడాడ రామ్మోహన్



**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్ :**కలియుగ దైవం అయినటువంటి శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో కల్తీ జరిగిందని సిట్ నివేదిక నిర్ధారించినప్పటికీ వైసిపి నాయకులు క్షమాపణ చెప్పకు ఒడా వ్యవహరిస్తున్న తీరును వ్యతిరేకిస్తూ ఆమదాలవలస నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి పేడాడ రామ్మోహన్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారు. ఈ దీక్ష కార్యక్రమంలో ఆమదాల వలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ హిందువుల మనోభావాలను దెబ్బ తీసేవిధంగా గత ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి పాలన సాగిందన్నారు. శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందని సిట్, ల్యాబ్ రిపోర్టులు స్పష్టంగా చెబుతున్నప్ప టికీ, జగన్ అండ్ కో తప్పును ఒప్పు కోక ఎదురుదాడికి దిగుతుం దన్నారు. దేవుడి సొమ్మును దోచుకునేందుకు నిబంధనలు మార్చి ఇష్టారాజ్యంగా నిబంధనలు సడలించి నెయ్యి సరఫరాకు ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు.. వారు చేసిన తప్పులు, పాపాలను ప్రజలు క్షమించినా ఆ కలియుగదైవం క్షమించడని, తగిన శిక్ష అనుభవిస్తారని హెచ్చరించారు. ఇప్పటికైనా వారు తమ తప్పును ఒప్పుకుని అలిపిరి వద్ద చెంపదెబ్బలు వేసుకుని బహిరంగ క్షమాపణ కోరాలని హితవు పలికారు. అనంతరం పేడాడ రామ్మోహన్ మాట్లాడుతూ, హిందువులంటే కిట్టని నాటి ముఖ్యమంత్రి జగన్ హిందుమనోభావాలను దెబ్బతీయాలన్న లక్ష్యంతోనే తిరుమల ప్రసాదంలో కల్తీకి పాల్పడ్డారని మండిపడ్డారు. సిట్ వంటి అత్యున్నత సంస్థ ఇచ్చిన నివేదికను సైతం పట్టించుకోకుండా, తాము తప్పు చేయలేదని వితండవాదన చేయడం సిగ్గుచేటన్నారు. సనాతన ధర్మాన్ని నాశనం చేయాలన్నదే జగన్మోహన్ రెడ్డి కుట్ర అని తెలిపారు.సనాతన ధర్మ పరిరక్షణకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కట్టుబడి ఉన్నారని, ఆయన బాటలోనే జనసైనికులు కృషి చేస్తారని స్పష్టం చేసారు. లడ్డూవిషయంలో జరిగిన మహాపాపాన్ని హిందువులంతా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు మొదలసవలస రమేష్, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, బిజెపి నియోజకవర్గ ఇన్ఛార్జి పేడాడ సూరప నాయుడు, జనసేన ఎంపిటిసి అంపిలి విక్రమ్, కూటమి నాయకులు తమ్మినేని గీత, కీర్తి సుశీల,పైడి మురళీమోహన్,పైడి నరేష్, బగాదీ రాజేశ్వరరావు, కాగితపల్లి రాంబాబు, సిర్లపు గణేష్, పొన్నాడ బాలకృష్ణ, పొట్నూరు ప్రసాద్, తోట అప్పలరాజు, పంచిరెడ్డి శ్రీనివాసరావు, వీర గొట్టపు బాల మురళి, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొంచాడ చిన్నం నాయుడు, జిల్లా కార్యనిర్వాహణ కమిటీ సభ్యులు గార బాబూరావు,సిడగం త్రిలోచన, బెజ్జిపురపు శ్రీపతి ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# శంఖవరం మండలంలో పలు అభివృద్ధి,శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

--ఏపీఆర్డిసి డైరెక్టర్ వెన్నా శివ ఆధ్వర్యంలో మహిళలు ఘన స్వాగతం

--భారీ గజమాల వేసి సత్కరించిన స్థానిక మహిళలు



**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 07(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్):** కూటమి ప్రభుత్వంతోనే రహదారుల అభివృద్ధి సాధ్యపడుతుం దని,గుంతలు లేని రోడ్లే సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లక్ష్యమని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు.మండలంలో కత్తిపూడి గ్రామంలో ఇసరపు దుర్గ సురేష నివాసం నుండి గరగ వెంకన్న నివాసం వరకు రూ.30 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన రోడ్డును ఎమ్మెల్యే సత్యప్రభ ప్రారంభించారు.అలాగే కత్తిపూడి గ్రామంలో రైతు భరోసా కేంద్రం నుంచి వెంకన్నదొర చెరువు వరకు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కత్తిపూడి గ్రామానికి విచ్చేసిన రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ ఆధ్వర్యంలో స్థానిక మహిళలు భారీ గజమాల వేసి ఘన స్వాగతం పలికారు. వెంకటాపురం గ్రామంలో జల జీవన్ మిషన్ పథకంలో భాగంగా ఇంటింటికి కుళాయి కార్యక్రమంలో రూ.28 లక్షల 30 వేల రూపాయలతో వాటర్ ట్యాంక్,మరియు కుళాయిల నిర్మాణానికి ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ చేశారు.నెల్లిపూడి గ్రామ పంచాయతీ పరిధిలోని టి.అగ్రహారం గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం నుండి మెయిన్ గేట్ వరకు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్ నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్యకిరణ్,సీనియర్ నాయకులు పర్వత సురేష్,బద్ది రామారావు,ఈగల దేవుళ్ళు,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కీర్తి వెంకట సుభాష్,తుని జోన్ ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ కరణం సుబ్రహ్మణ్యం,మండల జనసేన పార్టీ అధ్యక్షులు గాబు సుభాష్,ఉపాధ్యక్షులు తలపంటి బుజ్జి,కత్తిపూడి సొసైటీ చైర్మన్ గాబు కృష్ణమూర్తి,టౌన్ టిడిపి అధ్యక్షులు కేలంగి జన,మాజీ ఎంపీటీసీలు సాదనాల లక్ష్మిబాబు,కంచిబోయిన శ్రీను, యువ నాయకులు గాబు శివ,రౌతు శివ,ప్రత్తిపాడు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నాయుడు సూరిబాబు,టీడీపీ నాయకులు కొయ్యా రమణ, నాయుడు బుజ్జి తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కడప జిల్లా తెలుగు దేశం పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా: బైసాని ప్రతాప్ రెడ్డి నియామకం



**గోపవరం ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ మండలం పుట్టాయి పల్లె పంచాయతీ గొడుగునుర్గూరు గ్రామంలో ఉండే బైసాని ప్రతాపరెడ్డి ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కడప జిల్లా తెలుగుదేశం పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించడం జరిగింది అందుకుగాను కడప లో ఈరోజు తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ప్రమాణ స్వీకారం అనంతరం బైసాని ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గతంలో టిడిపి మండల అధ్యక్షుడు గా తెలుగుదేశం ప్రభుత్వంలో పని చేయడం జరిగింది. నన్ను ఇప్పుడు జిల్లా పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎంపిక చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి అలాగే నారా లోకేష్ గారికి నా మీద నమ్మకం ఉంచి నాకు ఈ పదవి అప్పగించినందుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అన్నారుఅలాగే ఈ పదవి రావడానికి కృషిచేసిన మాజీ శాసనసభ్యులు విజయమ్మ గారికి అలాగే రితేష్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను బద్వేలు నియోజకవర్గ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు స్నేహితులకు బంధువులకు మీ అభిమానానికి పాదాభివందనాలుఇన్ని రోజులుగా నన్ను ఆదరించి అభిమానించి ఈ పదవి నాకు రావడానికి మీ అందరి సహాయ సహకారాలు నాకు అందించి నా వెన్నంటే ఉండి నన్ను ముందుకు నడిపించిన మీ అందరికీ చేతులెత్తి నమస్కరిస్తున్న. ఈ పదవి నాకు వచ్చినందుకు మరింత బాధ్యత పెరిగింది పార్టీ సహాయ సహకారాలలో గాని అభివృద్ధి కార్యక్రమంలో గానీ పార్టీ విజయానికి ప్రతిక్షణం నా శాయశక్తుల పోరాడుతానని పార్టీ కార్యకలాపాలలో ముందుండి ప్రతినిత్యం ప్రజలలో ఉండి వారికి కావలసిన సహాయ సహకారాలు అందిస్తానని నేను ఈరోజు పత్రిక ముఖంగా తెలియజేస్తున్నాను అలాగే నన్ను ఈరోజు ఈ పదవి వరించింది అంటే పుట్టాయపల్లి పంచాయతీ గ్రామ ప్రజల ఆశీస్సులు ఉండబట్టే ఈ స్థాయికి రాగలిగాను అందుకే ప్రతి నిమిషం మీకు అందుబాటులో ఉంటానని అది మీ సహాయ సహకారాలు ఉండబట్టే నేను ఈ స్థాయికి రాగలిగాను అందుకు మీ మేలును ఎప్పటికీ నేను మరువను ఈ విజయం మీ అందరి విజయం పార్టీని ముందుకు నడిపించడంలో మనందరి బాధ్యత. కాబట్టి ముందు ముందు మీ సహాయ సహకారాలు నాకు అందిస్తారని నేను ఆశిస్తున్నాను. ఇకనుండి ప్రతినిత్యం మీ అందరికీ అందుబాటులో ఉంటానని తెలియజేస్తున్నాను. అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# బడుగు బలహీన వర్గ పేదల భూములు ఆన్లైన్ చేయాలి



సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్.

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి):** బద్వేలు స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ మీటింగ్ హాల్ నందు వ్యవసాయ కార్మిక సంఘం బద్వేల్ మండలం ప్రధాన కార్యదర్శి దాసరి వెంకటేష్ అధ్యక్షతన "భూ సదస్సు" జరిగింది. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ పేదలనుద్దేశించి మాట్లాడుతూ... పేదల భూముల రక్షణకు రెవెన్యూ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని, బడుగు, బలహీన వర్గాల అనుభవంలో ఉన్న ప్రభుత్వ భూములను ఆన్లైన్ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లోని ఆధునిక వర్గం ల్యాండ్ గ్రాబింగ్ ముఠాలుగా తయారై, ఎస్సీ, ఎస్టీ, బీ.సీ, మైనార్టీ, ఒంటరి మహిళల భూములను కబ్జా చేస్తున్న వారిపై పిడి యాక్ట్ కేసులు నమోదు చేసి శిక్షించాలన్నారు. పేదలకు అధికారులే అండగా నిలబడాలని ఆయన కోరారు. భూమి లేని పేదలకు భూ పంపిణీ జరిగేవరకు పోరాడాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.అన్వేష్ మాట్లాడుతూ... భూమి ఉపాధి పనులకు గ్రామీణ నిరుపేదలందరూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పనులు కల్పించే వరకు ప్రభుత్వాలను వెలివేయాలని వారు కోరారు. గ్రామీణ పేదల రక్షణ సంక్షేమ పథకాలు చేస్తూ ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి.చాంద్ బాషా, పూల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బి.జకరయ్య డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఈ.వెంకటరమణ, లలిత బహుజన సంఘ నాయకులు నారాయణ భూమిలేని నిరుపేద 10 గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## రానున్న అసెంబ్లీ సమావేశాల్లో నిరుద్యోగుల సమస్యలపై చర్చించాలి

ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పెద్దలపల్లి ప్రభాకర్




**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి) :** అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో నిరుద్యోగ సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని అఖిల భారత యువజన సమాఖ్య కడప జిల్లా అధ్యక్షులు పెద్దలపల్లె ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక బద్వేలు సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కడప జిల్లా అధ్యక్షులు పెద్దుల్లపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని శాఖల్లో ఖాళీగా ఉన్నటువంటి పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని మాట ఇచ్చి మాట తప్పడం జరిగిందన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ప్రతి డీఎస్సీకి ముందు టెట్ నిర్వహిస్తామని, ఉద్యోగాలు ఇవ్వని పక్షంలో నిరుద్యోగులకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామని మాట తప్పడం జరిగిందన్నారు, అంతేకాకుండా వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పిస్తామన్నారు, బెవరజస్ లో పనిచేస్తున్నటువంటి తొలగింపబడినటువంటి యువతకు న్యాయం చేస్తామన్నారు. నూతన పరిచయంలో ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని మాట ఇచ్చి మాట తప్పడం జరిగిందని వారు అన్నారు. కావున రానున్న అసెంబ్లీ సమావేశాల్లో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ను విడుదల చేయాలంటే ప్రతి శాఖలో ఖాళీగా ఉన్నటువంటి ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఉద్యోగం లేనటువంటి నిరుద్యోగులకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇవ్వాలని, వాలంటరీ వ్యవస్థకు న్యాయం చేయాలని, మెగా డీఎస్సీ నిర్వహించాలని అంశాల పైన చర్చించి తీర్మానాలు చేసి అసెంబ్లీ సమావేశాలు అనంతరం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నాయకులు నాగరాజు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలి




**పోరుమామిళ్ల ప్రజాజ్యోతి న్యూస్:** విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకున్నప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని సర్కిల్ ఇన్స్పెక్టర్ హేమ సుందర్ రావు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ బాల వెంకటరెడ్డి అధ్యక్షతన వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైష్ణవి పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఆర్ వి రామకృష్ణ, వెంగమాంబ పాఠశాల కరస్పాండెంట్ , కళాశాల డైరెక్టర్ గుర్రపు పుల్లపు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్య అనేది విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్తు నిర్ణయించేదని, కావున ప్రతి ఒక్క విద్యార్థి క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థులు సోషల్ మీడియా కి బానిసలు అవ్వకుండా భవిష్యత్తులో తల్లిదండ్రులకు, చదువుకున్న విద్యా సంస్థలకి మంచి పేరు ప్రఖ్యాతలు తెచిపెట్టాలని తెలియజేశారు. కళాశాలలో టాపర్లుగా నిలిచిన విద్యార్థినీ విద్యార్థులకు యాజమాన్యం సమక్షంలో అతిధులచే మెమెంటోలు బహుకరించడం జరిగింది. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థినీ విద్యార్థులు ఆనందోత్సాహాల మధ్య వేడుకలు జరుపుకోవడం జరిగింది. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు పి.వి.మోహన్ రెడ్డి , ఓ. నాగరాజు , ఆర్. వెంకట రమణ , కళాశాల ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల సందర్భంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్ల పరిశీలన

**మహబూబ్ నగర్ :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డివిజన్ నెంబర్ : 11, బండమీదిపల్లి ప్రాంతంలో గల సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ డి.జానకి, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఫిబ్రవరి 11వ తేదీన జరగబోయే మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవలసిన భద్రతా చర్యలపై




# చెత్త నుండి సంపద సృష్టించే కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

– జడ్పి సిఈఓ ఓబుళమ్మ




**దువ్వూరు,ఫిబ్రవరి 7( ప్రజా జ్యోతి )** ఇంటితోపాటు సమీప పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉండేలా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని కడప జడ్పి సిఈఓ ఓబుళమ్మ తెలిపారు.దువ్వూరు మండలం సంజీవరెడ్డి గ్రామాన్ని చెత్తనుండి సంపద సృష్టించే కేంద్రాన్ని శనివారం కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా జడ్పి సిఈఓ ఓబుళమ్మ గ్రామంలో పారిశుధ్య కార్మికుల ద్వారా తడిచెత్త, పొడిచెత్త వేరుచేసే మూడురకాల బుట్టలను అందజేసే విధానాన్ని గ్రామంలో వున్న నివాసితులను అడిగితెలుసుకున్నారు. అదే విధంగా తడిచెత్త, పొడిచెత్త వేరుచేసే ప్రక్రియ గురించి ఇంటి యజమానులను ఆరాతీశారు. గ్రామంలో డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తను ప్రతి శుక్రవారం క్లీన్ చేసే విధానాన్ని పంచాయితీ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఎక్కడా కూడా డ్రైవేజీలో చెత్త నిల్వ లేకుండా చూడాలని ఆదేశించించారు. పబ్లిక్ కుళాయిలు లీకేజీలు లేకుండా అరికట్టి నీటిని వృదా కాకుండా చూడాలన్నారు.అనంతరం ఆగ్రామంలో ఉన్న చెత్తనుండి సంపదను తయారుచేసే కేంద్రాన్ని సదర్శించారు. కేంద్రంలో వున్న చెత్త నుండి తయారుచేసే సేంద్రీయ ఎరువును పరిశీలించి వీటిని రైతులకు సరఫరాచేసే విధానాన్ని, కేంద్రంలో పనిచేసే సిబ్బందిని అడిగితెలుసుకున్నారు. పారిశుధ్యకార్మికులతో మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రతే కాకుండా కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు వారికి అందజేస్తున్న చేతి బ్లౌజులు, మాస్కు, డ్రెస్ కోడ్, బూట్లు, ప్రతిరోజు ధరించి చెత్తను సేకరించాలని తెలిపారు. పారిశుధ్య విషయంలో సంబంధిత అధికారులు ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చెత్తనుండి సంపద తయారుచేసే కేంద్రం ఆవరణలో మొక్కలు నాటారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత కేంద్రంలో పనిచేస్తున్న వారిపై ఉందన్నారు. తడిచెత్త, పొడిచెత్త వేరుచేసే ప్రక్రియపై గ్రామ ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించడం ద్వారా ఇంటిలో వున్న వ్యర్థాలను వేరు వేరు బుట్టలద్వారా ఇవ్వడం వల్ల చెత్తనుండి సంపదను తయారుచేసే కేంద్రంలో పని సులభతరం అవుతుందని జడ్పి సిఈఓ ఓబుళమ్మ వెల్లడించారు.అనంతరం సంజీవ రెడ్డి పల్లె గ్రామ పంచాయతీ కార్యదర్శి సత్యవాణి ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుబ్బారెడ్డి,ఈఓపిఆర్డీ హరికృష్ణ, గ్రామ పంచాయతీ కార్యదర్శులు రమణారెడ్డి, ప్రసాద్ రెడ్డి, శ్రీధర్ మరియు పారిశుధ్య కార్మికులు,ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజారోగ్య సేవలను మరింత మెరుగుపరచాలి

**వైద్య ఆరోగ్యశాఖ సమీక్షలో**
**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




**కరీంనగర్ :** ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజా ఆరోగ్య సేవలను మరింత మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్యాధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, వివిధ సామాజిక ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సమకూర్చిన అధునాతన పరికరాలను ఉపయోగిస్తూ రోగులకు మరింత విస్తృత సేవ అందించాలని అన్నారు. ఆస్పత్రుల్లో ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఉచిత మందుల వివరాల బోర్డును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గైనకాలజీ, పిల్లల వైద్యులు, మెడికల్ ఆఫీసర్లు సమన్వయంతో గర్భిణీలు, శిశువులకు సేవలు అందించాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. శుక్రవారం సభలకు వైద్యాధికారులు హాజరై ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు లభించే ఉచిత పరీక్షలు, మందులు, చికిత్స పట్ల అవగాహన కల్పించాలని ఆదేశించారు. తద్వారా ప్రభుత్వాసుపత్రిలో డెలివరీల సంఖ్య పెంచవచ్చని సూచించారు. అతిగా బరువు తక్కువ ఉన్న చిన్నారులను గుర్తించి ఎన్.ఆర్.సికి రిఫర్ చేయాలని అన్నారు. ఇన్ఫెక్షన్ కంట్రోల్ కమిటీలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఆస్పత్రులకు అత్యవసరంగా కావలసిన ఇతర పరికరాలను కొనుగోలు చేయాలని సూచించారు. ఆసుపత్రుల్లో రోగుల అటెండర్లు కూర్చునేందుకు బెంచీలు తదితర సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. వయసును బట్టి చిన్నారులకు, శిశువులకు ఇవ్వాల్సిన అన్ని రకాల టీకాలను సమయం ప్రకారం ఇవ్వాలని ఆదేశించారు. టీకాల సమయం విషయంలో తల్లిదండ్రులను అప్రమత్తం తెలిపారు. ఇమ్యునైజేషన్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టీబీ పరీక్షల సంఖ్య పెంచి జబ్బు ఉన్న వారిని గుర్తించాలని, మందులు అందజేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం అధికారి సనా, జి.జి.హెచ్ ఆర్.ఎం.ఓ నవీన ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహనతోనే సురక్షిత సమాజం




**కరీంనగర్ :** చట్టాల పట్ల అవగాహన లేని కారణంగా చాలా మంది నేరాల బాట పడుతున్నారని, విద్యార్థి దశ నుంచే న్యాయ విజ్ఞానాన్ని పెంపొందించుకుంటే సురక్షిత సమాజం ఏర్పాటవుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు, న్యాయవాదులు పిలుపునిచ్చారు. కొత్తపల్లి మండలం ఎలగందుల గ్రామంలోని తెలంగాణా మోడల్ స్కూల్లో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఆదేశాలతో న్యాయ విజ్ఞాన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను కాపాడుకుంటూనే, పౌర బాధ్యతలను నెరవేర్చాలని వారు సూచించారు. న్యాయం కేవలం ధనవంతులకే కాదని పేదలకు కూడా అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఉచిత న్యాయ సలహాలు, సహాయం అందిస్తుందని వివరించారు. సదస్సులో పాల్గొన్న ప్యానల్ న్యాయవాదులు పలు అంశాలపై ప్రసంగించారు. ?మత్తు పదార్థాల సేవనం ఒక సామాజిక రుగ్మత అని న్యాయవాదులు పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి వ్యసనాల వల్ల విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం సరదా కోసం మొదలయ్యే అలవాటు, చివరకు నేరాలకు దారితీస్తుందని హెచ్చరించారు. ఎన్.డి.పి.ఎస్ చట్టంలోని సెక్షన్ల గురించి వివరిస్తూ, మత్తు పదార్థాల రవాణా చేసినా లేదా వినియోగించినా బెయిల్ రావడం కష్టమని, కఠిన కారాగార శిక్షలు ఉంటాయని స్పష్టం చేశారు. విద్యార్థులు అటువంటి అలవాట్లకు దూరంగా ఉంటూ, తమ స్నేహితులను కూడా చైతన్యపరచాలని కోరారు. ప్రస్తుత స్మార్ట్ ఫోన్ యుగంలో ఆన్లైన్ నేరాలు పెరిగిపోతున్నాయని న్యాయవాదులు ఆందోళన వ్యక్తం చేశారు. సైబర్ నేరగాళ్లు రకరకాల ఆశలు చూపి బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేస్తున్నారని, ఓటిపి ఓటిపి ఎవరికీ చెప్పవద్దని సూచించారు. సోషల్ మీడియాలో అపరిచితుల నుంచి వచ్చే ఫ్రెండ్ రిక్వెస్ట్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా విద్యార్థినులు వ్యక్తిగత ఫోటోలను ఇంటర్నెట్లో పెట్టేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఒకరిని కించపరుస్తూ పోస్ట్లు పెట్టినా, అసభ్యకర సందేశాలు పంపినా ఐటి చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. సైబర్ వేధింపులకు గురైతే తక్షణమే '1930' నంబర్కు ఫిర్యాదు చేయాలని సూచించారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు ర్యాంకుల కోసం, మార్కుల కోసం తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారని, ఇది వారి ఎదుగుదలకు ఆటంకమని న్యాయవాదులు అభిప్రాయపడ్డారు. మానసిక ఒత్తిడిని జయించడానికి క్రమశిక్షణతో కూడిన జీవనశైలి అవసరమని వివరించారు. వైఫల్యం ఎదురైనప్పుడు పిరికిపంద చర్యలకు పాల్పడకుండా, సమస్యను ధైర్యంగా ఎదుర్కోవాలని హితవు పలికారు. ప్రణాళికాబద్ధమైన చదువు, క్రీడలు, మరియు పెద్దల సలహాలు తీసుకుంటే ఒత్తిడిని అధిగమించి అద్భుతమైన విజయాలు సాధించవచ్చని విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించి ఆరోగ్యంగా ఉంటేనే అనుకున్న విజయాలు సాధ్యమవుతాయని తెలిపారు.?ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సభ్యులు, న్యాయవాదులు పెరుక రంగయ్య పటేల్, చిట్టి చంద్రప్రకాష్ రెడ్డి, ఏ. కిరణ్ కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్, కొడిమ్యాల శ్రీనివాస్, ప్యానెల్ న్యాయవాదులు కీర్తి శ్రీధర్, బొజ్జ శ్రీలక్ష్మి, అశ్విని, యస్. ప్రవీణ్ కుమార్, ఏ. వెంకటేష్, కె.ఆనంద్ భాస్కర్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. సదస్సు తమకు ఎంతో జ్ఞానాన్ని అందించిందని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమానంతరం అవగాహన కరపత్రాలను పంపిణీ చేశారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,